ఈ పేపర్ కోసం
www.visionandhra.in
చూడండి

# విజన్ ఆంధ్ర

తెలుగు దినపత్రిక

VISION ANDHRA TELUGU DAILY

అక్రిడేషన్ లు కలవు
విజన్ ఆంధ్ర
తెలుగు దినపత్రిక
తెలుగుదిన పత్రికలో రిపోర్టర్లు కావలెను
తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాలు, నియోజకవర్గాలు, మండలాల వారిగా రిపోర్టర్లు కావలెను
సంప్రదించవలసిన ఫోన్ నంబర్స్ :
9440897445, 8074636674

గురువారం 07 మే 2026 | సంపుటి: 28 సంచిక: 41
Thursday 07 May 2026 | Vol.No 28 Issue No .41
హైదరాబాద్ Hyderabad
పేజీలు: 12+12
వెల: రూ.1.00
PUBLISHED FROM: HYDERABAD,NALGONDA, VIJAYAWADA
www.visionandhra.in

## ధాన్యం కొనుగోళ్లపై బిఆర్ఎస్ విష ప్రచారం

- 141 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి అంచనా
- 95 లక్షల మెట్రిక్ టన్నులు కొనుగోలు లక్ష్యం
- రాష్ట్రవ్యాప్తంగా 8,575 కొనుగోలు కేంద్రాల ఏర్పాటు
- ఇప్పటికే 17.28 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ
- పౌరసరఫరాశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ వెల్లడి



హైదరాబాద్,మే6 :ధాన్యం కొనుగోలు విషయంలో బీఆర్ఎస్ తప్పుడు ప్రచారం చేస్తూ.. రైతులను ఆందోళనకు గురిచేయడంపై పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తీవ్ర మిగతా2లో..

## హైదరాబాద్ మెట్రో ఫేజ్-2కు ఆమోదం

- కేంద్ర ప్రభుత్వం భాగస్వామ్యంతో ప్రాజెక్ట్
- ఫేజ్-3 కింద ఎయిర్‌పోర్ట్ -ఫ్యూచర్ సిటీ కారిడార్
- కేంద్రమంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్‌కు సీఎం రేవంత్ రెడ్డి వినతి



న్యూఢిల్లీ,మే6 : తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దిల్లీ పర్యటనలో భాగంగా కేంద్ర పట్టణాభివృద్ధిశాఖ మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్‌తో సమావేశమయ్యారు. దాదాపు అరగంట పాటు భేటీ అయిన ఇరువురు నేతలు రాష్ట్రానికి సంబంధించిన వివిధ అంశాలపై చర్చించారు. మెట్రో రెండో దశకు అవసరమైన అనుమతులు మంజూరు చేయాలని ఈ సందర్భంగా సీఎం విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్ మెట్రోను రాష్ట్ర ప్రభుత్వం ఆధీనంలోకి తీసుకున్నట్టు కేంద్రమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. మెట్రో రెండో దశ డీపీఆర్‌ను వెంటనే ఆమోదించాలని, శంషాబాద్ ఎయిర్‌పోర్టు-ఫ్యూచర్ సిటీ కారిడార్‌ను ఫేజ్-3 కింద చేపట్టాలని కోరారు. ఏడు కారిడార్లతో కూడిన మెట్రో ఫేజ్-2సమగ్ర ప్రణాళికను రూపొందించి డీపీఆర్‌ను ఇప్పటికే సమర్పించామని కేంద్ర మంత్రికి సీఎం తెలియజేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి హైదరాబాద్ మెట్రో ఫేజ్-2, మెట్రో ఫేజ్-3పై కేంద్ర మంత్రితో చర్చించారు. వేగంగా అభివృద్ధి చెందుతున్న హైదరాబాద్ నగరంలో ప్రయాణికుల సౌకర్యార్థం మెట్రోను మరింతగా విస్తరించాల్సిన అవసరం ఉందని కేంద్ర మంత్రికి సీఎం తెలియజేశారు. హైదరాబాద్ మెట్రో రైలు విస్తరణ సజావుగా సాగాలనే ఉద్దేశ్యంతోనే మెట్రోను రాష్ట్ర ప్రభుత్వం స్వాధీనం చేసుకుందని కేంద్ర మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్‌కు సీఎం వివరించారు. ప్రస్తుతం ఫేజ్-1 ప్రభుత్వం పరిధిలో ఉండడంతో విస్తరణ సులువవుతుందన్నారు. మిగతా2లో..

## 9న బెంగాల్ కేబినేట్ ప్రమాణం

- సిఎం అభ్యర్థిపై బిజెపిలో సమాలోచనలు
- ప్రమాణస్వీకారానికి భారీగా ఏర్పాట్లు



కోల్‌కతా,మే6 : పశ్చిమ బెంగాల్‌లో స్పష్టమైన ఆధిక్యం సాధించడంతో భారతీయ జనతా పార్టీ కొత్త ప్రభుత్వ ఏర్పాటుకు సన్నాహాలు చేస్తుంది. మిగతా2లో..

## సిఇసి నియామకంలో సిజె తొలగింపు కేసు

- విచారణ వాయిదా కుదరదన్న సుప్రీం




## భద్రతా సలహాదారుగా శివధర్ రెడ్డి బాధ్యతల స్వీకారం

- గవర్నర్‌తో మర్యాదపూర్వక భేటీ



హైదరాబాద్,మే6 : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ భద్రతా సలహాదారుగా రిటైర్డ్ ఐపిఎస్ అధికారి, మాజీ డిజిపి బి. శివధర్ రెడ్డి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. బంజారాహిల్స్‌లోని ఇంటిగ్రేటెడ్ కమాండ్ అండ్ మిగతా2లో..

## వైద్యారోగ్య శాఖలో 18 వేల ఉద్యోగాల భర్తీ

- నారాయణఖేడ్ ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక
- కార్యక్రమంలో మంత్రి దామోదర్ రాజనర్సింహ



సంగారెడ్డి,మే6 : ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖలో సుమారు 18 వేల ఉద్యోగాల భర్తీని చేపట్టామని మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు . త్వరలో మల్టీపర్పస్ ఏఎన్ఎం, నర్సింగ్ మిగతా2లో..

## ప్రైవేట్ స్కూళ్ల ఫీజుల దోపిడీ



- ప్రభుత్వం మౌనంగా ఉండడం సరికాదు
- రౌండ్ టేబులు సమావేశంలో కవిత

హైదరాబాద్,మే6: ప్రైవేట్ స్కూళ్ల ఫీజు దోపిడీపై ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కవిత ప్రశ్నించారు. విద్య ద్వారానే సమానత్వం, స్వేచ్ఛ సాధ్యమని కవిత అన్నారు. 'నాణ్యమైన విద్య - ఫీజుల నియంత్రణ'పై ఆమె రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఉచిత విద్య, వైద్యం ప్రభుత్వాల భాధ్యతేనని నమ్మిన ప్రభుత్వాలు ఉండాలన్నారు. ఫీజులు ఎంత పెంచినా నిమ్మకు నీరెత్తినట్లు ఉంటామంటే కుదరదని చెప్పారు. ఇప్పుడున్న చాలా విద్యాసంస్థలు వ్యాపార ధోరణితో ఉన్నవేనపి, వాటిలో రాజకీయ నాయకులకు సంబంధించినవే ఎక్కువగా ఉన్నాయన్నారు. . రాజకీయ నాయకులకు విద్యాసంస్థలు ఉండటమనేది సరైనదేనా మనం ఆలోచించాలి. అదే విధంగా ఫీజుల దోపిడీకి మిగతా2లో..

## రాహుల్, రేవంత్‌లపై వ్యాఖ్యలు

- కెటిఆర్ వెంటనే క్షమాపణలు చెప్పాలి
- మంత్రి సీతక్క డిమాండ్



హైదరాబాద్,మే6 : కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేసిన వ్యాఖ్యలను మంత్రి సీతక్క ఖండించారు. మిగతా2లో..

## రైతు డిక్లరేషన్ ..ఓ బోగస్ పత్రం

- రైతులను వంచించిన రేవంత్, రాహుల్
- రైతు భరోసా ఎకరాకు 15 వేలు ఎందుకు ఇవ్వడం లేదు
- రైతుకూలీలకు రూ.12వేలు ఇస్తామన్న హామీ ఏమైంది
- కరోనా కన్నా డేంజర్ కాంగ్రెస్ పార్టీ
- కాంగ్రెస్‌కు పిండం పెడితేనే..రైతులకు న్యాయం
- బిఆర్ఎస్ హయాంలో ఠంచనుగా రైతుభరోసా ఇచ్చాం
- రైతు సంగ్రామ సదస్సులో కెటిఆర్ విమర్శలు
- మృతిచెందిన రైతులకు పదిలక్షల చొప్పున పరిహారం ఇవ్వాలి
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్




వరంగల్,మే6 : రైతు డిక్లరేషన్ అనేది ఒక బోగస్ పత్రమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. డిక్లరేషన్ పేరిట రైతులకు చిత్తు కాగితం ఇచ్చి మోసం చేశారని మండిపడ్డారు. డిక్లరేషన్ ఇచ్చిన రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి ఎక్కడికి పోయారని ప్రశ్నించారు. హనుమకొండలో నిర్వహించిన రైతు సంగ్రామ సదస్సులో కేటీఆర్ మాట్లాడుతూ.. డిక్లరేషన్ అమలుకు రైతులు కాంగ్రెస్ పార్టీ నాయకులను గల్లాపట్టి నిలదీయాలని సూచించారు. రైతు డిక్లరేషన్ పేరుతో కాంగ్రెస్ మోసం చేసిందని కేటీఆర్ అన్నారు. రైతు భరోసా కింద ఎకరానికి రూ.15 వేలు ఎందుకు ఇవ్వడం లేదని సీఎం రేవంత్ రెడ్డిని కేటీఆర్ ప్రశ్నించారు. రైతులకు రూ.2లక్షల రుణమాఫీ జరిగిందా అని అడిగారు. రైతుకూలీలకు రూ.12వేలు ఇస్తామన్న హామీ ఏమైందని నిలదీశారు. అన్ని పంటలు బోనస్ ఇచ్చి కొంటామన్నారని గుర్తుచేశారు. కౌలు రైతులకు ఎకరానికి రూ.14వేలు వస్తుందా అని ప్రశ్నించారు. పంటబీమా పథకం ఎక్కడకు పోయిందని అడిగారు. అసైన్డ్ భూములకు పట్టాలు మిగతా2లో..

## విజయ్‌కు తమిళ గవర్నర్ షాక్

- 118 మంది ఎమ్మెల్యే మద్దతు తప్పనిసరి
- మద్దతు ఇచ్చే పార్టీల లేఖలు అవసరమని సూచన
- పూర్తి మెజార్టీ ఉంటే ప్రభుత్వ ఏర్పాటుకు అవకాశం
- గవర్నర్ విశ్వనాథ్‌తో భేటీలో విజయ్‌కు స్పష్టీకరణ
- నేటి ప్రమాణ స్వీకారంపై సందిగ్ధత



చెన్నై,మే6 : టీవీకే చీఫ్ విజయ్‌కు గవర్నర్ రాజేంద్ర విశ్వనాథ్ ఆర్లేకర్ షాక్ ఇచ్చారు. తగినంత మెజారిటీ చూపించలేకపోవడంతో విజయ్ ప్రభుత్వం ఏర్పాటుకు గవర్నర్ అనుమతి నిరాకరించారు. ప్రభుత్వం ఏర్పాటుకు 118 మంది ఎమ్మెల్యేలు తప్పనిసరని గవర్నర్ స్పష్టం చేశారు. దీంతో తక్షణం ప్రభుత్వం ఏర్పాటుపై సస్పెన్స్ కొనసాగుతోంది. మద్దతు ఎమ్మెల్యేలు లేదా పార్టీల జాబితా సమర్పించాలని, అప్పుడే ప్రభుత్వ ఏర్పాటుకు ఆహ్వానం పలుకుతామని స్పష్టం చేసినట్లు సమాచారం. బుధవారం మధ్యాహ్నం 3.30 గంటలకు రాజ్‌భవన్‌లో గవర్నర్‌ను విజయ్ కలుసుకున్నారు. కాంగ్రెస్ మద్దతు ఇచ్చేందుకు ముందుకు వచ్చిందని, పలు పార్టీలుకూడా తమతో చేతులు కలుపనున్నాయని గవర్నర్‌కు విజయ్ వివరించినట్టు తెలుస్తోంది. ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం అనంతరం అసెంబ్లీలో బలపరీక్ష నిరూపించుకుంటానని విజయ్ వివరించినట్టు తెలుస్తోంది. అయితే విజయ్ వివరణతో గవర్నర్ సంతృప్తి చెందలేదని తెలుస్తోంది. ప్రభుత్వం ఏర్పాటుకు 118 మంది ఎమ్మెల్యేల బలం అవసరం కాగా, కాంగ్రెస్ ఎమ్మెల్యేలతో కలిసి టీవీకే వద్ద మిగతా2లో..

## శ్రీసిటీలో క్యారియర్ ఏసీ పరిశ్రమ

- శంకుస్థాపన చేసిన మంత్రి లోకేశ్




తిరుపతి,మే6 : శ్రీసిటీలో క్యారియర్ ఏసీ పరిశ్రమకు మంత్రి నారా లోకేశ్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. క్యారియర్ ఏసీ తయారీ కేంద్రం భారతదేశంలోని తమ ఉత్పత్తుల్లో 80 శాతం శ్రీసిటీలో నుంచి సరఫరా చేయబోతోందని తెలిపారు. కుటుంబంలో తల్లి ప్రేమ ముందు.. ఓ తండ్రి చేసే త్యాగాలు పిల్లల కంటికి తెలియదన్నారు. అలాగే ముఖ్యమంత్రిగా చంద్రబాబు రాష్ట్ర ఆర్థిక వృద్ధికి చేసిన కృషిని కొందరు సరిగ్గా అర్థం చేసుకోరని.. మిగతా2లో..

## రూ.2 లక్షల కోట్ల పెట్టుబడులకు ఆమోదం

- 17వ ఎస్ఐపీబీ సమావేశంలో చంద్రబాబు



అమరావతి,మే6 :రాష్ట్రంలో భారీ పెట్టుబడులకు 17వ రాష్ట్రస్థాయి పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు ఆమోదం తెలిపింది. సచివాలయంలో ముఖ్యమంత్రి మిగతా2లో..

## రేషన్ షాపుల ద్వారా జొన్న, మొక్కజొన్న పంపిణీ

- బహిరంగ మార్కెట్‌లో వేలానికి ఇక స్వస్తి
- మొక్కజొన్న, జొన్న రైతులకు ప్రభుత్వం అండ

హైదరాబాద్,మే6 : రాష్ట్రంలోని అన్నదాతలకు ప్రభుత్వం మరోసారి భరోసానిచ్చింది. మొక్కజొన్న, జొన్న పంటలకు మద్దతు ధర కల్పించడమే కాకుండా, సేకరించిన ధాన్యాన్ని మార్కెట్ ధర కంటే తక్కువ ధరకు రేషన్ దుకాణాల ద్వారా నేరుగా పేద ప్రజల చెంతకు చేర్చేలా చారిత్రాత్మక నిర్ణయం తీసుకుంది. రైతుల నుంచి కొనుగోలు చేసిన ఈ పంటలను బహిరంగ మార్కెట్‌లో వేలం వేసి మిగతా2లో..

## సినిమా పేరుతో 25 లక్షల మోసం

- సంగీత దర్శకుడు పలాశ్ మచ్చల్‌పై కేసు



ముంబయి,మే6 : ప్రేమపేరుతో టీమిండియా స్టార్ క్రికెటర్ స్మృతి మంధాన ను మోసం చేసిన ప్రముఖ సంగీత దర్శకుడు పలాశ్ ముచ్చల్ పై మహారాష్ట్రలోని సాంగ్లీ పోలీసులు కేసు నమోదు చేశారు. స్మృతి మంధాన స్నేహితుడు విజ్ఞాన్ ప్రకాశ్ మిగతా2లో..

## రేషన్ షాపుల ద్వారా జొన్న, మొక్కజొన్న పంపిణీ

మధ్యవర్తులకు లాభం చేకూర్చకుండా, సివిల్ సప్లై శాఖ ద్వారా రేషన్ షాపుల లో పంపిణీ చేయాలని ప్రభుత్వం ఆలోచన చేస్తోంది.పంట పండించిన రైతు నష్టపోకూడదనే ఉద్దేశంతో మొక్కజొన్న, జొన్నలను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఇటీవల జరిగిన క్యాబినెట్ సబ్ కమిటీ సమావేశంలో రైతు ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ఈ కీలక నిర్ణయం తీసుకున్నారు. మార్కెట్ ధర కంటే తక్కువ ధరకే ప్రజలకు ఈ పౌష్టికాహారాన్ని అందించాలని అధికారులకు దిశానిర్దేశర చేశారు. సాధారణంగా ప్రభుత్వం సేకరించిన ధాన్యాన్ని బహిరంగ మార్కెట్‌లో వేలం వేస్తుంది. దీన్ని అదునుగా తీసుకుని మధ్యవర్తులు తక్కువ ధరకే దక్కించుకుని లాభపడుతుంటారు. ఈ దోపిడీకి అడ్డుకట్ట వేస్తూ, సేకరించిన ధాన్యాన్ని ప్యాకింగ్ చేయించి నేరుగా ప్రజలకు తక్కువ ధరకు పంపిణీ చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. 'ధాన్యం కేవలం మార్కెట్ సరుకుగా మిగిలిపోకూడదు.. అది పేదవాడి ఆకలి తీర్చి, పౌష్టికాహారంగా మారాలి' అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు. ప్రభుత్వ నిర్ణయం వల్ల కేవలం సామాన్య ప్రజలకే కాకుండా, సంక్షేమ వసతి గృహాల్లో చదువుకునే వేలాది మంది విద్యార్థులకు లబ్ది చేకూరనుంది. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ గురుకులాలు, హాస్టళ్లలో చదువుతున్న విద్యార్థులకు బలవర్ధకమైన ఆహారాన్ని అందించేలా మొక్కజొన్న, జొన్నల సరఫరాకు ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే సంక్షోభంలో ఉన్న పౌల్ట్రీ రంగాన్ని ఆదుకునేందుకు మార్కెట్ ధర కంటే తక్కువ ధరకు పౌల్ట్రీ రైతులకు అవసరమైన మేరకు కూడా సరఫరా చేయాలని ప్రభుత్వం యోచిస్తోంది. ప్రభుత్వం తీసుకున్న ఈ వినూత్న నిర్ణయం పట్ల రైతులు, సామాన్య ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## సినిమా పేరుతో 25 లక్షల మోసం

ఇచ్చిన ఫిర్యాదుతో ఈ పరిణామం చోటుచేసుకుంది. విజ్ఞాన్ ప్రకాశ్ తన ఫిర్యాదులో పలాశ్ ముచ్చల్‌పై తీవ్ర ఆరోపణలు చేశారు. ఒక సినిమా ప్రాజెక్టు కోసం పలాశ్ తన వద్ద నుంచి రూ. 25 లక్షలు తీసుకున్నారని, అయితే ఆ తర్వాత తనను మోసం చేశారని విజ్ఞాన్ పేర్కొన్నారు. గత ఏడాది నవంబరు 22న ఈ విషయంలో వారిద్దరి మధ్య వాగ్వాదం జరిగిందని, ఆ సమయంలో పలాశ్ తన కులాన్ని ఉద్దేశించి అసభ్య పదజాలంతో దూషించారని ఫిర్యాదులో వివరించారు. బాధితుడి ఫిర్యాదు మేరకు సాంగ్లీ పోలీసులు పలాశ్ ముచ్చల్‌పై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ యాక్ట్ కింద కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ప్రస్తుతం పోలీసులు ఈ కేసును విచారిస్తున్నారు. దీనిపై పలాశ్ ముచ్చల్ ఇంకా అధికారికంగా స్పందించాల్సి ఉంది. పలాశ్ ముచ్చల్ వ్యక్తిగత జీవితం కూడా గత కొంతకాలంగా వార్తల్లో నిలుస్తోంది. ఆయన, క్రికెటర్ స్మృతి మంధాన మధ్య నిశ్చితార్థం జరిగి, పెళ్లి కూడా ఎ÷–లాన్ అయినప్పటికీ అనూహ్యంగా అది రద్దయినట్లు సమాచారం. ఈ వ్యవహారంపై అప్పట్లో సోషల్ మీడియాలో అనేక ఊహాగానాలు వెలువడ్డాయి. వాటిపై స్పందించిన పలాశ్, ఆధారాలు లేని వార్తలను నమ్మవద్దని, తన వ్యక్తిగత జీవితంపై అనవసర వ్యాఖ్యలు చేయొద్దని పేర్కొన్నారు. అయితే తాజాగా నమోదైన అట్రాసిటీ కేసుతో పలాశ్ ముచ్చల్ చట్టపరమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ కేసు విచారణలో మరిన్ని విషయాలు వెలుగులోకి వచ్చే అవకాశముందని పోలీసులు చెబుతున్నారు.

## భద్రతా సలహాదారుగా శివధర్ రెడ్డి బాధ్యతల స్వీకారం

కంట్రోల్ సెంటర్ లోని 8 వ ఫ్లోర్ లో ఈ బాధ్యతలను చేపట్టారు. శివధర్ రెడ్డి ని నియమిస్తూ ప్రభుత్వం ఇటీవల ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే. రాష్ట్రంలో శాంతిభద్రతల పరిరక్షణ, అంతర్గత భద్రత, నేర నియంత్రణ, మాదకద్రవ్యాల (నార్కోటిక్స్) నిర్మూలన మరియు రహదారి భద్రత వంటి కీలక అంశాల్లో ఆయన తన అనుభవాలతో సాఫీగా కొనసాగేందుకు సహకరించనున్నారు. ఐపిఎస్ అధికారిగా 32 సంవత్సరాల సుదీర్ఘ అనుభవం ముఖ్యంగా, అంతర్గత భద్రత, మావోయిస్టులను జనజీవన స్రవంతిలో చేర్చే కార్యకలాపాలలో క్షేత్రస్థాయిలో విశేష సేవలందించారు. గతంలో ఇంటిలిజెన్స్ విభాగంతో పాటు పలు కీలక శాఖల్లో సమర్థవంతంగా పనిచేసిన అనుభవం ఉంది. బాధ్యతలు స్వీకరించిన అనంతరం శివధర్ రెడ్డి రాజ్‌భవన్‌లో రాష్ట్ర గవర్నర్సర్ శివప్రతాప్ శుక్లాను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు గవర్నర్ శుభాకాంక్షలు తెలిపారు. పదవి బాధ్యతలు స్వీకరించిన అనంతరం బి.శివధర్ రెడ్డిని ఆయన కార్యాలయంలో పలువురు ఐపిఎస్ అధికారులు కలిసి అభినందనలు తెలిపారు. హైదరాబాద్ సిపి వి.సి. సజ్జనార్, ఇంటెలిజెన్స్ అడిషనల్ డిజిపి శ్రీ విజయ్ కుమార్, మల్కాజిగిరి సిపి శ్రీమతి బి. సుమతి, ఐ జి పి (పీ అండ్ ఎల్) గజరావు భూపాల్‌తో పాటు ఇతర ఉన్నతాధికారులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో హోం శాఖ, పోలీసు విభాగానికి చెందిన పలువురు అధికారులు పాల్గొన్నారు.

## విజయ్‌కు తమిళ గవర్నర్ షాక్

ప్రస్తుతం 112 మంది ఎమ్మెల్యేల బలం ఉంది. విజయ్ రెండు సీట్లలో గెలవడంతో ఒక సీటును వదులుకోవడం అనివార్యం. దీంతో టీవీకే చేతిలో 107 మంది సభ్యుల బలం మాత్రమే ఉన్నట్టయింది. కాంగ్రెస్ బలం కూడా కలిపితే టీవీకే బల నిరూపణకు మరో 6 మంది ఎమ్మెల్యేలు అవసరం. ఐడీఎంకే 47 సీట్లలో గెలవగా, అందులోని ఒకవర్గం టీవీకే వైపు మొగ్గుచూపుతోంది. పీఎంకే-4, ఐయూఎంఎల్-2, సీపీఐ-2, సీపీఎం-2, డీఎండీకే, ఐఎంఎంకే చెరో సీటు కలిగి ఉన్నాయి. టీవీకేకు చిన్న పార్టీల నుంచి మద్దతు లభించే అవకాశాలు బలంగానే ఉన్నాయి. అయితే అధికారికంగా మద్దతు ఇస్తేనే సంఖ్యాబలాన్ని విజయ్ చూపించుకునే అవకాశం ఉంటుంది. టీవీకే అధినేత విజయ్ తమిళనాడు గవర్నర్ రాజేంద్ర విశ్వనాథ్ ఆర్లేకర్‌ను బుధవారం మధ్యాహ్నం 3.30 గంటలకు రాజ్‌భవన్‌లో కలుసుకున్నారు. ప్రభుత్వం ఏర్పాటుకు సంసిద్ధత వ్యక్తం చేశారు. కాగా, తమిళనాడు కొత్త ముఖ్యమంత్రిగా ఈనెల 7వ తేదీన విజయ్ ప్రమాణస్వీకారం చేయడానికి ఏర్పాట్లు కూడా చేసుకున్నారు.. మంచి ముహూర్తం కావడంతో ఉదయం 10 గంటల నుంచి 11.15 గంటల మధ్య విజయ్ ప్రమాణస్వీకారం చేయనున్నారు. ఇందుకోసం చెన్నైలోని జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో పూర్తి స్థాయి ఏర్పాట్లు చేస్తున్నారు. సుమారు 5,000 సీట్ల సామర్థ్యం ఉన్న ఈ స్టేడియంలో ఏర్పాట్లు పూర్తి చేసి ఉదయం గురువారం 6 గంటల కల్లా సిద్ధం చేయనున్నట్టు టీవీకే వర్గాలు చెబుతున్నారు. ప్రభుత్వ ప్రమాణస్వీకార కార్యక్రమం కావడంతో స్టేడియం వద్ద పోలీసులు భారీ భద్రతా ఏర్పాట్లు చేస్తున్నారు.

## శ్రీసిటీలో క్యారియర్ ఏసీ పరిశ్రమ

అయినా కూడా ఆయన అనుకున్నది సాధిస్తారని చెప్పుకొచ్చారు. పారిశ్రామికవేత్తలకు ఏ రకమైన సేవలైనా ఒక్క వాట్సాప్ మేసేజ్‌తో చేయటానికి కూటమి ప్రభుత్వం సిద్ధంగా ఉందని మంత్రి స్పష్టం చేశారు. శ్రీసిటీలో 70 వేల మంది ఉద్యోగుల్లో 35 వేల మంది మహిళలు ఉన్నారని.. శ్రీశక్తికి ఇది నిదర్శనమన్నారు. శ్రీసిటీలోని పరిశ్రమల్లో స్థానికులకు ఉద్యోగాలు ఇవ్వాలన్నారు. ఈ నెలాఖరులోపు ఏఐ ద్వారా నైపుణ్యం ఉన్న వారికి ఉద్యోగాల కల్పనకు శ్రీకారం చుట్టబోతున్నామని లోకేశ్ వెల్లడించారు. శ్రీసిటీలో క్యారియర్ గ్లోబల్ సంస్థ వెయ్యి కోట్లు పెట్టుబడి పెట్టనుంది. తద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా 3 వేల మందికి ఉపాధి లభించనుంది. శ్రీసిటీ పరిధిలోని ఆరూరు వద్ద ఈ పరిశ్రమకు 40 ఎకరాల స్థలం కేటాయించారు. ఒకటి, రెండు టన్నుల సామర్థ్యం కలిగిన ఏసీలే కాకుండా భారీ పారిశ్రామిక సముదాయాలకు వినియోగించే 1000 టన్నుల నుంచి 5000 టన్నుల సామర్థ్యం కలిగిన కూలింగ్ సిస్టమ్స్‌ను క్యారియర్ సంస్థ తయారుచేయనుంది. ఉదయం సత్యవేడు నియోజకవర్గం శ్రీసిటీ పారిశ్రామికవాడకు చేరుకున్న మంత్రి లోకేశ్‌కు టీడీపీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు. ప్రతిఒక్కరినీ మంత్రి ఆత్మీయంగా పలకరించి ఫొటోలు దిగారు. శ్రీసిటీలో శంకుస్థాపన అనంతరం మంత్రి లోకేశ్ తిరిగి ఉండవల్లికి వెళ్లనున్నారు.

## రూ.2 లక్షల కోట్ల పెట్టుబడులకు ఆమోదం

చంద్రబాబు నాయుడు అధ్యక్షతన 17వ ఎస్ఐపీబీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో రూ.2 లక్షల కోట్ల పెట్టుబడులకు ఆమోదం లభించింది. ఈ ప్రాజెక్టులు 39 వేల మందికి ఉద్యోగావకాశాలు కల్పించనున్నాయి. విశాఖపట్నంలో రిలయన్స్ సంస్థ రూ.1 లక్ష కోట్లతో భారీ డేటా సెంటర్‌ను ఏర్పాటు చేయనుంది. సత్యసాయి జిల్లాలో రూ.51 వేల కోట్లతో సోలార్ పవర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేయడానికి గ్రీన్ సిగ్నల్ లభించింది. కడపలో అదానీ సంస్థ రూ.12 వేల కోట్లతో హైడ్రో ఎనర్జీ పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టును చేపట్టనుంది. తిరుపతిలో రాయల్ ఎన్‌ఫీల్డ్ సంస్థ రూ.2,500 కోట్లతో మోటర్ సైకిల్ తయారీ పరిశ్రమను స్థాపించనుంది. ఈ ప్రాజెక్టులకు నిర్దేశిత గడువుకు ముందే అనుమతులతో ఓ బ్రాండ్ సృష్టిద్దామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు.

## సిఇసి నియామకంలో సిజె తొలగింపు కేసు

న్యూఢిల్లీ,మే6 : కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ), ఎన్నికల కమిషనర్ నియామకాల ఎంపిక కమిటీల్లో భారత ప్రధాన న్యాయమూర్తి సభ్యత్వాన్ని తొలగించిన కేసుపై సుప్రీం కోర్టులో విచారణ కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో ఈ చట్టాన్ని సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్‌పై విచారణ వాయిదా వేయాలని కేంద్ర ప్రభుత్వం సుప్రీం కోర్టును కోరింది. కాగా ఈ అప్పీల్‌ను సర్వోన్నత న్యాయస్థానం తిరస్కరించింది. తాను 'శబరిమలలో మహిళల ప్రవేశం' కేసును పర్యవేక్షిస్తున్నందున ఈ కేసును కొద్ది రోజుల పాటు వాయిదా వేయాలని కేంద్రం తరఫు వాదిస్తున్న సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా న్యాయస్థానాన్ని కోరారు. కాగా తుషార్ మెహతా అభ్యర్థనను జస్టిస్ దీపాంకర్ దత్త తిరస్కరిస్తూ..ఈ పిటిషన్‌పై విచారణ అత్యంత ముఖ్యమైనదిగా పేర్కొన్నారు. చాలా రోజుల క్రితమే విచారణ తేదీని ఖరారు చేశామని.. ఇప్పుడు వాయిదా వేయడం కుదరదని స్పష్టం చేశారు. శబరిమల కేసును అసలు విచారించకపోవడమే మంచిదని మంగళవారం 9మంది న్యాయమూర్తుల ధర్మాసనం చేసిన వ్యాఖ్యలను ప్రస్తావించారు. సీఈసీ, ఈసీ నియామకాల ఎంపిక కమిటీల్లో భారత ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) స్థానంలో కేంద్ర మంత్రిని తీసుకునేందుకు ప్రతిపాదిస్తూ కేంద్రం చట్టం చేసింది. అయితే ఈ చట్టాన్ని దుర్వినియోగం చేసి కేంద్ర ప్రభుత్వం తమకు అనుకూలమైన అధికారులను ఎన్నికల అధికారులుగా నియమించుకునే అవకాశం ఉందని పలువురు ఆందోళన లేవనెత్తారు. ఈ చట్టం కింద జరిగిన నియామకాలను సవాల్ చేస్తూ.. సుప్రీం కోర్టులో పిటిషన్లు దాఖలు చేశారు. ప్రస్తుతం వాటిపై విచారణ కొనసాగుతోంది.

# రైతు డిక్లరేషన్.. ఓ బోగస్ పత్రం..

ఎప్పుడిస్తారన్నారు. దుక్కిదున్నే రైతులను దారుణంగా వంచించారని కేటీఆర్ అన్నారు. కాంగ్రెస్‌ది మెగా రైతు మేళా కాదు.. దగా రైతు మేళా అని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ కరోనా కంటే డేంజర్ అని సెటైర్ వేశారు. చెడ్డీ గ్యాంగ్ కంటే డేంజర్ కాంగ్రెస్ నాయకులు అని విమర్శించారు. డిక్లరేషన్లు, ఆరు గ్యారంటీల పేరుతో కాంగ్రెస్ పార్టీ మోసం చేసిందని అన్నారు. బీఆర్ఎస్ హయాంలో క్రమం తప్పకుండా రైతుబంధు పడేదని గుర్తుచేశారు. కేసీఆర్ హయాంలో నాట్లు వేసే సమయంలో రైతుబంధు పడేదని గుర్తుచేశారు. కేసీఆర్ తీసుకొచ్చిన రైతుబంధు పథకాన్ని 12 రాష్ట్రాలు కాపీ కొట్టాయని తెలిపారు. గతంలో రైతులు పెట్టుబడి కోసం అప్పుల పాలయ్యే వారని గుర్తుచేశారు. రైతులకు 11 విడతలుగా రూ.73 వేల కోట్లు ఇచ్చారని తెలిపారు. కానీ కాంగ్రెస్ వచ్చాక రైతుబంధు సమయానికి ఇవ్వడం లేదని తెలిపారు. సర్పంచ్ ఎన్నికల ముందు ఓట్ల కోసం ఒక్కసారే రైతు భరోసా ఇచ్చారని అన్నారు.డిక్లరేషన్ అమలుకు రైతులు కాంగ్రెస్ పార్టీ నాయకులను గల్లాపట్టి నిలదీయాలని కేటీఆర్ అన్నారు. రైతన్నలు కాళ్లు పట్టుడు బంద్ చేసి.. కాంగ్రెస్ వాళ్ల కాలర్ పట్టాలని సూచించారు. దండం పెట్టడం కాదు.. కాంగ్రెస్ పార్టీకి పిండం పెట్టండి.. అట్లయితేనే రైతులకు మంచి రోజులు వస్తాయని అన్నారు. తాలు తీస్తే రైతులు నీ తోలు తీస్తారని సీఎం రేవంత్ రెడ్డిని హెచ్చరించారు. మక్కలు కొనకపోతే నీ ప్రభుత్వం వెయ్యి ముక్కలవుతుందని వార్నింగ్ ఇచ్చారు.సీఎం రేవంత్‌రెడ్డి రైతుబంధు బంద్ పెట్టి.. రాహుల్‌గాంధీకి కప్పం కడుతున్నారని కెటిఆర్ విమర్శించారు. కాంగ్రెస్ నేతలు కనపడితే రైతుబంధు ఇంకా ఎప్పుడు ఇస్తారని కాలర్ పట్టుకుని నిలదీయాలని హెచ్చరించారు. రూ. 50వేల కోట్ల రుణమాఫీ చేస్తానని సీఎం చెప్పారని.. కానీ రూ. 12వేల కోట్లు మాత్రమే రుణమాఫీ చేశారని ధ్వజమెత్తారు. ఆయన ఎనుముల రేవంత్‌రెడ్డి కాదు... ఎగవేతల రేవంత్ రెడ్డి అని కేటీఆర్ సెటైర్లు గుప్పించారు. కాంగ్రెస్ నేతలకు రైతన్నల ప్రతాపం చూపించే రోజు దగ్గరలోనే ఉందని హెచ్చరించారు. రేవంత్‌రెడ్డి రెగ్యులర్ సీఎం కాదని.. రెన్యూవల్ సీఎం అని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం రుణమాఫీని ఒక్క ఊరిలోనైనా సంపూర్ణంగా చేసిందని నిరూపిస్తే తాను ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని సవాల్ చేశారు. ఈ సవాల్‌ను రేవంత్‌రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు స్వీకరిస్తారో చెప్పాలని అన్నారు. సమ్మక్క – సారలమ్మ జాతరలో రూ.70 కోట్ల విషయంలో మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, కొండా సురేఖ, సీతక్క కొట్టుకున్నారని ఎద్దేవా చేశారు. తెలంగాణను దండుపాళ్యం బ్యాచ్‌లా రేవంత్‌రెడ్డి అండ్ కో దోచుకుంటున్నారని ఆరోపించారు. కాళేశ్వరంపై ఇన్నాళ్లు చేసినవి తప్పుడు ఆరోపణలని తేలిపోయిందని.. ఇకపై ఆరోపణలు చేస్తే తగిన సమాధానం చెబుతామని హెచ్చరించారు. మేడిగడ్డను కాంగ్రెస్ నేతలు బాంబులు పెట్టి పేల్చేశారని విమర్శించారు. రేవంత్‌రెడ్డికి ఎమ్మెల్యేల కొనుగోలు తెలుసు... ధాన్యం కొనుగోలు తెలియదని ఎద్దేవా చేశారు. బస్తాల్లో డబ్బులు మోసేది తెలుసు.. యూరియా బస్తాలు ఇచ్చేది తెలియదని కేటీఆర్ విమర్శించారు. కేంద్రంలో బడేభాయ్ చెప్పినట్లుగా.. రాష్ట్రంలో చోటేభాయ్ ఆడుతున్నారని సెటైర్లు గుప్పించారు. రాహుల్‌గాంధీ గతంలో వరంగల్ వచ్చి రైతు డిక్లరేషన్ పేరుతో సభ పెట్టారని ప్రస్తావించారు. రాహుల్‌గాంధీ, రేవంత్‌రెడ్డి నాడు మాట్లాడిన స్పీచ్ సభలో ప్రదర్శించామని.. వరంగల్ రైతు డిక్లరేషన్ పేరుతో 34హామీలు ఇచ్చారని గుర్తుచేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రెండున్నరేళ్లు అవుతున్నా ఒక్క హామీ కూడా ఎందుకు అమలు చేయలేదని ప్రశ్నించారు. రాహుల్ గాంధీ ఇప్పుడు ఎక్కడ ఉన్నారని ప్రశ్నించారు. ఇక్కడ రైతు సదస్సు పెడితే అక్కడ మైగా రైతు మేళా పెట్టారని ఎద్దేవా చేశారు. అన్నదాతలందరికీ రైతు బీమాను ఇవ్వని దుర్మార్గుడు రేవంత్ రెడ్డి అని మాజీ మంత్రి కేటీఆర్ ఆగ్రహించారు. రైతులు కాంగ్రెస్ నయవంచనకు బలికావద్దని.. గుండె ధైర్యం కోల్పోయి ఆత్మహత్యలు చేసుకోవద్దని రైతు సోదరులకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విజ్ఞప్తి చేశారు. రైతులకు మళ్లీ మంచి రోజులు వస్తాయని తెలిపారు. రెండేళ్లలో రాబంధు రాజ్యం పోయి.. రైతుబంధు కేసీఆర్ రాజ్యం వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. రైతు సంగ్రామ సదస్సులో రైతుల పక్షాన నాలుగు తీర్మానాలు చేస్తున్నామని ప్రకటించారు. కాంగ్రెస్ రాబంధు పాలనలో వెయ్యి మందికిపైగా రైతులు చనిపోయారని.. రోడ్డున పడ్డ ఒక్కో రైతు కుటుంబానికి రూ.10లక్షల పరిహారం ఇచ్చి ఆదుకోవాలన్నారు. రైతు సంగ్రామ సదస్సులో చేసిన తీర్మానాలను కాంగ్రెస్ ప్రభుత్వానికి పంపిస్తున్నామని కేటీఆర్ తెలిపారు. సీఎం ఎనుముల రేవంత్ రెడ్డి కాదు.. ఎగవేతల రేవంత్ రెడ్డి అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. వరంగల్ వచ్చి భద్రకాళి అమ్మవారి మీద ఒట్టుపెట్టి రుణమాఫీ చేస్తానని అన్నాడని గుర్తుచేశారు. రేవంత్ రెడ్డికి దమ్ముంటే ఏ ఊరికైనా వెళ్లి అడుగుదాం.. ఒక్క ఊరిలోనైనా రైతులందరికీ రుణమాఫీ జరిగిందంటే రాజీనామా చేస్తానని సవాలు విసిరారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో రుణమాఫీ చారానా.. టోపీ బారానా అని కేటీఆర్ ఎద్దేవా చేశారు. రుణమాఫీ పూర్తికాక రైతులు పురుగుల మందు తాగారని తెలిపారు. కాంగ్రెస్ పాలనలో అన్నీ దందాలు, కమీషన్లు, కొట్లాటలే అని విమర్శించారు. రేవంత్ రెడ్డి 69సార్లు ఢిల్లీకి వెళ్లాడని.. కానీ 69 పైసలు కూడా తేలేదని కేటీఆర్ విమర్శించారు. రేవంత్ రెడ్డి రెగ్యులర్ సీఎం కాదని.. రెన్యువల్ సీఎం అని ఎద్దేవా చేశారు. ఢిల్లీకి వెళ్లి రేవంత్ రెడ్డి కప్పం కడుతున్నాడని తెలిపారు. రాష్ట్రంలో రాహుల్ బంధు నడుస్తుందని అన్నారు. కాంగ్రెస్ పాలనలో రైతులు, ప్రజల గురించి పట్టించుకునే వాళ్లే లేరని అన్నారు. రైతులకు ఇవ్వడానికి పైసలు లేవు.. కానీ రాహుల్ గాంధీకి మాత్రం మూటలు పంపిస్తున్నాడని అన్నారు. కేసీఆర్ పదేళ్ల పాలనలో రైతులను నంబర్‌వన్ స్థానంలో నిలిపారని కేటీఆర్ గుర్తుచేశారు. ఆగమైన తెలంగాణను బాగుచేసింది బీఆర్ఎస్ అని తెలిపారు. రైతు ప్రగతికి కేసీఆర్ అద్భుతమైన పథకాలు తీసుకొచ్చారని పేర్కొన్నారు. కేసీఆర్ కంటే రైతును బాగా చూసుకున్న నాయకుడు దేశంలోనే లేడని స్పష్టం చేశారు. కేసీఆర్ నాయకత్వంలో రైతు ప్రగతికి విప్లవం సృష్టించామని అన్నారు. పదేళ్లలో రైతులకు రూ.5లక్షల కోట్లు ఖర్చుపెట్టిన నాయకుడు కేసీఆర్ అని తెలిపారు. కేసీఆర్ హయాంలో సాగు పెరిగి వరంగల్‌లో భూముల రేట్లు పెరిగాయని అన్నారు. కానీ కాంగ్రెస్ వచ్చాక భూముల ధరలు పడిపోయాయని అన్నారు. ధాన్యం కొనుగోలు కోసం వానల్లో, ఎండల్లో రైతులు పడిగాపులు కాస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. లక్సెట్టిపేట కొనుగోలు కేంద్రంలో గోడ కూలి నలుగురు రైతులు చనిపోయారని తెలిపారు. కాంగ్రెస్ పాలనలో మళ్లీ వెనుకటి రోజులు వస్తున్నాయని వాపోయారు.

## రాహుల్, రేవంత్‌లపై వ్యాఖ్యలు

కేటీఆర్ వెంటనే క్షమాపణలు చెప్పాలని ఆమె డిమాండ్ చేశారు. కేటీఆర్ వ్యాఖ్యలు అహంకారానికి నిదర్శనమని సీతక్క పేర్కొన్నారు. వరంగల్ వేదికగా కెటిఆర్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. నిజానికి రైతులను బీఆర్ఎస్ పూర్తిగా నిర్లక్ష్యం చేసింది. బీఆర్ఎస్ హయాంలో పూర్తి రుణమాఫీ జరగలేదు. నాలుగు విడతలతో రైతులను ఇబ్బందులకు గురిచేశారు. ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబాలకు పరిహారం ఇవ్వలేదు. కానీ, ప్రజా ప్రభుత్వమైన కాంగ్రెస్ ప్రభుత్వం బాధిత కుటుంబాలకు భరోసా ఇచ్చింది. కేసీఆర్ పంట బోనస్ హామీ నెరవేర్చలేదు. ప్రస్తుత ప్రభుత్వం పంటలకు బోనస్ ఇస్తోంది. రైతు బంధు నిధుల్లో బీఆర్ఎస్ తీవ్ర జాప్యం చేసింది. మా ప్రభుత్వం 9 రోజుల్లో రూ.9 వేల కోట్లు విడుదల చేసింది' అని మంత్రి సీతక్క తెలిపారు.ఫామ్ హౌస్ పాలనలో రైతులు నష్టపోయారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల కోసం కట్టుబడి పనిచేస్తోంది. ప్రజల్లో తిరుగుతున్నాం.. ఫారిన్ టూర్లలో కాదు. సమ్మక్క-సారలమ్మ ఆలయంపై కేటీఆర్ అసత్య ఆరోపణలు చేశారు. కమిషన్ల గురించి మాట్లాడే హక్కు కేటీఆర్‌కు లేదు. ప్రజలను తప్పుదారి పట్టించే వ్యాఖ్యలు మానుకోవాలి. లేకుంటే అదే ప్రజలు బుద్ధి చెప్తారు' అని సీతక్క వెల్లడించారు.

# వైద్యారోగ్య శాఖలో 18 వేల ఉద్యోగాల భర్తీ

ఆఫీసర్ల ఉద్యోగ ఫలితాలను వెల్లడిస్తామన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో విద్యా, వైద్య, మహిళా సాధికారత, అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు ఎంతో ప్రాధాన్యత ఇస్తున్నమన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా 99 రోజుల కార్యకరణ కార్యక్రమాన్ని సంగారెడ్డి జిల్లా మహిళా, శిశు, దివ్యాంగుల, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నారాయణఖేడ్ మున్సిపాలిటీ పరిధిలోని బాలసదనంలో స్థానిక శాసనసభ్యులు డా. సంజీవరెడ్డి అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి దామోదర్ రాజనర్సింహ మాట్లాడుతూ...రాష్ట్ర ప్రభుత్వం మహిళా, శిశు, వికలాంగులు, వయోవృద్ధుల సంక్షేమానికి కృషి చేస్తున్నామన్నారు. అందులో భాగంగా బాల సదనాలను, అంగన్వాడీలను కాపాడుకునే గురుతర బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదన్నారు. రాష్ట్రంలో అంగన్వాడీల బలోపేతానికి రాష్ట్ర ప్రభుత్వ, సిఎస్ఆర్ నిధులతో అభివృద్ధి చేస్తామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీల ద్వారా గర్భిణీ, బాలింతలకు, 3 నుండి 6 ఏండ్ల పిల్లలకి ఒక పూట సంపూర్ణ భోజనం, ఏడు నెలల నుండి మూడు సంవత్సరాల పిల్లలకు టేక్ హోమ్ రేషన్ అందించడం, మూడు సంవత్సరాల నుండి ఆరు సంవత్సరాల పిల్లలకి పూర్వ ప్రాథమిక విద్య అందించడంతోపాటు పోషకాహారం, ఆరోగ్యం, ప్రీ - స్కూలు, రోగ నిరోధకత, రిఫరల్ సేవలు, ఆరోగ్య పరీక్షలను ఉచితంగా నిర్వహిస్తున్నామన్నారు. గ్రామాలలో అంగన్వాడి టీచర్లు, సూపర్వైజర్లు, ఆశా కార్యకర్తల సేవలను అందిస్తున్నారన్నారు. ఈ సందర్భంగా వీరి సేవలను మంత్రి కొనియాడారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న బాలసదనం బాలికలతో మంత్రి దామోదర్ రాజనర్సింహ ముఖాముఖిగా మాట్లాడారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. బాలసదనంలో తక్షణమే ఆర్ఓ ప్లాంట్ ని ఏర్పాటు చేయాలని మంత్రి ఆదేశించారు. రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మహిళా, శిశు , వికలాంగులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ వారోత్సవాలలో జిల్లాలో చైల్డ్ కేర్ ఇన్స్టిట్యూషన్స్ శుభ్రత, 18 సంవత్సరాల పైబడిన సిసిఐ పిల్లలను గుర్తించడం, ఆరోగ్య శిబిరాలు నిర్వహించుట, అత్యవసర సర్టిఫికెట్లు ఆరోగ్య కార్డుల కోసం ప్రత్యేక శిబిరాలు నిర్వహించడం, సంస్థల నుండి పిల్లలను బయటికి డిశ్చార్ చేసి తిరిగి వారికి పునరావాస కల్పించుట మరియు ఫాలో అప్ పక్రియ, రెసిడెన్షియల్ స్కూల్స్ లో చేర్పు పక్రియ ఇలాంటి అంశాలను జరిగిందని అధికారులు మంత్రికి వివరించారు. కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యులు డా.సంజీవరెడ్డి, ఎంపీ సురేష్ షెట్కర్, మున్సిపల్ చైర్మన్ నగేష్ షెట్కర్, సబ్ కలెక్టర్ ఉమా హారతి, జిల్లా సంక్షేమ అధికారి లలిత కుమారి, మున్సిపల్ కమిషనర్ ప్రశాంత్, సుజాత, ఆశ్రమ నిర్వాహకురాలు విజయ కుమారి, ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ స్కూళ్ల ఫీజుల దోపిడీ

ఇప్పుడే పరిష్కారం కావాలని అన్నారు. తెలంగాణ వచ్చాక ఫీజుల నియంత్రణ కోసం బీఆర్ఎస్ ప్రభుత్వం తిరుపతిరావు కమిషన్ వేసింది. ఆ కమిషన్ అధ్యయనం చేసి రిపోర్టు కూడా ఇచ్చింది. కానీ ఫీజు రీయింబర్స్‌మెంట్ విషయంలో బీఆర్ఎస్ సర్కార్ ఒక్క అడుగు కూడా ముందుకు వేయలేదు. గురుకులాలు ఏర్పాటు చేశామని.. ప్రైవేటు విద్యాసంస్థల దోపిడీని పట్టించుకోబోమంటే కుదరదు. మన రాష్ట్రంలో 64 లక్షల మంది విద్యార్థులు ఉంటే 65 నుంచి 75 శాతం వరకు ప్రైవేటు స్కూళ్లలోనే చదువుతున్నారు. ఈ ప్రభుత్వం కచ్చితంగా కార్పొరేట్ స్కూళ్ల దోపిడీని నియంత్రించాలి. ఇందుకు సంబంధించిన జీవోను తక్షణమే ఇవ్వాలి. గతేడాదితో పోలిస్తే ఒక్క రూపాయి కూడా ఫీజు పెంచకుండా చర్యలు తీసుకోవాలి. ఈ ముఖ్యమంత్రి ప్రైవేట్ స్కూల్ ఓపెనింగ్‌లకు వెళ్తూ ఏం సందేశం ఇస్తున్నట్లు? ప్రైవేట్ విద్యాసంస్థలను దోపిడీని ముఖ్యమంత్రే ప్రోత్సహిస్తున్నట్లా అని కవిత ప్రశ్నించారు.

## హైదరాబాద్ మెట్రో ఫేజ్-2కు ఆమోదం

హైదరాబాద్‌లో మెట్రో రైలు నెట్‌వర్క్‌ను విస్తరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఫేజ్-2లో ఏడు కారిడార్లతో మొత్తం 122.9 కి.మీ మేర విస్తరణకు, రూ. 38,595 కోట్ల అంచనా వ్యయంతో రూపొందించిన సమగ్ర డీపీఆర్‌ను ఇప్పటికే సమర్పించామని సీఎం తెలిపారు. హైదరాబాద్ మెట్రో రైలు ఫేజ్-2 ప్రాజెక్ట్ ను భారత ప్రభుత్వం ? తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాల జాయింట్ వెంచర్ గా చేపట్టేందుకు త్వరగా ఆమోదం తెలపాలని కేంద్ర మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్ నగర భవిష్యత్ అవసరాల దృష్ట్యా ఆర్జీఐ ఎయిర్‌పోర్ట్ ,భారత్ ఫ్యూచర్ సిటీ కారిడార్‌ను మెట్రో ఫేజ్-3గా చేపట్టాలని కేంద్ర మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. మెట్రో ఫేజ్-ఎఎఎ కిసంబంధించిన డీపీఆర్ ను ఇప్పటికే సమర్పించామని కేంద్ర మంత్రికి సీఎం తెలిపారు. సమావేశంలో కేంద్ర గృహనిర్మాణ, పట్టణ వ్యవహారాల శాఖ కార్యదర్శి కె.శ్రీనివాస్, ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి బి.అజిత్ రెడ్డి, హెచ్ఎంఆర్ఎల్ ఎండీ సర్ఫరాజ్ అహ్మద్, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు (పట్టణ రవాణా) ఎన్.వి.ఎస్.రెడ్డి, ఢిల్లీ తెలంగాణ భవన్ ప్రత్యేకాధికారి సంజయ్ కుమార్, కేంద్ర ప్రభుత్వ పథకాల సమన్వయ కార్యదర్శి అద్వైత్ కుమార్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోళ్లపై బిఆర్ఎస్ విష ప్రచారం




ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ వ్యాప్తంగా ధాన్యం కొనుగోలు అంశంపై ప్రతిపక్షమైన బీఆర్ఎస్ పార్టీ గోబెల్స్ ప్రచారం చేస్తూ, రైతులను అయోమయానికి గురిచేయడానికి ప్రయత్నిస్తోందన్నారు. తమ ప్రభుత్వం రికార్డు స్థాయిలో ధాన్యాన్ని సేకరిస్తోందని, రైతుల సంక్షేమానికి కట్టుబడి ఉందన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ మాట్లాడుతూ.. 'మా ప్రభుత్వం రికార్డు స్థాయిలో ధాన్యం కొనుగోలు చేస్తోంది. ఈ రబీలో రాష్ట్రవ్యాప్తంగా 65 లక్షల ఎకరాల్లో వరి సాగు జరిగింది. దాదాపు 141 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వస్తుందని అంచనా వేస్తున్నాం. ఇందులో భాగంగా 95 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయాలనేది ప్రభుత్వ లక్ష్యం. రాష్ట్రవ్యాప్తంగా 8,575 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశాం. ఈ కేంద్రాల ద్వారా ఇప్పటివరకు 17.28 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని ప్రభుత్వం సేకరించింది. టార్పాలిన్లు, గన్నీ బ్యాగులు అందుబాటులో లేవని తప్పుడు ప్రచారం చేస్తున్నారు. ప్రస్తుతం 2.63 లక్షల టార్పాలిన్లు అందుబాటులో ఉన్నాయి. ప్రస్తుతం అకాల వర్షాలు, తీవ్రమైన ఎండల (హీట్ వేవ్) నుంచి ధాన్యాన్ని, రైతులను రక్షించేందుకు ప్రభుత్వం ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. రైతులు ఎవరూ ఆందోళన చెందవద్దు, ప్రతి గింజనూ ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది' అని మంత్రి ఉత్తమ్ అన్నారు.

తడిసిన ధాన్యాన్ని ఏం చేయాలి అనేది కూడా అధికారులకు సూచనలు చేశామని అన్నారు. ప్రతి కొనుగోలు సెంటర్లలో రైతులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామని.. ధాన్యం కొనుగోలుకు సంబంధించి సివిల్ సప్లై భవన్ లో కంట్రోల్ సెంటర్ ఏర్పాటు చేశామని అన్నారు. ప్రతి రోజు వెదర్ అలర్ట్ అన్ని కొనుగోలు సెంటర్లకు అందిస్తున్నామని.. తడిసిన ధాన్యాన్ని కూడా ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని అన్నారు.కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాతనే రాష్ట్రంలో ఎక్కువ కొనుగోలు సెంటర్ల ను ఏర్పాటు చేశామని... బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు కంటే కాంగ్రెస్ హయంలో ఎక్కువ మంది రైతుల నుండి ధాన్యం కొనుగోలు చేస్తున్నామని అన్నారు. ఏ రైతుకు ఇబ్బంది వచ్చిన కంట్రోల్ సెంటర్ కు పిర్యాదు చేయొచ్చని అన్నారు. కేటీఆర్ ధాన్యం కొనుగోలు విషయంలో అవగాహన రహితంగా మాట్లాడుతున్నారని.. బీఆర్ఎస్ కు ఇప్పటికే ప్రజలు బొంద పెట్టారని మంత్రి ఉత్తమ్ అన్నారు.

# 9న బెంగాల్ కేబినేట్ ప్రమాణం

ముఖ్యమంత్రిగా ఎవరు బాధ్యతలు చేపట్టనున్నారనే అంశంపై పలువురి పేర్లు తెరపైకి వచ్చాయి. వారిలో ఒకరిని ఎంపిక చేసేందుకు ఆ పార్టీ అగ్ర నాయకత్వం రాష్ట్రానికి చెందిన కీలక నేతలతో వరుసగా చర్చలు జరుపుతోంది. దీనిపై కసరత్తు జరుగుతుండగానే 9న ప్రమాణ స్వీకార ఏర్పాట్లు సాగుతున్నారు. బెంగాల్ నేత ఎంపికకు పరిశీలకుడిగా కేంద్రహోంమంత్రి అమిత్ షా రానున్నారు. అందుకే మే 9వ తేదీ శనివారం ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకార కార్యక్రమం జరుగుతుందని ఆ రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు సమిక్ భట్టాచార్య బుధవారం కోల్‌కతాలో ప్రకటించారు. ఉదయం10 గంటలకు మహానగరంలోని ప్రతిష్టాత్మక బ్రిగేడ్ పరేడ్ గ్రౌండ్స్‌లో ఈ కార్యక్రమం జరుగుతుందని వివరించారు. గురువారం సాయంత్రం కోల్‌కతాలో శాసనసభా పక్ష సమావేశం జరుగుతుందని సమిక్ భట్టాచార్య తెలిపారు. ఈ సమావేశంలో శాసనసభా పక్ష నేతను పార్టీ ఎమ్మెల్యేలు అంతా కలిసి ఎన్నుకుంటారని చెప్పారు. ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ప్రధాని నరేంద్ర మోదీ, పలువురు కేంద్రం మంత్రులు, బీజేపీ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు, ఎన్డీయే నాయకులు హాజరవుతారని అంచనా వేస్తున్నారు. కార్యక్రమానికి పార్టీ సీనియర్ నేతలతోపాటు కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరవుతారని పార్టీ నేతలు చెబుతున్నారు. పశ్చిమ బెంగాల్‌లో కొత్తగా కొలువుదీరనున్న మంత్రి వర్గంలో దాదాపు 24 మంది మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేసే అవకాశాలు ఉన్నాయని రాష్ట్ర నాయకత్వం చెబుతుంది. మరోవైపు ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమం ఏర్పాట్లపై ప్రభుత్వ ఉన్నతాధికారులు ఇప్పటికే దృష్టి కేంద్రీకరించారు.

# సంపాదకీయం

## మమతా బెనర్జీ అహంకారం !

ప్రజాస్వామ్యంలో నిరంకుశంగా ఉంటామంటే కుదరదు. ప్రజలు ఎన్నుకుంటే నేతలు..లేదంటే అంతే సంగతులు. భారత ప్రజాస్వామ్యంలో ఎవరైనా రాజ్యాంగ బద్దంగా ఉండాల్సిందే. కాదూకూడదంటే... కుదరదు. ఇటీవల ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు ముగిసి..ఫలితాలు కూడా వచ్చేశాయి, బెంగాల్లో బిజెపి అధికారం చేపట్టబోతోంది. తమిళనాడులో నటుడు విజయ్ స్థాపించిన టివికె పార్టీ అధికారం దక్కించు కుంది. ఇంతవరకు ఇవే పెద్ద మార్పులు. కేరళలో ఎల్‌డిఎఫ్ స్థానంలో యూడిఎఫ్ అధికారం కైవసం చేసుకుంది. అసోం, పాండిచ్చేరిల్లో పాత ప్రభుత్వాలే కొత్తగా కొలువుదీర బోతున్నాయి. ఈ క్రమంలో బెంగాల్లో గత పదేహేనేళ్ల మమతా బెనర్జీ పాలనలో అనేక అరాచకాలను చూశాం. తానూ బంగ్లాదేశ్‌లో లాగా ఓ దేశానికి రాణిని అని భ్రమిశారు. అడ్డూ అదుపులేకుండా ఆరాచకాలకు తెలేపారు. చొరబాటుదార్లకు గేట్లు తెరిచారు. ఆధార్ కార్డులు, రేషన్ కార్డులు ఇచ్చి వారిని పర్మినెంట్‌గా ఓటర్లను చేశారు. కానీ సర్ ప్రక్రియతో ఆమె ఆటలు సాగలేదు. అలాగే ఆమె తీరుతో ప్రజల్లో గూడుకట్టుకున్న ఆగ్రహం కట్టలు తెంచుకుంది. ఓట్ల రూపంలో తమ తీర్పును తెలిపారు. 95 శాతం మంది, అందులో మహిళల క్యూలు కట్టి మమతను ఓడించారు. ప్రజల తీర్పును గౌరవించాల్సిన మమతా బెనర్జీ తాను ఓడిపోలేదని, రాజీనామా చేయలనని, బిజెపి వందసీట్లు చోరీ చేసిందని దగుల్బాజీ మాటలు మాట్లాడారు. అసోం, బెంగాల్లో ఓట్ చోరీ జరిగిందని రాహుల్ కూడ వంతపాడారు. మరి తమిళనాడు, కేరళలో ఓట్ చోరీ ఎదుకు జరగలేదో రాహుల్ చెప్పాలి. రాహుల్ ఓట్ చోరీ పేరుతో ఇంకా నాటకాలు ఆడితే ప్రజలు క్షమించరని గుర్తించాలి. విపక్షనేత కూడా మతిభ్రమించి మాట్లాడడం అలవాటు చేసుకున్నారు. మమత బెనర్జీ తాను ఇండియాలో ఉన్న వెస్ట్ బెంగాల్ ముఖ్యమంత్రిగా పనిచేశానని అనుకోవడం లేదు. బంగ్లాదేశ్‌లాగా తనది కూడా స్వతంత్ర రాజ్యం అనుకుంటున్నారు. అందుకే రాజ్యంగం విలువ తెలియకుండా మాట్లాడుతున్నారు .ఆ రాజ్యంగమే ఆమెను 15 ఏళ్లపాటు సిఎంగా మోసిందని గుర్తించడం లేదు. ఓటమితో మమతలో అసహనం పెరిగింది. ఏం మాట్లాడాలో తెలియడం లేదు. రాహుల్ ఓట్‌చోరీని సీట్ల చోరీతో పోల్చి మాట్లాడారు. పశ్చిమబెంగాల్ ఎన్నికల్లో బీజేపీ కుట్రలతోనే గెలిచిందని మమతా బెనర్జీ అంటున్నారు. బీజేపీకి ఈసీ ఏజెంట్‌గా మారిందని ఆక్షేపణ తెలిపారు. ఈ ఎన్నికలో ప్రధాన విలన్ ఎన్నికల సంఘమేనని విమర్శలు గుప్పించారు. 100పైగా సీట్లు లూటీ చేశారని, తాను ఎన్నికల్లో ఓడిపోలేదని చెప్పారు. అందువల్ల తాను రాజీనామా చేసే ప్రసక్తి కూడా లేదన్నారు. రాజ్‌భవన్‌కు వెళ్లనని, రాజీనామా చేయమని తనను ఎవరూ ఒత్తిడి చేయలేరని స్పష్టం చేశారు. పశ్చిమబెంగాల్ ఎన్నికల ఫలితాల అనంతరం తొలిసారి మీడియా సమావేశంలో మంగళవారం నాడు మమతాబెనర్జీ మాట్లాడుతూ..రాజ్యాంగ వ్యతిరేక వ్యాఖ్యలు చేశారు. రాజీనామా చేయకుంటే బర్తరఫ్ చేస్తారని అసోం ముఖ్యమంత్రి హిమంతబిశ్వ శర్మ గట్టిగానే హెచ్చరించారు. 15 ఏళ్లపాటు ఇవిఎంలతోనే మమత గెలిచారు. ఇప్పుడేమో ..ఈ ఎన్నికల్లో విలన్‌గా ప్రధాన ఎన్నికల కమిషనర్ వ్యవహరించారు. బెంగాల్‌లో ఈవీఎంలను లూటీచేశారని ఆరోపించడం చూస్తే మతి భ్రమించిందనే అనుకోవాలి. ఉద్దేశ్య పూర్వకంగానే ఒక ప్లాన్ ప్రకారం తనను ఓడించారని, ఎన్నికల కమిషన్‌ను దుర్వినియోగపరిచి బీజేపీ విజయం సాధించిందని, తన జీవితంలో ఎప్పుడూ ఇలాంటి ఎన్నికలు చూడలేదని కూడా చెప్పుకొచ్చారు. కౌంటింగ్ సెంటర్లలో టీఎంసీ కార్యకర్తలను కొట్టారని, తనను 'సీఆర్‌పీఎఫ్ గూండాలు' పొత్తికడుపులో తన్ని కౌంటింగ్ సెంటర్ నుంచి గెంటేశారని తీవ్రారోపణలు చేశారు. ఎస్ఐఆర్ నుంచి 90 లక్షల ఓట్లను తొలగించా రనీ, కోర్టుకు వెళ్లడంతో 32 లక్షల ఓట్లు చేర్చారని, టీఎంసీని ఓడించేందుకు అన్నిరకాలుగా ఎత్తుగడలు పన్ని 100 సీట్ల వరకూ బీజేపీ లూటీ చేసిందని విమర్శించారు. నిజానికి గతంలో మమతా బెనర్జీ పకడ్బందీగా ఇవన్నీ చేశారు. మమతను సుప్రీం కూడా చీవాట్లు పెట్టింది. అయినా ఆమెలో మార్పు రాలేదు.

# ధాన్యం కొనుగోలు పైన అత్యవసర సమావేశం

**తడిసిన ధాన్యం మిల్లులకి పోవాలి**

**అదనపు ట్రక్ లను పెట్టండి**

**నర్మేట్ట, తరిగొప్పుల మండలాల రైతుల కోసం**

**మొక్కజొన్న కేంద్రం ఏర్పాటు చేయండి**

**జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**



నర్మెట్ట, మే06(విజన్ ఆంధ్ర):అకాల వర్షం వల్ల తడిసిన ధాన్య త్వరగా కొనుగోలు చేయడం జరుగుతుందని రైతులు ఆందోళన కు గురి కావద్దని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తెలిపారు.అదనపు కలెక్టర్ బెన్ షాలోం తో కలిసి సివిల్ సప్లై, వ్యవసాయ, కో ఆపరేటివ్, రవాణా, మార్కెటింగ్, డి ఆర్ డి ఎ, మార్క్ ఫెడ్ తదితర శాఖల అధికారులతో గురువారం మినీ కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ధాన్యం కొనుగోలు పైన అత్యవసర సమావేశాన్ని ఏర్పాటు చేసారు.ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ బుధవారం ఉదయం కురిసిన అకాల వర్షం వల్ల తడిసిన ధాన్యన్ని వెంటనే కొనుగోలు చేసి రవాణా లో ఎలాంటి ఆలస్యం లేకుండా మిల్లింగ్ కి పంపించాలని అధికారులను ఆదేశించారు.

ఇప్పటికే ప్రతీ కేంద్రానికి ఒక ట్రక్ ని కేటాయించడం జరిగిందని ఇంకా అదనంగా కూడా అవసరమైన కేంద్రాలకు ట్రక్ లను పంపించి ట్యాగ్ చేసిన మిల్లులకు కొనుగోలు అయిన ధాన్యన్ని తరలించాలన్నారు. దాన్యం దిగుమతిలో మిల్లర్ లు ఇబ్బందులకు గురి చేయకుండా అధికారులు కూడా ప్రతీ మిల్ ని పర్యవేక్షణ చేయాలన్నారు.అకాల వర్షాల నేపథ్యంలో ప్రతీ కేంద్రంలో అదనపు టార్పాలిన్ లని సిద్ధంగా పెట్టుకోవాలన్నారు.ఏ ఈ ఓ లు ప్రతీ కేంద్రాన్ని విజిట్ చేస్తు, ధాన్యం కొనుగోలు ప్రక్రియ సాఫిగా సాగేలా ప్రతీ రోజూ కేంద్రం లో అందుబాటులో ఉండాలన్నారు.నర్మెట్ట, తరిగొప్పుల మండలాల రైతులకు ఉపయోగ పడేలా అనువైన ప్రదేశంలో గురువారం ఒక మొక్కజొన్న కేంద్రాన్ని ఏర్పాటు చేసి ఆ వెంటనే ప్రారంభించాలన్నారు.

కొనుగోలు చేసిన మక్కలను నిర్దేశించిన గోదాంలలో భద్రపరచాలన్నారు.ఈ సమావేశంలో డి సి ఓ, ఇంచార్జ్ డి ఆర్ డి ఏ, సివిల్ సప్లై డి ఎం,మార్కెటింగ్,ఇంచార్జ్ మార్క్ ఫెడ్ అధికారి,రవాణా తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# టోకెన్ పద్ధతి ని ఖచ్చితం గా పాటించాలి

**అకాల వర్షాల నేపథ్యంలో.. కేంద్ర నిర్వాహకులు,రై తులు అప్రమత్తం గా ఉండాలి**

**జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**



నర్మెట్ట, మే06(విజన్ ఆంధ్ర):ధాన్యం కొనుగోలు ప్రక్రియ లో ఆలస్యం జరగకుండా టోకెన్ పద్ధతి ని పక్కాగా అమలు చేస్తూ ధాన్యం కొనుగోలు ప్రక్రియ సాఫిగా జరిగేలా చూడాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అన్నారు.బుధవారం నర్మేట్ట మండలం బొమ్మకూరు గ్రామం లో ఏర్పాటు చేసిన ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆకస్మికం గా సందర్శించి పరిశీలించారు. ఈ సందర్బంగా కలెక్టర్ కేంద్ర నిర్వాహకులకు, రైతులకు పలు సూచనలు ఇచ్చారు.టోకెన్ పద్ధతి ని అమలు చేస్తే ఎలాంటి ఇబ్బందులు రావని, కాంట కరెక్ట్ గా చేసి వెంట వెంటనే కొనుగోలు అయిన ధాన్యాన్ని మిల్లు లకు తరలించాలన్నారు.లారీ లు సమయానికి రాకపోతే తక్షణమే సమాచారం అందించాలన్నారు.కొనుగోలు అయిన ధాన్యాన్ని మిల్లు లకు తరలించని వెహికిల్ యాజమాన్యం పైన తప్పకుండ చర్యలు ఉంటాయన్నారు.కేంద్ర నిర్వాహకులు కొనుగోలు కి సంబందించిన అన్నీ రిజిస్టర్ లను పక్కాగా నిర్వహించాలని సరిపడా గన్ని బ్యాగ్ లను అందుబాటులో పెట్టుకోవాలన్నారు.ఓ పి ఎమ్ ఎస్ లో కూడా త్వరగా కొనుగోలు అయిన ధాన్యం వివరాలను అప్లోడ్ చేయాలన్నారు.అనంతరం రైతులతో మాట్లాడి కొనుగోలు ప్రక్రియ పైన వారి అభిప్రాయాలను కలెక్టర్ తెలుసుకున్నారు.అకాల వర్షాల నేపథ్యంలో ధాన్యం తడవకుండా టార్పాలిన్ లను కప్పి పెట్టుకోవాలని కలెక్టర్ వారికి సూచించారు.

# యూపిలో దారుణ ఘటన బాఉడిపై అత్యాచారం హత్య

**దుండగుడిని కాల్చి చంపిన పోలీసులు**

లక్నో,మే6 ఓ కామాంధుడిని ఉత్తర్ ప్రదేశ్ పోలీసులు కాల్చి చంపేశారు. ఏడేళ్ల బాలుడిపై హత్యాచారం కేసులో ఎన్‌కౌంటర్ చేశారు. పక్కా సమాచారంతో నిందితుడిని పట్టుకునేందుకు వెళ్లగా పోలీసులపై దుండగుడు కాల్పులకు తెగపడ్డాడు. ఆత్మరక్షణ కోసం పోలీసులు ఎదురుకాల్పులు జరపగా కామాంధుడు హతమయ్యాడు. ఈ ఘటన స్థానికంగా తీవ్ర సంచలనం రేపుతోంది. మంగళవారం నాడు హర్దోయ్ జిల్లా మతియమౌలోని మొక్కజొన్న పొలంలో ఏడేళ్ల బాలుడి మృతదేహం లభ్యమైంది. చిన్నారిని అపహరించిన మెహనూర్ (32) అత్యాచారం చేశాడు. అనంతరం హత్య చేసి మృతదేహాన్ని అక్కడే పడేశాడు. ఈ నేరాన్ని లైంగిక దాడిగా కాకుండా డబ్బుల కోసం చేసిన కిడ్నాప్‌గా చిత్రీకరించేందుకు నిందితుడు ప్రయత్నించాడు. ఈ మేరకు దొంగిలించిన సిమ్ కార్డు సహాయంతో బాధిత కుటుంబానికి ఫోన్ చేసి డబ్బులు డిమాండ్ చేశాడు. అయితే, వారి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మేరకు మెహనూర్‌పై రూ.50 వేల రివార్డును పోలీసులు ప్రకటించారు. అయితే, హర్దోయ్ జిల్లా మల్లావన్ ప్రాంతంలో నిందితుడు మెహనూర్ ఉన్నట్లు పోలీసులకు పక్కా సమాచారం అందింది. అతన్ని పట్టుకునేందుకు స్థానిక పోలీసులు, స్పెషల్ ఆపరేషన్స్ గ్రూప్ సంయుక్త బృందాలు రంగంలోకి దిగాయి. నిందితుడు ఉన్న ప్రాంతానికి చేరుకుని అదుపులోకి తీసుకునే ప్రయత్నం చేశాయి. ఈ సందర్భంగా మెహనూర్ ఏకంగా పోలీసులపైకే కాల్పులకు తెగపడ్డాడు. కామాంధుడి దాడిలో సీనియర్ ఎస్ఓజీ అధికారి రాజేశ్ కుమార్ తీవ్రంగా గాయపడ్డారు. ఆత్మరక్షణ కోసం పోలీసులు కూడా ఎదురుకాల్పులు జరపగా.. మెహనూర్ ప్రాణాలు కోల్పోయినట్లు పోలీస్ సూపరింటెండెంట్ అశోక్ కుమార్ తెలిపారు.

# పీఎం నరేంద్ర మోడీ జానగ్రహ సభ ను విజయవంతం చేయండి :ఎంపీ గోడం నగేష్.



భూపాలపల్లి ల్లా మే 06 ( విజన్ ఆంధ్ర ) భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు ఏడు నూతుల నిషిధర్ రెడ్డి అధ్యక్షతన విలేకరుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సమావేశానికి అదిలాబాద్ ఎంపీ గోడం నగేష్ ,రాష్ట్ర అధికార ప్రతినిధి వన్నాల వెంకటరమణ ,రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు చందుపట్ల కీర్తి రెడ్డి హాజరయ్యారు.అనంతరం వారు మాట్లాడుతూ,మే 10న హైదరాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో నిర్వహించబడే జనాగ్రహ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సభకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ హాజరుకానున్న నేపథ్యంలో తెలంగాణ వ్యాప్తంగా పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొనాలని కోరారు.ఇటీవల జరిగిన ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ మూడు రాష్ట్రాల్లో విజయం సాధించిందని, ఇది దేశవ్యాప్తంగా ప్రజలు బీజేపీ పార్టీ పై ఉంచిన నమ్మకానికి నిదర్శనమని తెలిపారు. అలాగే పశ్చిమ బెంగాల్, అస్సాం, పాండిచ్చేరి రాష్ట్రాల్లో మొన్న వెలువడిన ఫలితాల్లో కూడా ఘన విజయం సాధించామని, అదే ఉత్సాహంతో తెలంగాణలో కూడా త్వరలో అధికారంలోకి వస్తామని ధీమా వ్యక్తం చేశారు.మూడవసారి ప్రధానమంత్రిగా ఎన్నికైన తర్వాత తొలిసారిగా హైదరాబాద్‌కు విచ్చేస్తున్నారని, తెలంగాణ అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున చర్యలు తీసుకుంటుందని తెలిపారు. తెలంగాణలో అధికారంలో లేకపోయినా రాష్ట్రానికి సుమారు 7 వేల కోట్ల రూపాయల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయడానికి ప్రధానమంత్రి వస్తున్నారని చెప్పారు.మహిళా రిజర్వేషన్ బిల్లును కాంగ్రెస్ పార్టీ మరియు దాని మిత్రపక్షాలు అడ్డుకోవడం సిగ్గుచేటని, దేశంలోని మహిళలు కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెబుతారని విమర్శించారు. తెలంగాణ రైల్వేలకు 95 వేల కోట్ల నిధులు, జాతీయ రహదారులకు వేల కోట్ల రూపాయలు కేటాయించినప్పటికీ, కేంద్రం నిధులు ఇవ్వడం లేదని రాష్ట్ర ప్రభుత్వం తప్పుడు ప్రచారం చేస్తోందని అన్నారు.గతంలో అధికారంలో ఉన్న ప్రభుత్వం కూడా ఇదే విధంగా కేంద్రంపై తప్పుడు ఆరోపణలు చేసి, చివరికి ప్రజల విశ్వాసం కోల్పోయిందని విమర్శించారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై మహిళల ఆవేదన పెరుగుతోందని, ఇది ప్రభుత్వానికి ప్రమాదకరమని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి వరంగల్ జిల్లా మాజీ అధ్యక్షులు అశోక్ రెడ్డి, మాజీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వెన్నెంపల్లి పాపన్న, జన్నే మొగిలి, రాష్ట్ర నాయకులు రాయరాకుల మొగిలి, ఆరో వార్డు కౌన్సిలర్ ఎరుకల రేణుక గణపతి,జిల్లా ప్రధాన కార్యదర్శులు దొంగల రాజేందర్, పెండ్యాల రాజు, తాడికొండ రవి కిరణ్, జిల్లా ఉపాధ్యక్షులు సామల మధుసూదన్ రెడ్డి, వెశాల సత్యవతి,ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దుప్పటి భద్రయ్య, అర్బన్ అధ్యక్షులు గీస సంపత్,మీడియా ఇంచార్జ్ ఊరటి మునెందర్, కార్యాలయ కార్యదర్శి వట్టెం తిరుపతి, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు సయ్యద్ గాలిఫ్,రూరల్ అధ్యక్షుడు పులి గుజ్జుల రాజు, శాయంపేట మండల అధ్యక్షులు రామకృష్ణ, సీనియర్ నాయకులు శ్రీనివాస్, కొమరన్న, సోషల్ మీడియా కన్వీనర్ రాకేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పజల కష్టాలు చూసి స్పందించిన సర్పంచ్ సునీత మహేష్



జూలూరుపాడు మే 7 (విజన్ ఆంధ్ర) జూలూరుపాడు మండలం బేతాళ పాడు గ్రామపంచాయతీ చీపురు గూడెం ప్రజలు ఎన్నో ఏళ్లు గా మంచినీటి సమస్యను ఎదుర్కొంటున్నారు నిత్యం వ్యవసాయ కూలీలుగా పని చేసే చీపురుగూడెం ప్రజలు చేతి పంపుల పై ఆధారపడి మంచినీటి సమస్యను ఎదుర్కొంటున్న వారి సమస్యలను గ్రామ ప్రజలు బేతాళ పాడు సర్పంచ్ గుగులోతు సునీత దృష్టి కి తీసుక వెళ్లారు విషయం తెలుసుకొని స్పందించి సంబంధిత అధికారులకు సమాచారం అందించారు. స్పందించిన అధికారులు బోరుబావి ద్వారా చీపురుగూడెం ప్రజలకు శాశ్వత మంచినీటి పరిష్కారానికి దోహద పడ్డారు. ప్రజలు సర్పంచ్ సునీత చేసిన మంచి కి ఆనంద భరితులైన ప్రజలు సర్పంచ్ సునీత మహేష్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో గ్రామ పంచాయతీ కార్యదర్శి కార్తిక్ వార్డు సభ్యులు బీ ఉమేష్ డీ రామచందర్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# అన్నపురెడ్డిపల్లిలో ఘనంగా కుంభాభిషేకం

**ఆనందగిరి గుట్టలపై అయ్యప్ప స్వామి ప్రతిష్ఠ వైభవం**



కొత్తగూడెం బ్యూరో మే 07( విజన్ ఆంధ్ర)భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అన్నపురెడ్డిపల్లి మండలం అన్నపురెడ్డి గ్రామంలో శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో మహా కుంభాభిషేక మహోత్సవం భక్తిశ్రద్ధల నడుమ వైభవంగా నిర్వహించబడింది. త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన్న జీయర్ స్వామి ఆధ్వర్యంలో వేద మంత్రోచ్చారణల మధ్య ఆగమ శాస్త్రానుసారంగా కార్యక్రమాలు కొనసాగాయి.ఈ మహోత్సవానికి రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సతీ సమేతంగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయనతో పాటు అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, జిల్లా కలెక్టర్ అంకిత్ పాల్గొన్నారు. కలశాభిషేకం, అర్చనలు, విశేష పూజల్లో మంత్రి పాల్గొని స్వామివారి ఆశీర్వాదాలు పొందారు.మహోత్సవంలో అగ్ని ప్రతిష్ఠతో ప్రారంభమైన యజ్ఞాలు, పుణ్యాహవాచనం, వాస్తు శాంతి, మహాసంకల్పం, హోమాలు నిర్వహించగా, అనంతరం కలశ స్థాపన చేసి పవిత్ర తీర్థ జలాలతో ఆలయ గోపురం, ధ్వజస్తంభం, గర్భగుడికి కుంభాభిషేకం నిర్వహించారు. పంచామృతాభిషేకం, స్నపన తిరుమంజనం, అష్టోత్తర శతనామ పూజలు ఘనంగా జరిగాయి. అనంతరం మహామంగళహారతి, అన్నదానం కార్యక్రమాలు నిర్వహించగా భక్తులు భారీగా తరలివచ్చారు.తదనంతరం మంత్రి చంద్రుగొండ మండలం మద్దుకూరు గుంపెనలోని ఆనందగిరి గుట్టలపై నిర్మితమైన శ్రీ ధర్మశాస్త్రా అయ్యప్ప స్వామి దేవస్థానంలో జరిగిన ప్రతిష్ఠా మహోత్సవానికి హాజరయ్యారు. మే 1 నుంచి 6 వరకు నిర్వహించిన ఈ మహోత్సవంలో అగ్ని ప్రతిష్ఠ, యజ్ఞాలు, హోమాలు, కలశ స్థాపన, ప్రతిష్ఠా కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సతీ సమేతంగా పాల్గొని స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నప్రసాదాన్ని స్వీకరించారు. ఆలయ ప్రాంగణం "స్వామియే శరణం అయ్యప్ప" నినాదాలతో మార్మోగింది.మహోత్సవాల సందర్భంగా జిల్లా యంత్రాంగం, పోలీసు శాఖ పటిష్ఠ భద్రతా ఏర్పాట్లు చేపట్టి, భక్తులకు తాగునీరు, వైద్య సేవలు, రవాణా, పార్కింగ్ వంటి సదుపాయాలను సమకూర్చాయి.ఈ కార్యక్రమాలలో ప్రజాప్రతినిధులు, అధికారులు, ఆలయ ట్రస్టు సభ్యులు, గ్రామ ప్రజలు, భక్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## ఉత్తరాంధ్ర ప్రజల చిరకాల స్వప్నం నెరవేరింది

**రైల్వే జోన్ ఏర్పాటు అంశంపై బిజెపి చీఫ్ మాధవ్**

విశాఖపట్నం,మే6: ఉత్తరాంధ్ర ప్రజల చిరకాల స్వప్నం నెరవేరిందని, ఈ ఘనత ప్రధాని నరేంద్ర మోదీకి, కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్‌కు దక్కుతుందని ఏపీ బీజేపీ చీఫ్ మాధవ్ అన్నారు. విశాఖపట్నం కేంద్రంగా రైల్వే జోన్ ఏర్పాటు అంశంపై ఆయన స్పందించారు. విశాఖపట్నంలో ఏర్పాటు చేసిన మీడియా కార్యక్రమంలో ఏపీ బీజేపీ చీఫ్ మాధవ్ మాట్లాడారు. ఈ రైల్వే జోన్ సాధన కోసం బీజేపీ ఎన్నో పోరాటాలు చేసిందని, విభజన చట్టంలో ఈ అంశంపై స్పష్టత లేనప్పటికీ కేంద్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందించిందని ఆయన వెల్లడించారు. ఈ సందర్భంగా మాధవ్ మాట్లాడుతూ.. 'రాష్ట్ర విభజన చట్టంలో ప్రత్యేక రైల్వే జోన్ ఇవ్వాలని స్పష్టంగా పేర్కొనలేదు

# ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ 11వ తరగతిలో ప్రవేశాలు.



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి మే 6,( విజన్ ఆంధ్ర)మహబూబాబాద్‌జిల్లాలోని ఐదు ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ నందు, 11వ తరగతి కేవలం ఇంగ్లీష్ మీడియం ప్రవేశాల కొరకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రాంతీయ సమన్వయకర్త రత్నకుమారి నేడు ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల విద్యార్థులు ఈ నెల6వ తేదీ నుండి 15 తేదీ వరకు మహబూబాబాద్ ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ నోడల్ కేంద్రమైనటువంటి ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ సిరోలు నందు లేదా సమీపంలో ఉన్న ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ నందు దరఖాస్తుల కొరకు సంప్రదించగలరన్నారు.వీ్రాజ, దీఅ్రాజ & జజుజ గ్రూపుల కొరకు సీరోలు ,కురవి ,గూడూరు బయ్యారం ,ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ నందు సంప్రదించగలరు. అదేవిధంగా వీ్రాజ ,దీఅ్రాజ,జజుజ & ఎజుజ,+వశీస్త్రతీఖుజూష్ట్రం గ్రూపుల కరకు కొత్తగూడ స్కూల్ నందు సంప్రదించగలరన్నారు.విద్యార్థుల మార్కులు ప్రతిభా ఆధారంగా సీబీఎస్ఈ నందు చదివిన పదవ తరగతి విద్యార్థులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వబడును.తర్వాత స్టేట్ బోర్డులో చదివిన పదవ తరగతి విద్యార్థులకు అవకాశం ఇవ్వబడును. గమనించగలరూ. విద్యార్థిని విద్యార్థులు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరని అధికారి తెలిపారు.

# దేశంలో అతి పెద్ద పార్టీ గా అవతరించిన బీ జే పీ

**మహిళ బిల్లును వ్యతిరేకించిన పార్టీలకు బుద్ధి చెప్పిన మహిళమూర్తులు**

**కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు చిలుకూరు రమేష్**



జూలూరుపాడు మే 7 (విజన్ ఆంధ్ర) జూలూరుపాడు లో బిజెపి మండల కమిటీ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు .ఈ సమావేశంలో బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు చిలుకూరి రమేష్ మాట్లాడుతూ మొన్న జరిగిన ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల లో మూడు రాష్ట్రాల్లో విజయం సాధించిన బి జె పి పార్టీ దేశంలో ఎన్డీఏ మిత్ర పక్షాల తో కలిసి మొత్తం 21 రాష్ట్రాల్లో బీజేపీ అధికారం లో ఉన్నది . మమతా బెనర్జీ ఒక మహిళ గా ఉండి పార్లమెంట్లో మహిళా బిల్లును వ్యతిరేకించిన ఆ పార్టీకి మహిళలు అసెంబ్లీ ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పారు , మహిళా బిల్లును వ్యతిరేకించిన డీఎంకే పార్టీ స్టాలిన్ కు కాంగ్రెస్ పార్టీకి ప్రజలు గుణపాఠం చెప్పినారు, తెలంగాణ ప్రభుత్వం రైతుల పండించిన ధాన్యాన్ని మొక్కజొన్నలు సరైన కొనుగోలు చేయకపోవడం తో రైతులు ప్రయివేట్ మార్కెట్లో తక్కువ ధరకు దళారులకు అమ్ముకుంటున్నారు, కొనుగోలు కేంద్రాలు ఎక్కువగా ఏర్పాటుచేసి కొనుగోలు చేయాలి, కేంద్ర ప్రభుత్వం మొక్క జొన్నకు మద్దతు ధర 2400 రూపాయలకు రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేయాలి , అకాల వర్షాలకు రైతులు తీవ్రంగా నష్టపోయారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం రైతులు పండించిన ధాన్యం మొక్కజొన్నలు ప్రతి గింజ కొనుగోలు చేయాలి అని కోరారు.తెలంగాణలో బిజెపి అధికారం కోసం మే 10 వ తేదీ సాయంత్రం మూడు గంటలకు సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్లో బహిరంగ సభజరుగుతున్నది ఈ సభకు మన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ హాజరవుతున్నారు. బిజెపి కార్యకర్తలు మరియు ప్రజలు స్వచ్ఛందంగా సభకు హాజరు కావాలని బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు చిలుకూరి రమేష్‌పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు బిజెపి జిల్లా నాయకులు నున్న రమేష్, బిజెపి మండల అధ్యక్షులు భూక్య రమేష్,సిరిపురపు ప్రసాద్, తెల్లం నరసింహారావు, బిజెపి మండల ప్రధాన కార్యదర్శి నిమ్మటూరి రామారావు, బయ్యవరపు వెంకటేశ్వరరావు, భుక్య రవి, భూక్య చరణ్, సిరిపురపు గోపాలరావు పుల్లారావు, కిరణ్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# రైతులు డిమాండ్ ఉన్న పంటలను సాగు చేయాలి

### ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి సారించాలి
### జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్ పిలుపు



ఉమ్మడి నల్లగొండ జిల్లా బ్యూరో, మే6,(విజన్ ఆంధ్ర)ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈనెల 4 నుండి నిర్వహిస్తున్న రైతు వారోత్సవంలో భాగంగా రైతులకు వివిధ అంశాలపై అవగాహన కల్పించే క్రమంలో మూడవ రోజైన బుధవారం నల్గొండ జిల్లా కేంద్రం సమీపంలోని పానగల్ రైతు వేదికలో జిల్లా సహకార శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన సదస్సు కు జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.రైతులు డిమాండ్ ఉన్న పంటలు పండించాలని,ప్రత్యేకించి ఆయా భూములకు అనుకూలంగా ఉండే పంటలు పండిస్తే అధిక దిగుబడులతోపాటు,అధిక లాభాలు సాధించవచ్చని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం రైతులకు సాయిల్ హెల్త్ కార్డులను మంజూరు చేసే ప్రక్రియను ప్రారంభించిందని,ఆయా గ్రామాలలోని భూములకు అనుగుణంగా పంటలు వేసేందుకు జిల్లా యంత్రాంగం తరుపున అవసరమైతే ఒక డ్రైవ్ లా భూముల సారవంతం పరిశీలించడం జరుగుతుందని తెలిపారు.పండిన పంటకు పూర్తిస్థాయిలో లాభం వచ్చినప్పుడే రైతు అలాంటి పంటల వైపు మొగ్గు చూపుతాడని,మార్కెట్ సౌకర్యం కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వం పై ఉంటుందని అన్నారు.రైతులు ఒకే పంటను పండించకుండా అన్ని రకాల పంటలు పండించాలని,ప్రస్తుత వ్యవసాయ పద్ధతులు,కొత్తగా వస్తున్న మార్పులపై దృష్టి సారించి మారుతున్న పరిస్థితులకు అనుకూలంగా పంటలు పండించాలని చెప్పారు.ముఖ్యంగా పంటల సాగుతో పాటు,పండించిన పంటల ద్వారా అధిక లాభాలు పొందేందుకు ఫుడ్ ప్రాసెసింగ్,కోల్డ్ స్టోరేజ్ వంటి సౌకర్యాలు వినియోగించుకొని పంటలు నిల్వ చేసుకోవడం ద్వారా ఎక్కువ ఆదాయం పొందవచ్చని అన్నారు.వ్యవసాయంలో మార్పులు చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఈ సందర్భంగా ఆయన చెప్పారు.వరిలో ఎల్లప్పుడూ దొడ్డు బియ్యం కాకుండా,డిమాండ్ ఉన్న సన్న బియ్యం ఇతర రకాల ధాన్యాన్ని పండించాలని రైతులకు సూచించారు.రైతు సంక్షేమంలో భాగంగా తిప్పర్తి ప్రాథమిక సహకార సంఘం ఆధ్వర్యంలో ఉన్న భూమిని రైస్ మిల్ ఏర్పాటు చేసేందుకు సుముఖ వ్యక్తం చేసిన నేపథ్యంలో నాబార్డ్ ఆధికారులతో మాట్లాడి తగు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ చెప్పారు.జిల్లా కేంద్ర సహకార బ్యాంకు ద్వారా ఇచ్చే రుణాలకు ఎలాంటి పాస్ పుస్తకాలు లేకుండా ఆన్లైన్లో భూభారతి వివరాల ఆధారంగా లోన్లు మంజూరు చేయాలని జిల్లా కేంద్ర సహకార బ్యాంకు సి ఈ ఓ ను ఆదేశించారు.జిల్లాలో ధాన్యం కొనుగోలు సమస్య పరిష్కారానికి కృషి చేస్తున్నామని,ధాన్యం సేకరణను త్వరలోనే పూర్తి చేస్తామని కలెక్టర్ వెల్లడించారు.రైస్ మిల్లర్లు,లారీలు,వర్షం,తదితర కారణాలవల్ల కొనుగోలులో కొద్దిపాటి జాప్యం ఏర్పడిందని,మిల్లర్లు,హమాలీలు తదితర సమస్యలను రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి,ఆర్ అండ్ బి శాఖ మాత్యులతో మాట్లాడి చర్చించి సమస్యలన్నీ అధిగమించడం జరిగిందని తెలిపారు.ప్రస్తుతంధాన్యం తరలించేందుకు900 లారీలు ఏర్పాటు చేయడం జరిగిందని,కేవలం 20 రోజులలో 3 లక్షల ఇరవై వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరిగిందని,ప్రతిరోజు ధాన్యం కొనుగోలు పై సంబంధిత అధికారులు,సిబ్బందితో టెలికాన్ఫరెన్స్,వీడియో కాన్ఫరెన్స్,సమీక్షలు నిర్వహిస్తున్నామని,ధాన్యం సేకరణ వేగవంతం చేసేందుకు చర్యలుతీసుకుంటున్నామని,ప్రస్తుతం మిల్లులలో అన్లోడింగ్ సమస్య లేదని తెలిపారు.నల్గొండ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు సహకార శాఖ సొసైటీల ద్వారా అందించే పథకాలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.రైతు బాగుంటేనే దేశం బాగుంటుందని,ధాన్యం కొనుగోలు పై రాష్ట్ర ఆర్ అండ్ బి మంత్రితో పాటు,జిల్లా కలెక్టర్ ప్రతిరోజు సమీక్షిస్తున్నారని, వారం,పది రోజుల్లో దాన్యం తరలించేందుకు చర్యలు తీసుకోవడం జరిగిందని,రైతులు ఎల్లప్పుడూ వరినే సాగు చేయకుండా ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయాలని కోరారు.ఈ సందర్భంగా వివిధ శాఖల అధికారులు వారి శాఖ ద్వారా అందించే పథకాల పై రైతులకు అవగాహన కల్పించారు.మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్, పిఎసిఎస్ అధ్యక్షులు నాగరత్నరాజు ,సహదేవరెడ్డి,మార్కెటింగ్ ఎడి ఛాయాదేవి,ఎల్డిఎం శ్రామిక్,జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్ పాల్గొన్నారు.జిల్లా సహకార అధికారి పత్యా నాయక్ కార్యక్రమానికి అధ్యక్షత వహించారు.

## నేడు శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు చేయనున్న ఎంపీ రఘురాం రెడ్డి



ఖమ్మం, మే 6(విజన్ ఆంధ్ర) పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి గురువారం బోనకల్, మధిర మండలాల్లో విస్తృతంగా పర్యటించనున్నారు. ఎంపీ నిధులు రూ. 52 లక్షల వ్యయంతో ఆయా గ్రామాల్లో చేపట్టిన 12 సీసీ రోడ్డు పనులకు ఆయన శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయనున్నారు.ఉదయం తుటికుంట్లలో రూ. 5 లక్షల వ్యయంతో చేపట్టే సీసీ రోడ్ల పనులకు శంకుస్థాపన చేయడంతో ఎంపీ పర్యటన ప్రారంభం కానుంది. అనంతరం ముష్టికుంట్లలో రూ. 5 లక్షలతో నిర్మించిన రోడ్డును ప్రారంభిస్తారు. 10 గంటలకు చిరునోములలో రూ. 4.50 లక్షల పనులకు, పెద్ద బీరవల్లిలో రూ.4 లక్షల పనులకు, చిన్న బీరవల్లిలో రూ.4.50 లక్షల పనులకు, రాపల్లిలో రూ. 4 లక్షల వ్యయంతో చేపట్టే సీసీ రోడ్లకు ఆయన శంకుస్థాపనలు చేస్తారు. ఉదయం బోనకల్ కేంద్రంలో రూ. 5 లక్షలతో పూర్తి చేసిన రోడ్డును ఎంపీ ప్రారంభించనున్నారు.ఎమధ్యాహ్న భోజన విరామం అనంతరం సాయంత్రం మధిర మండలంలోని వంగవీడులో రూ. 5 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డును ప్రారంభిస్తారు. సిరిపురంలో రూ. 5 లక్షల పనులకు శంకుస్థాపన చేస్తారు. సాయంత్రం 6గంటలకు నిధానపురంలో రూ. 5 లక్షలతో పూర్తి చేసిన రోడ్డును ప్రారంభించి, చివరగా 6:30 గంటలకు రాయపట్నంలో రూ. 5 లక్షల వ్యయంతో చేపట్టే సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేయనున్నారు. ఈ కార్యక్రమాల్లో ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని జయప్రదం చేయాల్సిందిగా కోరారు.

## ధాన్యం కొనుగోళ్ల లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెతవద్దు :కలెక్టర్ రాహుల్ శర్మ



భూపాలపల్లి జిల్లా మే 06 ( విజన్ ఆంధ్ర ) జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ గణపురం మండలం లక్ష్మారెడ్డిపల్లి, భూపాలపల్లి మండలం మోరంచపల్లి గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ధాన్యం నాణ్యతను మాయిశ్చర్ మీటర్ ద్వారా పరీక్షించారు.ధాన్యంలో మాయిశ్చర్ శాతం ప్రమాణాలకు అనుగుణంగా ఉంటే ఆలస్యం జరుగకుండా కొనుగోలు చేసి వెంటనే కేటాయించిన ధాన్యం మిల్లలకు రవాణా చేయాలని అధికారులను ఆదేశించారు. రైతులు ధాన్యం ఎప్పుడు తీసుకొచ్చారో, మాయిశ్చర్ శాతం ఎంత ఉందో వివరాలు నమోదు చేయాలని సూచించారు. అలాగే, కొనుగోలు కేంద్రాల్లో హమాలీలను తగిన సంఖ్యలో ఏర్పాటు చేసి, లోడింగ్ మరియు అన్‌లోడింగ్ పనులు వేగంగా నిర్వహించాలని తెలిపారు.ధాన్యం రవాణాలో ఎటువంటి ఆటంకాలు లేకుండా తగిన సంఖ్యలో లారీలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. కౌలు రైతులకు సంబంధిత వ్యవసాయ అధికారులు ధృవీకరణ పత్రాలు జారీ చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, పౌరసరఫరాల అధికారి కిరణ్ కుమార్, పౌర సరఫరాల సంస్థ డిఎం రాములు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ కార్పొరేషన్ రుణాల లబ్ధిదారుల ఎంపిక

భూపాలపల్లి జిల్లా. రేగొండ, మే 7, విజన్ ఆంధ్ర.. రేగొండ మండల పరిధిలో 2025 -26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఎస్సీ కార్పొరేషన్ ద్వారా స్వయం ఉపాధి రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు ఈనెల 7వ తేదీ( గురువారం) సర్టిఫికెట్ల పరిశీలన నిర్వహించనున్నట్లు రేగొండ ఎంపీడీవో ఏం వెంకటేశ్వరరావు తెలిపారు. స్థానిక రైతు వేదికలో ఉదయం 10:30 గంటలకు ఈ ప్రక్రియ ప్రారంభమవుతుందని అన్నారు. మండల వ్యాప్తంగా వివిధ గ్రామాలలో ఉపాధి పథకాల కోసం 126 మంది అభ్యర్థులు దరఖాస్తులు చేసుకున్నారని తప్పనిసరిగా అందరూ తమ వర్జినల్ సర్టిఫికెట్లతో దరఖాస్తు ఫారాలతో హాజరుకావాలని సూచించారు. పరిశీలన కార్యక్రమానికి టి జి బి బ్యాంక్ అధికారులు, ఎస్సీ కార్పొరేషన్ అధికారులు, ప్రజా ప్రతినిధులు హాజరై లబ్ధిదారుల ధ్రువీకరణ పత్రాలను క్షుణ్ణంగా పరిశీలిస్తారని ఎంపీడీవో ఎం వెంకటేశ్వరరావు తెలిపారు. ఆయా గ్రామపంచాయతీ సర్పంచులు కార్యదర్శులు తప్పనిసరిగా లబ్ధిదారులకు ఈ సమాచారాన్ని అందించి సకాలంలో హాజరయ్యేలా చూడాలని ఆదేశించారు స్వయం ఉపాధి ద్వారా ఆర్థిక అభివృద్ధి సాధించాలనుకునే అర్హులైన దరఖాస్తుదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో కోరారు.

## కార్మికుల సమస్యల పరిష్కారానికి ఐక్యతే ప్రధాన ఆయుధం

సూర్యాపేట మే 06:(విజన్ ఆంధ్ర)కార్మికుల సమస్యల పరిష్కారానికి ఐక్యతే ప్రధాన ఆయుధమని తెలంగాణ మజ్దూర్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అశ్వద్ధామ రెడ్డి అన్నారు. బుధవారం సూర్యపేట జిల్లా కేంద్రంలోని శ్రీ లక్ష్మీ గార్డెన్ లో ఆర్టీసీ ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనంలో వారు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆర్టీసీ కార్మికులు అందరూ ఐక్యంగా ఉండి తమ హక్కుల సాధన కోసం పోరాడాలన్నారు. గతంలో కార్మికులకు అనేక ప్రయోజనాలు సాధించి పెట్టిన యూనియన్ తెలంగాణ మజ్దూర్ యూనియన్ అని అన్నారు. 40 శాతం జీతభత్యాల పెంపు, ఆర్టీసీని పూర్తిగా ప్రభుత్వంలో విలీనం చేయడం వంటి ప్రధాన డిమాండ్ల సాధన కోసం యూనియన్ నిరంతరం పోరాటం చేస్తోందన్నారు. ఇటీవల జరిగిన ఆర్టీసీ సమ్మె విజయవంతం కావడంలో మజ్దూర్ యూనియన్ మద్దతు కీలకమైందని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో జరిగిన చర్చలు సానుకూలంగా ముగిశాయని, కార్మికుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు.ఆర్టీసీని సంపూర్ణంగా ప్రభుత్వంలో విలీనం చేయాలని, పాత పీఆర్సీ అమలు చేసి వచ్చే నెల నుంచే జీతాలు చెల్లించాలని, విధుల్లో మృతి చెందిన కార్మికుల కుటుంబ సభ్యులకు శాశ్వత ఉద్యోగాలు కల్పించాలని డిమాండ్ చేశారు. కార్మికుల సంక్షేమం కోసం అవసరమైతే మరిన్ని ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ మజ్దూర్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు ఎం. శంకర్, రాష్ట్ర కార్యదర్శి సుంకరి శ్రీనివాస్, ఉమ్మడి జిల్లా కార్యదర్శి గోపారపు శ్రీనివాస్, గని, భాను, రవి, రమేష్, వెంకన్న, సావిత్రి, భాస్కర్, చెరుకు వెంకటయ్య, సునీత, రేణుక తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ సర్వేక్షణ్‌లో మెరుగైన ర్యాంకుకు సమన్వయంతో పనిచేయాలి

### మున్సిపల్ కమిషనర్ బి.శరత్ చంద్ర
### ట్రాఫిక్ సిగ్నల్స్ వద్ద వెంటనే షేడ్స్ ఏర్పాటు చేయాలి
### ప్రజావాణి ఫిర్యాదులను సకాలంలో పరిష్కరించాలి



ఉమ్మడి నల్లగొండ జిల్లా బ్యూరో, మే 6,(విజన్ ఆంధ్ర)స్వచ్ఛ సర్వేక్షణ్-2026లో మెరుగైన ర్యాంకు సాధించేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని నల్గొండ మున్సిపల్ కమిషనర్ బి.శరత్ చంద్ర ఆదేశించారు.మంగళవారం మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో కమిషనర్ అధ్యక్షతన నిర్వహించిన సమీక్ష సమావేశంలో స్వచ్ఛ సర్వేక్షణ్,సిటిజన్ ఫీడ్‌బ్యాక్,త్రాగునీటి సరఫరా,పారిశుధ్యం,డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు,ప్రజావాణి ఫిర్యాదుల పరిష్కారం,అభివృద్ధి పనులపై సమీక్షించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ,స్వచ్ఛ సర్వేక్షణ్‌లో అధిక సంఖ్యలో సిటిజన్ ఫీడ్‌బ్యాక్ నమోదయ్యేలా మెప్మా సిబ్బంది విస్తృత ప్రచారం నిర్వహించాలని సూచించారు. ప్రజలకు ఫీడ్‌బ్యాక్ ప్రాముఖ్యతను వివరించి;ూ= కోడ్,మొబైల్ యాప్ ద్వారా ఫీడ్‌బ్యాక్ నమోదు చేసే విధానంపై అవగాహన కల్పించాలని ఆదేశించారు.డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల పరిసరాలను శానిటేషన్ సిబ్బంది పరిశుభ్రంగా ఉంచాలని,ఇంజినీరింగ్ శాఖ ద్వారా కనీస మౌలిక వసతులు కల్పించాలని తెలిపారు.వేసవి కాలంలో నగరంలో ఎక్కడా త్రాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను సకాలంలో పరిష్కరించాలని,పెండింగ్ దరఖాస్తులను త్వరితగతిన క్లియర్ చేయాలని సూచించారు.వేసవి తీవ్రత దృష్ట్యా నగరంలోని ప్రధాన ట్రాఫిక్ సిగ్నల్స్,జంక్షన్ల వద్ద ప్రజలకు ఉపశమనం కలిగించే విధంగా షేడ్స్‌ను వెంటనే ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులకు కమిషనర్ ఆదేశించారు.ఈ సమావేశంలో ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ బి.రాములు,అసిస్టెంట్ సిటీ ప్లానర్ జె.కృష్ణవేణి,డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ పి.అశోక్,అసిస్టెంట్ ఇంజినీర్ అసీమ్ బాబా,రెవెన్యూ ఆఫీసర్ జి.శివరామ్ రెడ్డి,వార్డు అధికారులు,సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఖమ్మం ఖిల్లా లిరోప్ వే పనులు గడువులోగా పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్



ఖమ్మం, మే 06(విజన్ ఆంధ్ర)ఖమ్మం ఖిల్లా వద్ద రోప్ వే పనుల్లో వేగం పెంచి గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ సంబంధిత అధికారులను ఆదేశించారు.బుధవారం ఖమ్మం ఖిల్లా వద్ద జరుగుతున్న రోప్ వే పనులను జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ ప్రత్యక్షంగా పరిశీలించారు. ప్రస్తుతం లోయర్ స్టేషన్ పాయింట్ వద్ద పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. పనుల వేగాన్ని పెంచి నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు.వర్షాకాలంలో పనులు నిలిచిపోకుండా ఉండేందుకు అవసరమైన పనులను ఇప్పుడే చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. అలాగే రోప్ వే కేబిన్ల తయారీ పనులు కోల్‌కతాలో సమాంతరంగా పూర్తి చేయాలని సూచించారు. రోప్ వే ప్రాజెక్ట్ ద్వారా పర్యాటకాభివృద్ధి జరుగుతుందని, ఖమ్మం ఖిల్లా ప్రాంతాన్ని ఆకర్షణీయ పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలని పేర్కొన్నారు. రోప్ వే నిర్మాణంలో నాణ్యత, భద్రతా ప్రమాణాలను ఖచ్చితంగా పాటించాలని స్పష్టం చేశారు.ఈ రోప్ వే పనులు పరిశీలనలో డిప్యూటీ ఇంజనీర్ రామకృష్ణ, అసిస్టెంట్ ఇంజనీర్ నరేష్, ఏజెన్సీ అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

## స్వీయ గణన స్వయంగా నమోదు చేసుకునే సౌకర్యాన్ని వినియోగించుకోవాలి

### జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా



జనగామ, మే06(విజన్ ఆంధ్ర):భారత ప్రభుత్వం ప్రతి పదేళ్లకు ఒకసారి నిర్వహించే జాతీయ ఇండ్ల జాబితా మరియు ఇండ్ల గణన కార్యక్రమ స్వీయ గణన (సెన్సస్ 2027) ప్రారంభమవుతున్న నేపథ్యంలో, ప్రజలు ఈసారి అందుబాటులోకి వచ్చిన ఆన్లైన్ లో స్వయంగా నమోదు చేసుకునే విధానాన్ని జిల్లా ప్రజలు వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.డిజిటల్ ఇండియా కార్యక్రమంలో భాగంగా రూపొందించిన ఈ సౌకర్యం ద్వారా, ప్రజలు తమ ఇంటి వివరాలు, కుటుంబ సభ్యుల సమాచారం వంటి అంశాలను ఆన్‌లైన్‌లోనే సులభంగా నమోదు చేసుకోవచ్చన్నారు. ఇందుకు ప్రత్యేకంగా రూపొందించిన వెబ్ పోర్టల్‌ను ప్రభుత్వం అందుబాటులోకి తీసుకువచ్చిందని, ఈ మేరకు స్వయంగా నమోదు చేసుకునే ప్రక్రియలో ప్రజలు ముందుగా పోర్టల్‌లోకి వెళ్లి, తమకు నచ్చిన భాషను ఎంచుకొని, మొబైల్ నంబర్ ద్వారా ఓటీపీ సహాయంతో లాగిన్ అవ్వాలన్నారు. అనంతరం జిల్లా, పిన్ కోడ్, గ్రామం వంటి వివరాలను ఎంపిక చేసి, మ్యాప్‌లో తమ నివాసాన్ని గుర్తించాలని, తదుపరి ఇచ్చిన ప్రశ్నలకు సమాధానాలు నమోదు చేసి, వివరాలను సమర్పించాలన్నారు. చివరగా మొబైల్‌కు వచ్చే ని భద్రపరచుకోవాలని కలెక్టర్ తెలిపారు.ఏప్రిల్ 26 నుండి మొదలయిన ఈ స్వీయ నమోదు ఈ నెల 10 వ తేదీ వరకు జరుగుతుందనిజనగణనలో భాగంగా ఇంటి నిర్మాణం, వసతి సౌకర్యాలు, కుటుంబ సభ్యుల సంఖ్య, విద్యుత్, నీటి వనరులు, మరుగుదొడ్డి సదుపాయం, వంట ఇంధనం, ఇంటర్నెట్ వినియోగం, వాహనాల వివరాలు వంటి ముఖ్యమైన సమాచారం నమోదు చేయవలసి ఉంటుందని చెప్పారు.అయితే, ప్రజలు ఆన్‌లైన్‌లో నమోదు చేసినప్పటికీ, ప్రభుత్వం నియమించిన ఎన్యూమరేటర్లు ప్రతి ఇంటిని సందర్శించి, నమోదు చేసిన వివరాలను ధృవీకరిస్తారని కలెక్టర్ స్పష్టం చేశారు. ఆ సమయంలో ప్రజలు తమ ఎస్ఈ ఐడీని చూపించి సహకరించాలని కోరారు.జనగణన ద్వారా సేకరించిన సమాచారం ఆధారంగా ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు మరింత సమర్థవంతంగా అమలు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. అందువల్ల ప్రతి కుటుంబం తప్పనిసరిగా ఈ ప్రక్రియలో పాల్గొని, సరైన వివరాలను నమోదు చేయాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

## జోనల్ కమిషనర్ కి శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ



శేరిలింగంపల్లి. మే 6 : (విజన్ ఆంధ్ర) శేరిలింగంపల్లి జోన్ జోనల్ కమిషనర్ గా నియమితులైన శుభసందర్భంగా నారాయణ్ అమిత్ మాలెంపాటి ఝూ ని కూకట్పల్లి జోనల్ కార్యాలయంలో మాజీ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ సీనియర్ నాయకులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్ తో మర్యాదపూర్వకంగా కలిసి శాలవతో సత్కరించి శుభాకాంక్షలు తెలియచేసిన పిఏసి చైర్మన్

# రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



సూర్యాపేట మే 06:(విజన్ ఆంధ్ర)రైతు బాగుంటేనే దేశం బాగుంటుంది" అనే నినాదంతో రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేసేందుకు పటిష్టమైన చర్యలు చేపడుతోందని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ పేర్కొన్నారు. 'ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక'లో భాగంగా మార్కెటింగ్, అనుబంధ శాఖలు ఉద్యాన పట్టు పరిశ్రమ, పశు సమర్థక శాఖ ఆధ్వర్యంలో సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ లో మూడవ రోజు రైతులకు అవగాహన కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డితో కలిసి జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సాగు విధానాలు మరియు ప్రభుత్వ పథకాలపై రైతులకు దిశానిర్దేశం చేశారు. రైతులకు సాగు పెట్టుబడి కోసం రైతు భరోసా, అకాల మరణం సంభవిస్తే కుటుంబానికి అండగా రైతు భీమా పథకాలను ప్రభుత్వం సమర్థవంతంగా అమలు చేస్తోందని తెలిపారు.ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా మద్దతు ధర కల్పించడంతో పాటు సన్న బియ్యం పండించే రైతులకు క్వింటాలుకు రూ.500 బోనస్ అందిస్తూ ప్రోత్సహిస్తుందని అన్నారు. సూర్యాపేటలో నూతనంగా భూ పరీక్ష కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ వెల్లడించారు. భూసార పరీక్షల నివేదిక ఆధారంగా ఏ భూమిలో ఏ పంట వేస్తే అధిక దిగుబడి వస్తుందో వ్యవసాయ అధికారులు సూచిస్తారని తెలిపారు. పర్యావరణ పరిరక్షణ మరియు ఖర్చు తగ్గింపులో భాగంగా నానో యూరియా వినియోగం పై రైతుల్లో అవగాహన పెంచాలని అధికారులను ఆదేశించారు.ఒకే రకమైన పంటలు వేయకుండా, లాభదాయకమైన ప్రత్యామ్నాయ పంటల వైపు రైతులు దృష్టి సారించాలని కోరారు. రైతులను నిలువునా ముంచే నకిలీ విత్తనాల విక్రయదారుల పట్ల కఠినంగా వ్యవహరిస్తామని కలెక్టర్ హెచ్చరించారు. మండల స్థాయిలో టాస్క్ ఫోర్స్, పోలీసులు, వ్యవసాయ అధికారులు సమన్వయంతో ప్రత్యేక తనిఖీలు చేపట్టాలని,రైతులు కూడా గుర్తింపు పొందిన డీలర్ల వద్దే విత్తనాలు కొనుగోలు చేస్తూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు.సమాజంలో ప్రతి ఒక్కరు రైతు పండించే ఆహారం మీదనే ఆధారపడి జీవిస్తున్నారని, అందుకే వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు ప్రభుత్వం ఆధునిక సాంకేతికతను, ప్రోత్సాహకాలను అందిస్తోందని తెలిపారు. రైతులు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సూర్యాపేట మార్కెట్ లో మొక్కజొన్న పంట అమ్మకాలు చేసుకునేలా మొక్క జొన్న కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. రానున్న రోజుల్లో వరితో పాటు రైతులకు లాభసాటి తెచ్చే పంటలపై అవగాహన కార్యక్రమాలు చేపడతామని, ఆయిల్ ఫామ్, కూరగాయల సాగుపై జిల్లాలో విస్తృతంగా ప్రచారం నిర్వహించనున్నట్లు వెల్లడించారు. రైతుల కోసం ఉదయం టిఫిన్, మధ్యాహ్నం 5 రూపాయలకె భోజనం ఏర్పాటు చేసిన సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటీని కలెక్టర్ అభినందించారు.రైతుల కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపడుతోందని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి తెలిపారు.దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా సన్న ధాన్యానికి రూ.500బోనస్, సన్న బియ్యం పంపిణీ, రేషన్ కార్డులను ఇచ్చిన ఘనత సీఎం రేవంత్ రెడ్డిది అని కొనియాడారు. మొక్క జొన్న కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేసి రైతులకు మద్దతు ధర ఇస్తున్నట్లు తెలిపారు. సూర్యాపేట మార్కెట్లో మామిడి మార్కెట్ ఏర్పాటు కొరకు స్థల పరిశీలన చేస్తున్నారని త్వరలోనే పేట మార్కెట్ లో మామిడి మార్కెట్ ప్రారంభం కాబోతున్నట్లు వెల్లడించారు సూర్యాపేటలో రూ.33కోట్లతో నిర్మించి నిరుపయోగంగా ఉన్న ఇంటిగ్రేటెడ్ మార్కెట్ ను కూరగాయల రైతుల కోసం రూ.31లక్షలతో మరమ్మతులు పూర్తి చేసి త్వరలోనే మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చేతుల మీదిగా ప్రారంభిస్తామని పేర్కొన్నారు.కార్యక్రమంలో ఏఎంసి వైస్ చైర్మన్ గట్టు శ్రీనివాసరావు, మున్సిపల్ వైస్ చైర్మన్ షఫీ ఉల్లా, జాయింట్ డైరెక్టర్ శ్రీనివాస్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రీధర్ రెడ్డి, జిల్లా మార్కెటింగ్ అధికారి నాగేశ్వర్ శర్మ, జిల్లా సహకార అధికారి ప్రవీణ్ కుమార్, వెటర్నరీ డిడి శ్రీనివాస్, జిల్లా ఆర్టికల్చర్ అధికారి నాగయ్య, కెవికె సైంటిస్ట్ నరేష్ సెక్రెటరీ ముకురం ఇతర జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు రైతులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

## జగన్నాధపురం రైతు వేదికలో రైతు సంక్షేమ సదస్సులో పాల్గొన్న కొత్వాల



పాల్వంచ ప్రతినిధి మే6. (విజన్ ఆంధ్ర) : రైతు సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పరిపాలన సాగిస్తున్నదని పాల్వంచ కోఆపరేటివ్ సొసైటీ అధ్యక్షులు, డీసీఎంఎస్ మాజీ చైర్మన్, మార్క్ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక లో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా రైతు వారోత్సవాలు నిర్వహిస్తున్నది. పాల్వంచ మండలం పరిధిలోని జగన్నాధపురం రైతు వేదికలో పాల్వంచ సహకార సంఘం ఆధ్వర్యంలో రైతు సంక్షేమ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో ముఖ్య అతిథిగా పాల్గొన్న కొత్వాల మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలోనే రైతులకు అభివృద్ధి ఫలాలు అందుతున్నాయన్నారు. రైతు రుణమాఫీ, ఎకరానికి రెండు దఫాలుగా 12 వేల రూపాయలు రైతు భరోసా, రైతు భీమా, రైతులు పండించిన ధాన్యానికి మద్దతు ధర తోపాటు సన్న ధాన్యానికి క్వింటాకు 500 రూపాయలు బోనస్, రైతు వేదికలో రైతులకు శాస్త్రవేత్తల ద్వారా పంటల మెళుకువలు శిక్షణ వంటి అనేక కార్యక్రమాలను ప్రభుత్వం చేపడుతున్నదన్నారు. రైతు సహకార వారోత్సవాలలో రైతులు పాల్గొని, సద్వినియోగం చేసుకోవాలని కొత్వాల అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహకారాధికారి ఏ శ్రీనివాసరావు, జిల్లా వ్యవసాయ శాఖాధికారి బాబూ రావు, హార్టికల్చర్ ఆఫీసర్ జె కిషోర్, లేబర్ ఆఫీసర్ బి ఎన్ రాజు, డి సి సి బిమేనేజర్ ఏస్వప్ప, యూనియన్ బ్యాంకు మేనేజర్ రాజా ప్రసాద్, అసిస్టెంట్ రిజిస్ట్రార్ ఎం జయశ్రీ, మండల వ్యవసాయ శాఖాధికారి పిశంభో శంకర్, సొసైటీ సీఈఓ జి లక్ష్మి నారాయణ, సొసైటీ డైరెక్టర్లు జరబన సీతారాంబాబు, భూక్యా కిషన్, మాజీ జెడ్ పి టి సి సభ్యులు యర్రంశెట్టి ముత్తయ్య, మాజీ ఎంపీటీసీభూక్యా శంకర్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోండం వెంకన్న, కాంగ్రెస్ నాయకులు వై వెంకటేశ్వర్లు, చింతా నాగరాజు, గంధం వీచిన రామయ్య, బి అశోక్, తదితరులు పాల్గొన్నారు.

## అట్టహాసంగా కొత్తకోట సొసైటీ చైర్మన్ గా ప్రమాణ స్వీకారం చేసిన దుగ్గిరెడ్డి



కలసపాడు, మే 6 (విజన్ ఆంధ్ర) కలసపాడు మండలంలోని కొత్తకోట సింగిల్ విండో చైర్మన్ గా సహకార కేంద్ర బ్యాంకు కార్యాలయంలో కల్లూరి దుగ్గిరెడ్డి బుధవారం ఉదయం అట్టహాసంగా ప్రమాణ స్వీకారం చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్, కడప జిల్లా డీసీసీ బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి ఆదేశాల మేరకు కలసపాడు మండలంలో ని కొత్తకోట సొసైటీ బ్యాంకు చైర్మన్గా సొసైటీ సీఈవో కొండా నారాయణరెడ్డి అధ్యక్షతన ప్రమాణస్వీకారం అట్టహాసంగా నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా కల్లూరు దుగ్గి రెడ్డిమాట్లాడుతూ రైతులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారికి కావలసిన రుణాలు మంజూరు చేసి రైతులను ఆదుకుంటామని అదేవిధంగా మండలంలో తెలుగుదేశం పార్టీ బలోపేతానికి శక్తివంచన లేకుండా అహర్నిశలు కృషి చేస్తానని తెలియజేశారు ప్రతి తెలుగుదేశం పార్టీ కార్యకర్తకు ఎలాంటి ఇబ్బంది వచ్చిన అందుబాటులో ఉంటూ దగ్గరుండి నా శక్తి మేర సహాయ సహకారాలు అందిస్తామన్నారు అదేవిధంగా నన్ను ఈ స్థాయిలో నిలబెట్టడానికి కారకులైనటు వంటి బద్వేలు యువనాయకులు చెరుకూరి రవి కుమార్ నాయుడు, అలాగే నా మిత్రుడు చంద్రగిరి ప్రహల్లాద రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదములు, కృతజ్ఞతలు అన్నారు వారి యొక్క సహాయ సహకారాలు ఎప్పుడు మర్చిపోను అని అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ చెరుకూరి చెన్న రాయుడు, నడిపి వెంకటసుబ్బయ్య, చిన్న వెంకటసుబ్బయ్య, జిల్లా రైతు సంఘం ఉపాధ్యక్షుడు పామూరి బాలిరెడ్డి, కలసపాడు మాజీ ఎంపిటిసి కడియం రామసుబ్బయ్య, తెల్లపాడు మాజీ సర్పంచ్ ఈశ్వర్ రెడ్డి, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు బక్కిరెడ్డి కొండారెడ్డి, నాగేశ్వరరావు, సీనియర్ నాయకుడు గాజులపల్లె వెంకటరెడ్డి, లక్కాకుల రామ్మోహన్, పొట్టి పల్లి రమేష్, నాగేంద్ర కలసపాడు మండల తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు ముట్టే చెన్నయ్య, పుల్లారెడ్డి పల్లె కృష్ణారెడ్డి, కొండపేట ఉపాధ్యాయుడు కృష్ణారెడ్డి, కలసపాడు జిలాని,రాజుపాలెం శేఖర్ ,సొసైటీ మెంబర్ బత్తుల భద్రయ్య, కలసపాడు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## అష్టా గ్రామంలో ఉపాధిహామీ పనుల పరిశీలన ఎంపీడీఓ సూచనలు

ముధోల్ :మే 06:విజన్ ఆంధ్ర.ముధోల్ మండలంలోని అష్టా గ్రామంలో జరుగుతున్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులను బుధవారం ఎంపిడిఓ లవకుమార్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా అర్హులైన ప్రతి ఒక్కరూ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని గ్రామ సర్పంచ్ రావుల లావణ్య శ్రీనివాస్ సూచించారు.ఎండల తీవ్రత దృష్ట్యా, కూలీలు ఉదయాన్నే పనులకు వచ్చి త్వరగా ముగించుకోవాలని ఎంపిడిఓ సూచించారు. పనులకు హాజరవుతున్న కూలీలకు వేతనాలు సకాలంలో ఖాతాల్లో జమ అవుతున్నాయా లేదా అని ఆయన అడిగి తెలుసుకున్నారు. కూలీలు తమ సంతృప్తిని వ్యక్తం చేసినట్లు అధికారులు తెలిపారు. ఏవైనా సమస్యలుంటే సిబ్బందిని సంప్రదించాలని సూచనలు జారీ చేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ రావుల లావణ్య శ్రీనివాస్ సుమారు 300 మంది కూలీలకు మజ్జిగ పంపిణీ చేశారు. ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు మెరుగుపడుతున్నాయని ఆమె పేర్కొన్నారు. ఈ పర్యటనలో భాగంగా, ఎంపిడిఓ లవకుమార్, ఉపాధిహామీ టిఏ యోగేష్, పంచాయతీ కార్యదర్శి గంగాధర్ లను సర్పంచ్ రావుల లావణ్య శ్రీనివాస్ శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు

# భిన్న పంటలు సాగు చేసి రైతులు ఆర్థికంగా ఎదగాలి

## రైతు సంక్షేమ వారోత్సవాల్లో పాల్గొన్న

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



గద్వాల మే 06( విజన్ ఆంధ్ర)రైతులు ఒకే పంటను కాకుండా భిన్న పంటలు సాగు చేస్తే ఆర్థికంగా ఎదగవచ్చని, ఆయిల్ పామ్ సాగుతో దీర్ఘకాలిక ప్రయోజనాలు ఉంటాయని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు.ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న రైతు సంక్షేమ వారోత్సవాల్లో బుధవారం గద్వాల పిఎసిఎస్ లో సహకార శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. వ్యవసాయ రంగం అభివృద్ధి చెందేందుకు సహకార సంఘాల కృషి ఎంతో ఉందని, రైతుల సంక్షేమానికి రుణాలు ఇవ్వడం, సబ్సిడీకి విత్తనాలు, ఎరువులు అందజేయడం జరుగుతుందన్నారు. కొద్ది రోజుల కిందట జిల్లాలోనీ రైతులకు కొరత లేకుండా యూరియాను సరఫరా చేయడంలో ఆయా మండలాల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు ప్రధాన పాత్ర పోషించాయని కొనియాడారు. జిల్లాలో ఆయిల్ పామ్ సాగును పెంచేందుకు ప్రతి పిఎసిఎస్ కు 100 ఎకరాల లక్ష్యాన్ని నిర్దేశించినందున సంఘాల సభ్యులు సాగు చేసేందుకు సహకరించాలన్నారు. ప్రతి నియోజకవర్గంలో ఆయిల్ పామ్ పంట సేకరణ కేంద్రాన్ని ఏర్పాటు చేసి కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు. ఆయిల్ పామ్ పంటను మూడేళ్ల పాటు జాగ్రత్తగా పెంచితే దాదాపు 25 ఏళ్ల పాటు ఫలితాలు పొందవచ్చన్నారు. జిల్లాలోని గ్రౌండ్ వాటర్ నివేదికను ఇటీవల పరిశీలిస్తే నైట్రేట్ శాతం ఎక్కువగా ఉన్నట్లు తెలిసిందన్నారు. యూరియాను అవసరానికి మించి వాడడం వలన నీళ్లు కలుషితం అయ్యే ప్రమాదం ఉందని, రైతులు నానో యూరియా పై దృష్టి సారించాలని సూచించారు. భవిష్యత్తు తరాలను దృష్టిలో ఉంచుకొని నేలను కాపాడుకోవాలంటే ఆర్గానిక్ వ్యవసాయంపై దృష్టి సారించాలని పేర్కొన్నారు. జిల్లా పిఎండిడికేవై కు ఎంపికవడంతో రైతులు వ్యవసాయం, అనుబంధ రంగాల్లో చెప్పుకోదగ్గ ప్రగతి సాధించే అవకాశం ఉందన్నారు. సంప్రదాయ పంటలే కాక మిల్లెట్స్, ఉద్యాన తోటలపై, పశుపోషణపై దృష్టి సారిస్తే ఆర్థికంగా ఎదగవచ్చన్నారు. ప్రభుత్వం అన్నదాతల సంక్షేమానికి రుణమాఫీ, రైతు భరోసా, బీమా వంటి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తుందన్నారు. గద్వాల పిఎసిఎస్ ఉత్పత్తిదారుల సహకార సంఘంకు ఎంపికవడంతో ప్రభుత్వం నుంచి ప్రత్యేక నిధులు రూ.15 లక్షలు మంజూరవడంతో సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా నేల ఆరోగ్యాన్ని కాపాడతామని అందరూ ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నర్సింగరావు, పిఎసిఎస్ చైర్మన్ సుభాన్, గద్వాల మున్సిపల్ వైస్ చైర్మన్ శంకర్, జిల్లా కోపరేటివ్ అధికారి శ్రీనివాస్, వ్యవసాయ శాఖ అధికారి వీరప్ప, ఎల్డిఎం శ్రీనివాసరావు, కోపరేటివ్ బ్యాంక్ మేనేజర్ ప్రదీప్ కుమార్, పిఎసిఎస్ సీఈవో వెంకటేశ్వర్ రెడ్డి, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# రెడ్ క్రాస్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



గద్వాల మే 06(విజన్ ఆంధ్ర)జిల్లాలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని మరింత వేగవంతం చేసి, అన్ని వర్గాల ప్రజలు విస్తృతంగా పాల్గొనేలా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్, రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా అధ్యక్షులు రిజ్వాన్ బాషా షేక్ సూచించారు.బుధవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన సమావేశంలో కలెక్టర్ రెడ్ క్రాస్ జిల్లా సంఘం చైర్మన్, పలువురు సభ్యులతో సమావేశమై మాట్లాడారు.జిల్లాలో ఇప్పటికే సుమారు 1200 మంది రెడ్ క్రాస్ సభ్యులు ఉండగా, మరికొంత మంది నమోదు ప్రక్రియలో ఉన్నారని తెలిపారు. ఈ సంఖ్యను గణనీయంగా పెంచేందుకు ప్రభుత్వ ఉద్యోగులు, విద్యాసంస్థలు, స్వచ్ఛంద సంస్థలు, యువత ముందుకు రావాలన్నారు. జీవితకాల సభ్యత్వం రూ.1000 మాత్రమే ఉండటం వల్ల ప్రజలు సులభంగా సభ్యత్వం పొందవచ్చని తెలిపారు. కలెక్టరేట్‌లో ప్రజాపాలన విభాగంలోనే ప్రత్యేక రెడ్ క్రాస్ నమోదు కేంద్రాన్ని ఏర్పాటు చేసి, అక్కడే నేరుగా రిజిస్ట్రేషన్ నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. విధులు నిర్వహించేందుకు ప్రత్యేకంగా సిబ్బందిని నియమించి నమోదు ప్రక్రియ కొనసాగించాలని సూచించారు. రెడ్ క్రాస్ కార్యకలాపాలను గ్రామ స్థాయి వరకు విస్తరించేందుకు మండల స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. విద్యాసంస్థల్లో జూనియర్ రెడ్ క్రాస్, యూత్ రెడ్ క్రాస్ కార్యక్రమాలను చేపట్టి విద్యార్థులను సేవా కార్యక్రమాల్లో భాగస్వాములను చేయాలని తెలిపారు. ప్రభావవంతమైన వ్యక్తులు, సంఘాలు కూడా ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని సూచించారు.సభ్యత్వ నమోదు, విరాళాల సేకరణ పూర్తిగా పారదర్శకంగా జరగాలని, నగదు స్వీకరణ జరిగితే వెంటనే రెడ్ క్రాస్ ఖాతాలో జమ చేయాలని ఆదేశించారు. వార్షిక ఆడిట్ విధానాన్ని కచ్చితంగా అమలు చేయాలని, ఆర్థిక వ్యవహారాల్లో ఎటువంటి లోపాలు ఉండకూడదని పేర్కొన్నారు. రెడ్ క్రాస్ ద్వారా రక్తదాన, వైద్య శిబిరాలు, విపత్తు నిర్వహణ కార్యక్రమాలు మరింత విస్తరించాలని, అవసరమైతే బ్లడ్ బ్యాంక్, ఇతర మౌలిక సదుపాయాలను కల్పించేందుకు భవన నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించారు. జిల్లాలోని అన్ని శాఖల ఉన్నతాధికారులు సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని తమ బాధ్యతగా తీసుకుని ప్రతిరోజూ పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. చిన్న చిన్న సంస్థలు, సంఘాలు కూడా సభ్యత్వంలో భాగస్వాములు కావాలన్నారు.రెడ్ క్రాస్ సంస్థ యుద్ధాలు, ప్రకృతి విపత్తులు, అత్యవసర పరిస్థితుల్లో మానవతా సేవలు అందించే ప్రముఖ సంస్థగా నిలిచిందని, ఈ సేవలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ నర్సింగరావు, రెడ్ క్రాస్ సొసైటీ నోడల్ అధికారి వేణుగోపాల్, మంజుల, అజారుద్దీన్, సంఘం జిల్లా చైర్మన్ అయ్యపు రెడ్డి, రాష్ట్ర ఈసీ మెంబర్ రమేష్, జిల్లా సభ్యులు మహేష్ నాయుడు, సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ డిప్లొమా కోర్సులకు దరఖాస్తులు చేసుకోవాలి

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



గద్వాల మే 06( విజన్ ఆంధ్ర)శ్రీమతి దుర్గాబాయ్ దేశ్‌ముఖ్ ప్రభుత్వ మహిళా సాంకేతిక శిక్షణా సంస్థలో 2026–27కు పాలిటెక్నిక్ డిప్లొమా కోర్సులకు అర్హత గల బాలికల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.హైదరాబాద్ నందు 3 సంవత్సరాల పాలిటెక్నిక్ డిప్లమా కోర్సులకు 2026–27 విద్యా సంవత్సరానికి తల్లిదండ్రులను కోల్పోయిన అనాధ బాలికలు, నిరాశ్రయులు,చైల్డ్ హోమ్స్/మహిళా సంస్థలలో ఉన్న బాలికలు,అక్రమ రవాణాకు గురైన బాధితులు, దివ్యాంగ బాలికలకు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.ఈ సంస్థలో సివిల్,ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్స్, కంప్యూటర్,ఎలక్ట్రానిక్స్ & కమ్యూనికేషన్,సెమీకండక్టర్ టెక్నాలజీ,ల్యాండ్‌స్కేప్ డిజైన్ వంటి డిప్లొమా కోర్సులు అందుబాటులో ఉన్నాయని,ప్రతి కోర్సులో 60 సీట్ల చొప్పున మొత్తం 360 సీట్లు ఉన్నాయని చెప్పారు.ఈ మొత్తం సీట్లలో 70% సీట్లు అనాధ, నిరాశ్రయ బాలికలకు కేటాయించబడినట్లు,అలాగే 3% సీట్లు దివ్యాంగులకు కేటాయించినట్లు తెలిపారు.అర్హతగా కనీసం పదవ తరగతి ఉత్తీర్ణత ఉండాలని,పాలిటెక్నిక్ ప్రవేశ పరీక్ష రాయకపోయినా దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు.ఎంపికైన అభ్యర్థులకు ఉచిత విద్యతో పాటు వసతి సౌకర్యం కూడా కల్పించబడుతుందని తెలిపారు. కుల,ఆదాయ ధృవీకరణ పత్రాలు (అనాధలకు మినహాయింపు), తల్లిదండ్రుల మరణ ధృవీకరణ పత్రం,సంబంధిత సంస్థ నుండి బోనఫైడ్ సర్టిఫికేట్,టీసీ,అధ్యయన ధృవీకరణ పత్రం,పదవ తరగతి మార్కుల మెమో సమర్పించాలన్నారు.అభ్యర్థులు అవసరమైన ధృవీకరణ పత్రాలతో పాటు పూర్తి చేసిన దరఖాస్తులను మే 25,2026లోగా హైదరాబాద్‌లోని డైరెక్టర్, మహిళాభివృద్ధి&శిశు సంక్షేమ శాఖ ఎ8-3-222,మధురానగర్, సారథి స్టూడియో సమీపంలో, యూసఫ్ గూడ,అమీర్‌పేట్, హైదరాబాద్ "500038 కార్యాలయానికి పంపించాలని సూచించారు.మరిన్ని వివరాలకు గద్వాల పాత కలెక్టరేట్‌లోని బాలరక్షా భవన్‌ను సంప్రదించవచ్చని కలెక్టర్ తెలిపారు.

# జిల్లా వాసులకు దక్కిన నామినేటెడ్ పదవులు

## గొర్రెలు, మేకల అభివృద్ధి సహకార ఫెడరేషన్ చైర్మన్ – కొల్లె సరితమ్మ వాల్మీకి బోయ సహకార కార్పొరేషన్ గట్టు తిమ్మప్ప



గద్వాల మే 06( విజన్ ఆంధ్ర)హైదరాబాద్: తెలంగాణ రాష్ట్రంలో పలు నామినేటెడ్ పోస్టుల భర్తీకి రేవంత్ రెడ్డి సర్కార్ శ్రీకారం చుట్టింది. ఈ నేపథ్యంలో బుధవారం 17 కార్పొరేషన్లకు చైర్మన్లతోపాటు వైస్ చైర్మన్లను నియమించింది. తెలంగాణలో నామినేటెడ్ పదవులను భర్తీ చేశారు. వివరాలను టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్ ప్రకటించారు. గొర్రెలు, మేకల అభివృద్ధి సహకార ఫెడరేషన్ చైర్మన్‌గా కొల్లె సరిత తిరుపతయ్య.(జోగులాంబ గద్వాల జిల్లా).వాల్మీకి బోయ సహకార కార్పొరేషన్ చైర్మన్ గా గట్టు తిమ్మప్పలను( జోగులాంబ గద్వాల జిల్లా) నియమించింది.బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ చైర్మన్ – బస్వరాజ్ శ్రీనివాస్.వాషర్‌మెన్ కో–ఆపరేటివ్ కార్పొరేషన్ చైర్మన్ – దాసరిరాజు అజయ్ కుమార్.గీతకార్మికుల కార్పొరేషన్ చైర్మన్ – మోతుకూరి చంద్రశేఖర్ గౌడ్. పెరిక సహకార కార్పొరేషన్ చైర్మన్– దొంగారి వెంకటేశ్వర్లు.మేర సహకార కార్పొరేషన్ చైర్మన్– సంగా వెంకటరాజం.మున్నూరు కాపు సహకార కార్పొరేషన్ చైర్మన్ – బొమ్మ శ్రీరామ్.యాదవ సహకార కార్పొరేషన్ చైర్మన్ – ఎం.రఘునాథ్ యాదవ్.వడ్డెర సహకార కార్పొరేషన్ చైర్మన్ – గుంజ రేణుక నారాయణ.చేనేత అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ –దూదెం వెంకటరమణ.కమ్మ కార్పొరేషన్ చైర్మన్ – బండి రమేష్.పద్మశాలి సహకార కార్పొరేషన్ చైర్మన్ –గూడురు శ్రీనివాస్.భట్టరాజ కోఆపరేటివ్ సొసైటీ ఫెడరేషన్ చైర్మన్– సీహెచ్ బాలరాజు.వెలమ కార్పొరేషన్ చైర్మన్ –జువ్వాది నర్సింగ్‌రావు.లైవ్‌స్టాక్ డెవలప్‌మెంట్ ఏజెన్సీ చైర్మన్ –చరణ్ కౌశిక్ యాదవ్.తెలంగాణ తెలుగు అకాడమీ చైర్మన్ –ప్రొ.వెంకట నారాయణ. తెలంగాణ గ్రామ పంచాయతీ ట్రిబ్యునల్ చైర్మన్ – సూదిని రామిరెడ్డి. గ్రామపంచాయతీ ట్రిబ్యునల్ సభ్యులుగా నగులూరి కృష్ణకుమార్, బూసా వేణుగోపాల్‌ను నియమించారు.జిల్లా వాసులకు రెండు నామినేటెడ్ పదవులు దక్కినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి,టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్ కి జోగులాంబ గద్వాల జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ధన్యవాదాలు తెలియజేశారు.

# ఈవీఎం గోడౌన్ ను పరిశీలించిన జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్




గద్వాల మే 06(విజన్ ఆంధ్ర) జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ సమీపంలో ఉన్న ఈవీఎం గోడౌన్ ను ఈవీఎంల నెలవారి సాధారణ తనిఖీలో భాగంగా బుధవారం కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సందర్శించారు. ఈవీఎంలు, బ్యాలెట్ యంత్రాల విషయంలో అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు, సిబ్బందికి సూచించారు. సందర్శనలో భాగంగా తనిఖీ రిజిస్టర్ లో కలెక్టర్ సంతకాలు చేశారు. ఈ తనిఖీలో ఎన్నికల విభాగం పర్యవేక్షకులు మంజుల, సంబంధిత ఎన్నికల విభాగం అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## యుపియస్సి సివిల్ సర్వీసెస్-2027 ఉచిత కోచింగ్‌కు దరఖాస్తులు ఆహ్వానం

### జిల్లా మైనారిటీస్ సంక్షేమ శాఖ అధికారి అక్బర్ పాషా

గద్వాల మే 06( విజన్ ఆంధ్ర)తెలంగాణ రాష్ట్ర మైనారిటీస్ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో యుపియస్సి. సివిల్ సర్వీసెస్ పరీక్ష–2027 కోసం మైనారిటీ అభ్యర్థులకు ఉచిత కోచింగ్ అందించేందుకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా మైనారిటీస్ సంక్షేమ శాఖ అధికారి అక్బర్ పాషా ఒక ప్రకటనలో తెలిపారు.ఈ కార్యక్రమం ద్వారా మొత్తం 100 మంది మైనారిటీ అభ్యర్థులను ఎంపిక చేసి డిజిటల్ తరగతి గది, ప్రఖ్యాతా అధ్యాపకులు గ్రంథాలయం ఇంటర్నెట్ మరియు వైఫై సౌకర్యంతో (యూపీఎస్సీ సిఎస్సి–27) సమగ్ర శిక్షణను అందించనున్నారు. ఈ శిక్షణకు రిజర్వేషన్ల నియమం ప్రకారం మహిళా అభ్యర్థులకు 33.33% అన్ని రిజర్వ్ కేటగిరీలలో వికలాంగులకు 5% సీట్లు కేటాయించటం జరుగుతుందని తెలిపారు. తల్లిదండ్రుల వార్షిక ఆదాయము రూ.5 లక్షలు మించకూడదు. అభ్యర్థుల ఎంపిక కోసం 14 జూన్ 2026న ఉదయం 10.30 గంటల నుండి మధ్యాహ్నం 12.30 గంటల వరకు జిల్లా కేంద్రంలోని మైనారిటీ గురుకుల బాలికల పాఠశాల నందు స్క్రీనింగ్ పరీక్ష నిర్వహించబడుతుంది.అభ్యర్థులు ప్త్రజూం://ఎివ్.ఎస్త్రస్త్ర.ప్రశీజ.ఙఅ/ "ఎతీవఙం వెబ్‌సైట్ ద్వారా ఈ నెల 31వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు. అర్హులైన ఆసక్తి కలిగిన మైనారిటీ విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి ప్రకటన ద్వారా కోరారు. మరిన్ని వివరాల కోసం 040–23236112 నంబర్ లేదా directormsccctelangana@gmail.com ద్వారా సంప్రదించవలెనని సూచించారు.

# జిల్లా అక్రిడిటేషన్ కమిటీ సమావేశం



నిజామాబాద్, మే 06 :(విజన్ ఆంధ్ర )నిజామాబాద్ జిల్లా అక్రిడిటేషన్ కమిటీ చైర్మన్, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అధ్యక్షతన బుధవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో డీఎంఏసీ మొదటి సమావేశం జరిగింది. కమిటీ సభ్యులు కలెక్టర్ కు పుష్పగుచ్చం అందించి పరిచయం చేసుకున్నారు. 2026 – 2028 కాల వ్యవధికి సంబంధించి అక్రిడిటేషన్ కార్డుల కోసం ఆన్లైన్ లో వచ్చిన దరఖాస్తులను ఈ సమావేశంలో పరిశీలన జరిపారు. 252 జీ.ఓ నిబంధనలకు లోబడి అర్హత కలిగిన దరఖాస్తులకు కమిటీ సభ్యులు ఆమోదం పలుకగా, కమిటీ ఛైర్ పర్సన్, కలెక్టర్ మంజూరు చేశారు. ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాల మేరకు, అర్హులైన జర్నలిస్టులకు జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ ద్వారా అక్రిడిటేషన్ కార్డుల జారీ ప్రక్రియ సజావుగా, పూర్తి పారదర్శకంగా జరగాలని ఈ సందర్భంగా కలెక్టర్ సూచించారు. తదుపరి వచ్చే దరఖాస్తులను కూడా ఇదే తరహాలో క్షుణ్ణంగా పరిశీలించి, అర్హత కలిగిన ప్రతి జర్నలిస్టుకు అక్రిడిటేషన్ కార్డు మంజూరయ్యేలా చూడాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా పౌర సంబంధాల అధికారిణి ఎన్.పద్మశ్రీ, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇన్ఫర్మేషన్ ఇంజినీర్ ఎం.ఉమేష్ చంద్రరావు, ఆర్టీసీ పీ.ఓ పద్మజ, జిల్లా అక్రిడిటేషన్ కమిటీ సభ్యులు ఏ.నర్సింలు, ఆర్.భూపతి, జి.సాయి ప్రసాద్, సీ.హెచ్.జాన్సన్, ఎంఏ.మాజిద్, కే.రాందయానంద్, ఎండీ.గౌస్, ఎల్.బాల్ కుమార్, ఎస్.శ్రీకాంత్, ఎన్.శ్రీనివాస్ పాల్గొన్నారు.

## లంచం తీసుకుంటూ పట్టుబడ్డ ఎస్సై




నిజామాబాద్ మే06:( విజన్ ఆంధ్ర )బోధన్ ఎస్సై భాస్కరాచారి లంచం తీసుకుంటూ పట్టుబడ్డాడు. ఓ వ్యక్తిని కేసులో ఇరికించకుండా ఉండటానికి ఎస్సై రూ.10 వేలు డిమాండ్ చేసినట్లు ఏసీబీ అధికారులు తెలిపారు. అనంతరం దానిని రూ.7వేలకు తగ్గించాడు.సదరు వ్యక్తి బంధువు ఈ విషయమై ఏసీబీ అధికారులకు సమాచారం అందించాడు. బుధవారం స్టేషన్లో ఎస్సైకి ఫిర్యాదుదారు లంచం ఇస్తుండగా ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్గా పట్టుకున్నారు. అనంతరం పోలీస్‌స్టేషన్లో సోదాలు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసి ఆయనను అదుపులోకి తీసుకున్నారు.

## వేసవిలో విద్యార్థుల విజ్ఞాన వికాసానికి 'స్నేహ' హస్తం:-జిల్లా కలెక్టర్ రాజర్షిషా



ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, మే 06, (విజన్ ఆంధ్ర) ఆదిలాబాద్ జిల్లాలో గ్రామీణ ప్రాంత విద్యార్థుల విజ్ఞాన వికాసం కోసం జిల్లా యంత్రాంగం 'స్నేహ వేసవి సెలవుల శిబిరాన్ని' వినూత్నంగా నిర్వహిస్తోందనీ జిల్లా కలెక్టర్ రాజర్షిషా అన్నారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఆయన అధ్యక్షతన ఈ శిబిరాల సన్నాహకాలపై సమన్వయ సమీక్ష సమావేశం జరిగింది. సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, విద్యార్థులు కేవలం పుస్తక పఠనానికే పరిమితం కాకుండా ఆటపాటలు, సృజనాత్మక కార్యక్రమాల ద్వారా విజ్ఞానాన్ని పొందేలా ఈ శిబిరాలను తీర్చిదిద్దినట్లు తెలిపారు. జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ , సెర్ప్ సంయుక్త ఆధ్వర్యంలో, అంతర్జాతీయ సంస్థ యునిసెఫ్ తెలంగాణ ప్రభుత్వ సహకారంతో ఈ శిబిరాలు జరగనున్నాయన్నారు . మారుమూల ప్రాంతాల్లోని విద్యార్థులకు సైతం ఈ శిబిరాలు చేరేలా ప్రత్యేక శ్రద్ధ వహించాలని, గ్రామ స్థాయిలో విస్తృత ప్రచారం కల్పించాలని అధికారులను ఆదేశించారు. అన్ని శాఖల అధికారులు పరస్పర సహకారంతో పనిచేసి ఈ వేసవి శిబిరాలను విజయవంతం చేయాలని, విద్యార్థులు తమ సెలవులను వృధా చేసుకోకుండా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అడిషనల్ కలెక్టర్ రాజేశ్వర్, డీఆర్డీఏ పీడీ రవీందర్, డిహెమ్హెచ్వో నరేందర్ రాథోడ్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## " హైదరాబాద్‌లో ప్రధాని పర్యటన: భద్రతపై ఉన్నతస్థాయి సమీక్ష"



శేరిలింగంపల్లి.మే 6: (విజన్ ఆంధ్ర)భారత ప్రధాని నరేంద్ర మోదీ ఆదివారం (మే 10)న హైదరాబాద్‌కు రానున్న నేపథ్యంలో భద్రతా ఏర్పాట్లు పై సీఎస్ రామకృష్ణారావు వివిధ శాఖల ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ పర్యటన సందర్భంగా హైదరాబాద్ లోని ప్రధాన మార్గాల్లో ట్రాఫిక్ నియంత్రణలు, ఆంక్షలు అమలు చేయడంతో పాటు భారీ బందోబస్తు ఏర్పాటు చేయనున్నారు. పోలీస్, ట్రాఫిక్, ఇంటెలిజెన్స్, జీహెచ్ఎంసీ తో పాటు వివిధ శాఖలు సమన్వయంతో పనిచేయాలని సీఎస్ సూచించారు. ప్రధాని భద్రతకు సంబంధించిన 'బ్లూ బుక్' మార్గదర్శకాలను కచ్చితంగా అమలు చేయాలని, పర్యటన వివరాలను గోప్యంగా ఉంచాలని అధికారులకు స్పష్టం చేశారు. హెచ్ఐసీసీలో జరగనున్న సమావేశ హాలును అధికారులు సందర్శించారు. ఈ సమీక్ష సమావేశంలో డీజీపీ లా అండ్ ఆర్డర్ మహేష్ భగవత్, సైబరాబాద్ సీపీ డాక్టర్ ఎం. రమేష్, రంగారెడ్డి కలెక్టర్ నారాయణరెడ్డి, సైబరాబాద్ మున్సిపల్ కమిషనర్ సృజన, తదితర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## పంట అవశేషాలను కాల్చవద్దు.. జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్



ఖమ్మం, మే-06( విజన్ ఆంధ్ర )పంట అవశేషాలను కాల్చడం వల్ల మంటలు అదుపు తప్పి పక్కనున్న పంటలు,ఆస్తులు, విద్యుత్ లైన్లు దెబ్బతినే ప్రమాదం ఉందని, పశువులకు కూడా ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉందని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పంట అవశేషాలను కాల్చడం వల్ల పర్యావరణానికి, భూసారానికి, రైతుల ఆర్థిక పరిస్థితికి తీవ్ర నష్టం కలుగుతుందని, పంట అవశేషాలను కాల్చవద్దని ఖమ్మం జిల్లాలో మొక్కజొన్న పంట కోత అనంతరం పంట అవశేషాలను విస్తృతంగా కాల్చుతున్న ఘటనలు గమనించబడుతున్నా యని తెలిపారు. పంట అవశేషాలను కాల్చినపుడు కార్బన్ మోనాక్సైడ్, కార్బన్ డయాక్సైడ్, నైట్రోజన్ డయాక్సైడ్, సల్ఫర్ డయాక్సైడ్ వంటి హానికర వాయువులు విడుదలై గాలి కాలుష్యం పెరుగుతుందని, దీని వల్ల ప్రజల్లో శ్వాసకోశ సమస్యలు పెరిగే ప్రమాదం ఉందన్నారు.అలాగే, పంట అవశేషాల దహనం వల్ల నేలలోని సేంద్రియ కర్బనం, నత్రజని, ఫాస్ఫరస్, పొటాష్ వంటి కీలక పోషకాలు నశించి భూసారం తగ్గిపోతుందని, దీని ఫలితంగా రైతులు అధికంగా రసాయన ఎరువులపై ఆధారపడాల్సి రావడంతో ఖర్చులు పెరిగి, దిగుబడి తగ్గుతుందని చెప్పారు.రైతులు పర్యావరణాన్ని కాపాడే విధంగా వ్యవహరించి, పంట అవశేషాలను కాల్చకుండా రోటవేటర్ ద్వారా నేలలో కలియదున్నడం, కంపోస్ట్ లేదా వర్మీ కంపోస్ట్ తయారు చేయడం, పశుగ్రాసంగా వినియోగించడం, మల్చింగ్ పద్ధతులు అనుసరించడం వంటి ప్రత్యామ్నాయాలను అవలంబించాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ ఆ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

## సైబరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ జి సృజన ఐఏఎస్ తో సమీక్ష సమావేశం జరిపిన ఎమ్మెల్యే పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ



శేరిలింగంపల్లి. మే 6: (విజన్ ఆంధ్ర ప్రతినిధి) శేరిలింగంపల్లి నియోజకవర్గంలో నెలకొన్న పలు సమస్యలు మరియు చేపట్టవలసిన పలు అభివృద్ధి పనుల పై శేరిలింగంపల్లి జోన్ జోనల్ కార్యాలయంలో సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ ఐఏఎస్ అధికారి జి. సృజన జోనల్ కమిషనర్ నారాయణ్ అమిత్ మాలెంపాటి తో కలిసి సమీక్షా సమావేశం జరిపిన పీఏసీ చైర్మన్ఈ సందర్భంగా మాట్లాడుతూ శేరిలింగంపల్లి నియోజకవర్గం లో తెలంగాణ రాష్ట్రం లోనే అత్యధిక ప్రజానీకం నివసిస్తున్న ప్రాంతం మరియు అత్యధిక ట్రాఫిక్ ప్రాంతం అని కాలనీ వాసులు ట్రాఫిక్ ఇబ్బందులకు గురవుతున్నారు అని, లింక్ రోడ్ల ను త్వరితగతిన పూర్తి చేయాలని అపర్ణా హిల్ పార్క్ నుండి గంగారాం చెరువు వద్ద హనుమాన్ దేవాలయం వద్ద జాతీయ రహదారికి కలిపే లింక్ రోడ్డు పనులు మరియు ముంబాయి జాతీయ రహదారి(చీఎ 65) దీఎజూా కల్వర్టు నాల నుండి శ్రీ దేవి థియేటర్ రోడ్డు కు కలిపే లింక్ రోడ్డు పనులను ప్రథమ ప్రాధాన్యత గా తీసుకోవాలని, అసంపూర్తిగా మిగిలిపోయిన లింక్ రోడ్ల ను త్వరితగతిన పూర్తి చేసి ట్రాఫిక్ రద్దీని తగ్గించాలని, ప్రజలకు అందుబాటులో కి తీసుకురావాలని కమిషనర్ కి తెలిపారుదీని పై సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ సృజన ఞూా సానుకూలంగా స్పందించడం జరిగినది.

## సొసైటీలు రాజకీయ పునరావాస కేంద్రాలు కావు

### కాంగ్రెస్ ఓటమి భయంతోనే తెరపైకి నామినేటెడ్ ప్రస్తావన రైతుల శ్రేయస్సు కోసం నిరంతరం పని చేస్తా పీఏసీఎస్ ఛైర్మన్ యశ్వంత్ రెడ్డి



టేక్మాల్ మే 6: విజన్ ఆంధ్రసొసైటీలు రాజకీయ పునరావాస కేంద్రాలు కావని, నామినేటెడ్ పదవులు సొసైటీలో తగదని పీఏసీఎస్ ఛైర్మన్ యశ్వంత్ రెడ్డి పేర్కొన్నారు. 597జీవోపై రాష్ట్ర వ్యాప్తంగా హైకోర్టును ఆశ్రయించడంతో పాత పాలకవర్గాన్నే కొనసాగించాలని తీర్పు ఇచ్చింది. ఈ నేపథ్యంలో జిల్లా సొసైటీ అధికారుల ఉత్తర్వుల మేరకు ఛైర్మన్ గా యశ్వంత్ రెడ్డి, పాలకవర్గం బాధ్యతలను స్వీకరించింది. బాధ్యతలు స్వీకరించిన అనంతరం శాలువాలు, పూలమాలలతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సొసైటీలు రాజకీయ పునరావాస కేంద్రాలు కావని, కేవలం రైతుల ప్రయోజనాల కోసమే పని చేయాలని అన్నారు. నామినేట్ పద్ధతిలో పదవులను కట్టబెడితే సొసైటీలు నిర్వీర్యమవుతాయన్నారు. అవసరమైతే సొసైటీలకు ఎన్నికలు నిర్వహించాలి తప్ప నామినేట్ పద్ధతి సరైంది కాదన్నారు. రైతుల నుంచి కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకత ఉన్న కారణంగా ఎన్నికలు నిర్వహిస్తే ఓడిపోతామనే భయంతోనే తెరపైకి నామినేటెడ్ ప్రస్తావనను తీసుకువచ్చిందన్నారు. రైతుల సభ్యత్వంతో కొనసాగుతున్న సొసైటీల్లో నామినేటెడ్ పదవులకు స్థానం లేదన్నారు. అధికారుల పాలనలో కనీసం రైతులు రుణాలు పొందడం కూడా కష్టంగా ఉంటుందన్నారు. వరి కోతల సీజన్ లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూస్తామన్నారు. కొనుగోలు కేంద్రాల్లో ఏమైనా ఇబ్బందులు ఎదురైతే నేరుగా తనను సంప్రదించాలని సూచించారు. తమ పాలకవర్గం సహకారంతో మరింత ముందుకెళ్తామన్నారు. పాలకవర్గం పూర్తి స్థాయిలో సహకరిస్తే గతంలో నిలిచిపోయిన సొసైటీ పెట్రోల్ పంపును మళ్లీ అందుబాటులోకి తీసుకువస్తామన్నారు. సొసైటీల న్యాయం కోసం పోరాడిన అడ్వకేట్ బుచ్చిరెడ్డికి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు శ్రీశైలం, శ్రీరాములు, చందర్, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు భక్తుల వీరప్ప, మాజీ జడ్పీటీసీ ముక్తార్, మాజీ ఎంపీటీసీ సిద్దయ్య, మాజీ సర్పంచ్ లు సత్యనారాయణ, సాయిలు, శ్రీనివాస్, నాయకులు అడివప్ప, సలీం, భాస్కర్, రమేష్ నాయక్, రవి, శ్రీనివాస్, సీఈవో వేణుగోపాల్, సాయిలు, రైతులు, తదితరులు ఉన్నారు.

## గజలరామారం అభివృద్ధి పనుల్లో వేగం: జోనల్ కమిషనర్ క్షేత్రస్థాయి పరిశీలన

### క్రీడా ప్రాంగణం, నివాస సముదాయాల్లో మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి



గాజులరామారం, మే 6 (విజన్ ఆంధ్ర):గజలరామారం సర్కిల్ పరిధిలో కొనసాగుతున్న వివిధ ప్రజా ప్రయోజన పనులను జోనల్ కమిషనర్ బుధవారం క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా పనుల నాణ్యతలో రాజీ పడకుండా, నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రధానంగా పర్యావరణ పరిరక్షణ, ప్రజారోగ్యం, నిరుపేదల వసతులపై ఆయన దిశానిర్దేశం చేశారు. క్రీడా ప్రాంగణంలో 'హరిత హారం'.. పర్యావరణ హితంగా ఆధునీకరణస్థానిక క్రీడా ప్రాంగణంలో జరుగుతున్న ఆధునీకరణ పనులను కమిషనర్ పరిశీలించారు. క్రీడాకారులు, సందర్శకుల కోసం ఆహ్లాదకరమైన పచ్చని నడక దారులను' ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ హరిత వనాలు క్రీడా ప్రాంగణానికి "ఊపిరితిత్తులు"గా పనిచేస్తూ స్వచ్ఛమైన గాలిని అందిస్తాయని ఆయన పేర్కొన్నారు. మిగిలి ఉన్న నిర్మాణ పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి, ఈ కేంద్రాన్ని ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. డబుల్ బెడ్రూమ్ ఇళ్ల కాలనీలో సామాజిక వసతులుపేదల కోసం నిర్మించిన రెండు పడక గదుల ఇళ్ల కాలనీలో నివాసితుల సౌకర్యార్థం చేపట్టే పనులపై ఆయన సమీక్ష నిర్వహించారు. కేంద్ర ఉద్యానవనం: కాలనీలోని ఖాళీ స్థలాన్ని సుందరమైన ఉద్యానవనంగా తీర్చిదిద్దాలని ఆదేశించారు. ఓపెన్ జిమ్: ప్రజల ఆరోగ్యాన్ని కాంక్షిస్తూ కాలనీలో బహిరంగ వ్యాయామ పరికరాలను అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. చిల్డ్రన్స్ పార్క్: చిన్నారుల కోసం సురక్షితమైన క్రీడా పరికరాలను ఏర్పాటు చేసి, వారి వినోదానికి ప్రాధాన్యత ఇవ్వాలని స్పష్టం చేశారు. కుంట పరిరక్షణ, మురుగునీటి నివారణజలమండలి ఉన్నతాధికారులతో కలిసి యు.ఎం.సి.సి. కుంటను కమిషనర్ సంయుక్తంగా తనిఖీ చేశారు. చెరువులోకి మురుగునీరు చేరకుండా అడ్డుకట్ట వేయాలని, చెరువు కట్టలను పటిష్టం చేసి పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేయాలని అధికారులకు సూచించారు. బహుళార్థ సాధక ఫంక్షన్ హాల్ సిద్ధంప్రజల సామాజిక అవసరాల కోసం నిర్మించిన బహుళార్థ సాధక ఫంక్షన్ హాల్‌ను సందర్శించిన కమిషనర్, అక్కడ జరుగుతున్న అంతర్గత అలంకరణ పనులను పరిశీలించారు. ఈ భవనం ప్రజలందరికీ ఉపయోగపడేలా, నిరంతరం నిర్వహణలో ఉండేలా చూడాలని అధికారులను ఆదేశించారు. అధికారుల చొరవతో గజలరామారం సర్కిల్ ఇప్పుడు ఆదర్శవంతమైన అభివృద్ధికి బాటలు వేస్తోంది. పర్యావరణహితమైన మౌలిక వసతుల కల్పనలో కమిషనర్ తీసుకుంటున్న నిర్ణయాలపై సర్వత్రా ప్రశంసలు వ్యక్తమవుతున్నాయి.

## మానవత్వం మంటగలిసిన 'ఆడపడుచు' ప్రేమ

### పసికందు కిడ్నాప్ మిస్టరీని 48 గంటల్లో ఛేదించిన సూరారం పోలీసులు! తల్లి ఒడికి చేరిన ఆరు నెలల చిన్నారి.. ఐదుగురు నిందితుల అరెస్ట్ సీసీ కెమెరాల నిఘాలో దొరికిపోయిన కిడ్నాపర్లు.. డీసీపీ కోటిరెడ్డి వెల్లడ



సూరారం, మే 6 (విజన్ ఆంధ్ర): కన్నప్రేమను కాదని, మరో ఇంట్లో ఆనందం నింపాలనే వికృత ఆలోచనతో ఆరు నెలల పసిగుడ్డును తస్కరించిన కిడ్నాప్ ముఠా గుట్టును సూరారం పోలీసులు రట్టు చేశారు. కేవలం 48 గంటల వ్యవధిలోనే సాంకేతిక పరిజ్ఞానంతో నిందితులను వేటాడి పట్టుకున్నారు. చిన్నారిని సురక్షితంగా రక్షించి తల్లికి అప్పగించడంతో పాటు, ఈ ఘాతుకానికి పాల్పడిన ముగ్గురు నిందితులు, ఇద్దరు మైనర్లను కటకటాల వెనక్కి పంపారు. ఈ నేపథ్యంలో బుధవారం సూరారం పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కుత్బుల్లాపూర్ జోన్ డీసీపీ ఎన్. కోటి రెడ్డి ఐపీఎస్ కేసు వివరాలను వెల్లడించారు.

అర్ధరాత్రి ఘోరం: నిద్రపోతున్న తల్లి పక్క నుండే అపహరణ

ఈ నెల 4వ తేదీ తెల్లవారుజామున సుమారు 2:00 గంటల సమయంలో సూరారంలోని మల్లారెడ్డి ఆసుపత్రి ఎదురుగా ఫుట్‌పాత్‌పై నవనీత అనే మహిళ తన ఆరు నెలల బిడ్డతో కలిసి నిద్రిస్తోంది. గాఢ నిద్రలో ఉన్న సమయంలో నిందితులు మెల్లగా పసికందును ఎత్తుకెళ్లారు. ఉదయం కళ్ళు తెరిచి చూసేసరికి బిడ్డ కనిపించకపోవడంతో ఆ తల్లి గుండె పగిలేలా విలపించింది. వెంటనే బాధితురాలు పోలీసులను ఆశ్రయించగా, సూరారం పోలీసులు జతీ.చీశీ.347/2026 ఖ/రా. 137(2) తీ/ష 3(5) దీచీూ కింద కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

పోలీసుల మెరుపు వేగం.. 48 గంటల ఆపరేషన్

కేసు తీవ్రతను గమనించిన సైబరాబాద్ డీసీపీ కోటి రెడ్డి మార్గదర్శకత్వంలో ఏసీపీ బాలా గంగిరెడ్డి, సూరారం ఇన్‌స్పెక్టర్ ఎన్. సుధీర్ కృష్ణ నేతృత్వంలో నాలుగు ప్రత్యేక బృందాలు రంగంలోకి దిగాయి. ఘటనా స్థలంలోని సీసీటీవీ ఫుటేజీలను క్షుణ్ణంగా పరిశీలించిన పోలీసులకు నిందితులు రాజేంద్రనగర్ వైపు వెళ్లినట్లు ఆధారాలు దొరికాయి. పక్కా సమాచారంతో మంగళవారం రాత్రి 11:40 గంటల సమయంలో రాజేంద్రనగర్ డైరీ ఫార్మ్ సమీపంలోని రాయల్ హయత్ ఫంక్షన్ హాల్ వద్ద నిందితులను చుట్టుముట్టి చిన్నారిని రక్షించారు.

విస్తుపోయే నిజం: ఆడపడుచు కోసం 'తల్లి'కి తీరని వేదన!

పోలీసుల విచారణలో నిందితులు నేరాన్ని అంగీకరించారు. ప్రధాన నిందితురాలు శ్రీదేవికి తన ఆడపడుచుకు పిల్లలు లేరనే బాధ ఉంది. ఎలాగైనా ఆమెకు ఒక బిడ్డను తెచ్చి ఇచ్చి సంతోష పెట్టాలని నిశ్చయించుకుంది. ఈ క్రమంలో:మే 3న రెక్కీ: మల్లారెడ్డి ఆసుపత్రి వద్ద నిద్రిస్తున్న వారిలో ఆడపిల్ల ఎక్కడ ఉందో ముందుగానే రెక్కీ నిర్వహించారు. పక్కా స్కెచ్: అదే రోజు రాత్రి 9 గంటలకే అక్కడికి చేరుకుని మాటు వేశారు. అర్ధరాత్రి తల్లి నిద్రలోకి జారుకోగానే బిడ్డను ఎత్తుకుని బైక్ పై పరారయ్యారు. బోనులో నిందితులు – స్వాధీనం చేసుకున్న సొత్తుఅరెస్ట్ అయి వారిలో మైలార్‌దేవ్‌పల్లికి చెందిన ప్రధాన నిందితురాలు శ్రీదేవి (35), రాజేంద్రనగర్‌కు చెందిన కార్తీక్ అలియాస్ సోను (18), జాన్సన్ (24) తో పాటు ఇద్దరు మైనర్లు (జజూ) ఉన్నారు. వారి వద్ద నుండి కిడ్నాప్‌కు వినియోగించిన ఖాా 39 ఎ 8346 నంబర్ గల బైక్, 5 మొబైల్ ఫోన్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

సమయస్ఫూర్తితో వ్యవహరించి చిన్నారి ప్రాణాలను కాపాడిన పోలీస్ బృందాన్ని ఉన్నతాధికారులు, స్థానికులు ప్రత్యేకంగా అభినందించారు.

## నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పనే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం:జిల్లా కలెక్టర్ రాజర్షి షా



ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, మే 06, (విజన్ ఆంధ్ర) నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పనే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షిషా అన్నారు. రాష్ట్ర క్రీడలు, యువజన సేవల శాఖ ఆధ్వర్యంలో బుధవారం తెలంగాణ మైనారిటీ గురుకుల బాలికల పాఠశాలలో నిర్వహించిన భారీ జాబ్ మేళా కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, నిరుద్యోగ యువతకు స్థానికంగానే ఉపాధి అవకాశాలను కల్పించాలనే సంకల్పంతో ప్రభుత్వం ఇలాంటి మెగా జాబ్ మేళాలను నిర్వహిస్తోందని తెలిపారు. యువత కేవలం ప్రభుత్వ ఉద్యోగాల కోసమే వేచి చూడకుండా, ప్రైవేటు రంగంలో ఉన్న అపారమైన అవకాశాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా స్థిరపడాలని ఆకాంక్షించారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో సాంకేతిక నైపుణ్యాలు ఎంతో కీలకమని, చదువుతో పాటు కమ్యూనికేషన్ స్కిల్స్, వృత్తిపరమైన మెళకువలను పెంపొందించుకుంటే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని యువతకు దిశానిర్దేశం చేశారు. నియామక పత్రాలు అందుకున్న వారు క్రమశిక్షణతో ఉన్నతంగా స్థిరపడాలన్నారు. అంతకుముందు వివిధ కంపెనీలు ఏర్పాటు చేసిన స్టాల్‌లను క్షేత్రస్థాయిలో పరిశీలించి, కంపెనీ ప్రతినిధులతో మాట్లాడి ఎంపిక ప్రక్రియ గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులకు నియామక పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అడిషనల్ కలెక్టర్ రాజేశ్వర్, మున్సిపల్ చైర్ పర్సన్ బండారి అనూష, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, జిల్లా యువజన క్రీడల అధికారి శ్రీనివాస్, ఉపాధి కల్పన అధికారి మిల్కా, యువత, నిరుద్యోగులు, జిల్లా అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## మౌలాలి డివిజన్ లో కాంగ్రెస్ నాయకులు పాదయాత్ర



మల్కాజిగిరి, మే 6, (విజన్ ఆంధ్ర): మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు ఆదేశాల మేరకు బుధవారం 186 మౌలాలి డివిజన్ లో కాంగ్రెస్ నాయకులు పాదయాత్ర నిర్వహించారు. ఇందులో భాగంగా ఎం జె కాలనీ, గాయత్రి నగర్ ప్రాంతాల్లో పర్యటించి, ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ,మ ముఖ్యంగా రోడ్లు, బోర్‌వెల్ సమస్యలపై పరిశీలించి, సంబంధిత అధికారులతో చర్చించి త్వరలోనే పరిష్కారం చేస్తామని ప్రజలకు భరోసా నిచ్చారు. ఈ కార్యక్రమానికి 186 డివిజన్ ప్రెసిడెంట్ పోతుల వినోద్ యాదవ్, జనరల్ సెక్రెటరీ వకీల్ సలీం, కాంగ్రెస్ సీనియర్ నాయకులు యూసుఫ్, మంద భాస్కర్ చందు, రైముద్దీన్ రాజేందర్ నర్సింగ్ రావు ప్రేమ్, షకీల్, పాండురంగ చారి,మల్కాజ్గిరి యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ అజయ్, దేవ సాయి, యాకూబ్, సాయికృష్ణ, కాలనీవాసులు ప్రసాద్, అనిల్, సాయిబాబు, అశోక్, మల్లికార్జున్ యాదవ్, సాగర్ యాదవ్, అఖిల్ చారి, రాహుల్ పాల్గొన్నారు

## డ్రోన్ సాంకేతికతతో వ్యవసాయంలో విప్లవాత్మక మార్పులు:జిల్లా కలెక్టర్ రాజర్షి షా




ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, మే 06, (విజన్ ఆంధ్ర) దేశంలో ఎక్కడా లేని విధంగా వ్యవసాయ రంగంలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవడం ద్వారా రైతులు తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలను ఆర్జించవచ్చని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అన్నారు. బుధవారం ఆదిలాబాద్ జిల్లా తాంసి మండలం పొన్నారి గ్రామంలో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం, భారత వ్యవసాయ పరిశోధనా మండలి సంయుక్తంగా కృషి విజ్ఞాన కేంద్రం నిర్వహించిన "డ్రోన్ సాంకేతికత ద్వారా నువ్వుల విత్తే విధానం" ప్రదర్శనను ఆయన పరిశీలించి వివరాలను వివరాలపై ఆరా తీశారు . ఈ సందర్భంగా డ్రోన్ ద్వారా విత్తనాలు చల్లే ప్రక్రియను ఆయన స్వయంగా పరిశించి, డ్రోన్ ఏ విధంగా పని చేస్తుంది, విత్తనాలను ఎంత వేగంగా, ఎంత సమానంగా చల్లుతుంది అనే అంశాలపై శాస్త్రవేత్తలు కలెక్టర్ కు వివరించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, సాంప్రదాయ పద్ధతుల్లో విత్తనాలు విత్తడం వల్ల సమయం, శ్రమతో పాటు విత్తనాల వృథా ఎక్కువగా ఉంటుందని, డ్రోన్ల వాడకం ద్వారా వీటిని సమర్థవంతంగా అధిగమించవచ్చని అన్నారు. డ్రోన్ల ద్వారా విత్తనాలు చల్లడం, మందుల పిచికారీ చేయడం వల్ల కూలీల కొరత సమస్య తీరడమే కాకుండా, సాగు ఖర్చు గణనీయంగా తగ్గుతుందని వివరించారు. వినూత్న ఆవిష్కరణలను రైతులకు చేరువ చేసేందుకు జిల్లా యంత్రాంగం, కృషి విజ్ఞాన కేంద్రం నిరంతరం కృషి చేస్తున్నాయని, రైతులు ఈ తరహా ఆధునిక యంత్రాలను వినియోగించుకోవాలని సూచించారు. 2025-26 ఆర్థిక సంవత్సరానికి గానూ ఖర్చు తక్కువతో కూడిన పరిష్కారాలను రైతులకు చూపేందుకు ఈ క్షేత్రస్థాయి ప్రదర్శన ఎంతగానో దోహదపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఇచ్చోడ ఆత్మ చైర్మన్ కౌడాల నారాయణ, ప్రొఫెసర్ జయశంకర్ యూనివర్సిటీ శాస్త్రవేత్త రాంగోపాల్ వర్మ, హకా మేనేజర్ వెంకటేశ్వర్లు, జేడీఏ శ్రీధర్ స్వామి, గ్రామ సర్పంచ్ భూమన్న, రైతు కేమ లక్ష్మణ్, ఏవో రవీందర్, పలువురు శాస్త్రవేత్తలు, రైతులు పాల్గొన్నారు.

## రూ.3 కోట్లతో ఉబ్బ చెరువు వద్ద డ్రైనేజీ ప్రత్యేక పైప్ లైన్..

సదాశివపేట: ఉబ్బ చెరువు వద్ద డ్రైనేజీ వాటర్ చెరువులో కలవకుండా రూ.3 కోట్లు వెచ్చించి ప్రత్యేక పైప్ లైన్ ఏర్పాటు చేయనున్నట్లు టీజీ ఐఐసీ చైర్ పర్సన్ నిర్మల జగ్గారెడ్డి తెలిపారు. సదాశివపేట పట్టణంలో మంగళవారం పలు అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అమృత్ 2ఓ లో భాగంలో సుమారు రూ. 3 కోట్లతో ఉబ్బ చెరువు వద్ద డ్రైనేజీ వాటర్ చెరువులో కలవకుండా పైప్ లైన్ వేయనున్నట్లు తెలిపారు. ఇదిలా ఉండగా సదాశివపేట మార్కెట్ యార్డులో వడ్ల కొనుగోలు కేంద్రాన్ని నిర్మల ప్రారంభించారు. అలాగే ఫయాజ్‌నగర్‌లోని నూతన ట్రాన్స్ఫారం కోసం టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి సొంత నిధులు అందిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో సీడీసీ చైర్మన్ రామ్ రెడ్డి, సదాశివపేట మున్సిపల్ చైర్ పర్సన్ మునిపల్లి అంజమ్మ సత్యనారాయణ, వైస్ చైర్ పర్సన్ రేణుక చిరు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కంది కృష్ణ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సిద్ధన్న, టౌన్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ పట్లూరి నాగరాజు గౌడ్, మున్సిపల్ కౌన్సిలర్లు వాజిద్, దుబాయ్ వాజిద్, సజ్జు బాయ్, నర్సింలు మున్సిపల్ కమిషనర్ శివాజీ, మున్సిపాల్ ఇంజనీర్ రాజేష్, కో ఆప్షన్ సభ్యులు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, పట్టణ కాంగ్రెస్ నాయకులు మండల నాయకులు, కార్యకర్తలు, కాంట్రాక్టర్ తదితరులు పాల్గొన్నారు.

## రక్తసంబందీకుల నుండి చట్టపరమైన దత్తత ఇచ్చిన కలెక్టర్



కరీంనగర్ (విజన్ ఆంధ్ర బ్యూరో). మే.06 బుధ వారం రోజున పిల్లలు లేని దంపతులకు రక్త సంబంధీకుల నుండి చట్టపరమైన దత్తతను జిల్లా కలెక్టర్ చిత్ర మిశ్రా చేతుల మీదుగా ఇచ్చారు. మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ-మిషన్ వాత్సల్య అధ్వర్యంలో కరీంనగర్ కు చెందిన పిల్లలు లేని ఇద్దరు వేర్వేరు దంపతులకు వారి రక్త సంబందీకుల నుండి పాప మరియు బాబు ను చట్ట పరమైనదత్తత ఉత్తర్వులతో దత్తత తీసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ పిల్లలు లేని దంపతులు చట్టబద్ధమైన దత్తత తీసుకోవాలని అన్నారు. దత్తత, రక్త సంబంధీకుల నుండి దత్తత తీసుకోవాలనుకునే వారు జిల్లా పరిషత్ లోని జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయంలో సంప్రదించగలరు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి శ్రీమతి యం. సరస్వతి ,జిల్లా బాలల పరిరక్షణ అధికారి (డిసిపిఓ) దుర్దాన పర్వీన్,జఔజ చైర్ పర్సన్ ధనలక్ష్మి,లీగల్ కమ్ ప్రొబేషన్ ఆఫీసర్ రాజు మరియు డేటా అనలిస్ట్ యం.రాజ్ కుమార్ పాల్గొన్నారు.

# ప్రజా పంపిణీ వ్యవస్థను పటిష్టం చేయాలి

## వంట గ్యాస్ ధరలను తక్షణమే తగ్గించాలి

పాల్వంచ ప్రతినిధి మే6. (విజన్ ఆంధ్ర)నిత్యావసర వస్తువుల ధరల నియంత్రణకు ప్రభుత్వం చర్యలు చేపట్టాలిసిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాథంపాల్వంచ: ప్రజా పంపిణీ వ్యవస్థను పటిష్టం చేయడంతో పాటు విపరీతంగా పెరిగిన వంట గ్యాస్ ధరలను తక్షణమే తగ్గించాలని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాథం డిమాండ్ చేశారు. సిపిఐ పాల్వంచ మండల, పట్టణ సమితి ఆధ్వర్యంలో రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా బుధవారం స్థానిక చంద్ర రాజేశ్వరరావు భవన్ వద్ద నుండి ప్రదర్శనగా అంబేద్కర్ సెంటర్ చేరుకొని ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాల వల్ల సామాన్య మానవుడిపై ఆర్థిక భారం విపరీతంగా పెరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా ఇంధన ధరలను నియంత్రించడంలో పాలకులు పూర్తిగా విఫలమయ్యారని, దీని ప్రభావం నిత్యావసర వస్తువుల ధరలపై పడి పేద, మధ్యతరగతి ప్రజల బతుకు భారంగా మారుతోందని విమర్శించారు. గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలను వెంటనే తగ్గించకుంటే రానున్న రోజుల్లో ప్రజా ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ప్రజాపంపిణీ వ్యవస్థను అటకెక్కించి పేదల నోటికాడ కూడును లాగేస్తున్నారని, వెంటనే పంపిణీ వ్యవస్థను పటిష్టం చేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను అయన డిమాండ్ చేశారు. ప్రజల ప్రాథమిక అవసరాలను హక్కుగా గుర్తించి నెరవేర్చాల్సింది పోయి, వాటిని వ్యాపార వస్తువులుగా మార్చడం సిగ్గుచేటన్నారు. వరి, మొక్కజొన్న పంటలు తక్షణమే ఎటువంటి షరతులు లేకుండా కొనుగోలు




చేయాలని సరిపడా బస్తాలు అందుబాటులో ఉంచాలని డిమాండ్ చేశారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రతి ఒక్కరూ ఐక్యంగా పోరాడాల్సిన అవసరం ఉందని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అడుసుమిల్లి సాయిబాబా, వీసంశెట్టి పూర్ణచంద్రరావు, ఉప్పుశెట్టి రాహుల్, జిల్లా సమితి సభ్యులు, 44డివి జన్ కార్పొరేటర్ వీసంశెట్టి విశ్వేశ్వరరావు, వీసంశెట్టి పద్మజ, అన్నారపు వెంకటేశ్వర్లు, నిమ్మల రాంబాబు, శనగారపు శ్రీనివాసరావు, మన్నెం వెంకన్న, జకరయ్య, గొర్ల నరేష్, పునుకుల సర్పంచ్ వజా కృష్ణవేణి నాగారం కాలనీ సర్పంచ్ తేజవత్ వినోద్, గౌతమి కృష్ణ, యాకయ్య, వేములపల్లి శ్రీనివాసరావు, కోటి తిరుపతయ్య, ప్రేమ, మేక రాంబాబు, గూగులోత్ రాములు, వాడే లక్ష్మి, పుష్ప వజ్జా రాజేశ్వరి, వజ్జా లక్ష్మి, ఆదిలక్ష్మి, గడల తిరుపతమ్మ, కమటం ఈశ్వరమ్మ, సమ్మక్క, వెంకటమ్మ, అల్లి వెంకటేశ్వర్లు, వెంకన్న, సంజీవరావు, ఎస్కే కరీం కోమటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## చెక్‌పోస్ట్‌ల వద్ద విధులు నిర్వహించే సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి కలెక్టర్ కె. హరిత



అసిఫాబాద్ విజన్ ఆంధ్ర మే 6: చెక్‌పోస్ట్‌ల వద్ద విధులు నిర్వహించే సిబ్బంది అప్రమత్తంగా ఉండి ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని జిల్లా కలెక్టర్ కె. హరిత అన్నారు . బుధవారం సిర్పూర్ (టి) మండలం పెద్దబండ వద్ద ఏర్పాటు చేసిన తనిఖీ కేంద్రాన్ని ఆమె ఆకస్మికంగా సందర్శించి రిజిస్టర్లను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రస్తుతం జిల్లాలో యాసంగి వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ కొనసాగుతున్న నేపథ్యంలో పక్క రాష్ట్రాల నుంచి వరి ధాన్యం అక్రమంగా రవాణా అయ్యే అవకాశాలు ఉన్నాయని అన్నారు . సిబ్బంది వాహనాలను తనిఖీ చేసి పత్రాలను పరిశీలించాలని అన్నారు . అలాగే ఇతర ప్రాంతాల నుంచి మత్తు పదార్థాల అక్రమ రవాణా జరిగే అవకాశం ఉన్నందున సిబ్బంది మరింత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. రాబోయే ఖరీఫ్ సీజన్‌లో జిల్లాలో విస్తృతంగా పత్తి సాగు ఉండే అవకాశము ఉన్నదున ప్రభుత్వం నిషేధించిన పత్తి విత్తనాలు, గడ్డి మందుల రవాణ జరిగే అవకాశము ఉన్నందున విస్తృత్రంగా తనిఖీలు చేపట్టాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రవాణా శాఖ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక రైతు వారోత్సవాలను విజయవంతం చేయండి: జిల్లా కలెక్టర్ రాజర్షి షా

ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, మే 06, (విజన్ ఆంధ్ర) రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో ఈ నెల 4 నుండి 9వ తేదీ వరకు నిర్వహిస్తున్న "రైతు వారోత్సవాలను" రైతులు, అధికారులు సమన్వయంతో విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా పిలుపునిచ్చారు. బుధవారం ఆదిలాబాద్ జిల్లా తాంసి మండలం హాస్నాపూర్ గ్రామ రైతు వేదికలో నిర్వహించిన ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక రైతు వారోత్సవాల కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, క్షేత్రస్థాయిలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకోవడానికి, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి రైతు దరికి చేర్చడానికి ఈ వారోత్సవాలు ఒక గొప్ప వేదికగా నిలుస్తాయని తెలిపారు. మారుతున్న కాలానికి అనుగుణంగా రైతులు సంప్రదాయ పద్ధతులను వీడి, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలని సూచించారు. ముఖ్యంగా వ్యవసాయంలో డ్రోన్ల వినియోగాన్ని అలవర్చుకోవడం ద్వారా సమయం ఆదా అవ్వడమే కాకుండా, సాగు ఖర్చులు గణనీయంగా తగ్గుతాయని వివరించారు. వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం ఈ వారోత్సవాలను రూపొందించాలన్నారు. రైతులు కేవలం సంప్రదాయ పంటలకే పరిమితం కాకుండా, మార్కెట్లో మంచి డిమాండ్ ఉన్న ఉద్యానవన పంటలు, ఇతర



ప్రత్యామ్నాయ పంటల వైపు మొగ్గు చూపాలని కోరారు. ఇందుకు అవసరమైన పూర్తి సాంకేతిక సహకారాన్ని, సలహాలను జిల్లా యంత్రాంగం తరపున అందిస్తామని హామీ ఇచ్చారు. జిల్లాలోని అన్ని మండలాల్లో వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి, రైతులకు అవసరమైన విత్తనాలు, ఎరువులు, సాగు సలహాలను ఎప్పటికప్పుడు అందించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం వ్యవసాయ యంత్రాలు, డ్రోన్ల ప్రదర్శన, పశు సంవర్ధక, ఉద్యానవన శాఖల స్టాళ్లను కలెక్టర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్ స్వామి, సర్పంచ్ లింగారెడ్డి, ఎంపీఓ అవినాష్, ఐడీఎఫ్‌సీ బ్యాంకు మేనేజర్ భూమ్ రెడ్డి, ఏఓ రవీందర్, వివిధ శాఖల అధికారులు, రైతులు పాల్గొన్నారు.

## వైకల్యాన్ని జయించి పదో తరగతిలో సత్తా చాటిన సాయి చరణ్: జిల్లా కలెక్టర్ రాజర్షి షా అభినందనలు

ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి , మే 06, (విజన్ ఆంధ్ర) శారీరక వైకల్యం ఆశయానికి అడ్డంకి కాదని పట్టుదలతో నిరూపించిన విద్యార్థి మార్కొండు సాయి చరణ్‌ను ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా ప్రత్యేకంగా అభినందించారు. బుధవారం కలెక్టరేట్ కార్యాలయంలో కలెక్టర్‌ను సాయి చరణ్ మర్యాదపూర్వకంగా కలిశారు. గతంలో జరిగిన ఒక విద్యుత్ ప్రమాదంలో రెండు చేతులను కోల్పోయినప్పటికీ, అధైర్యపడకుండా చదువును కొనసాగించి పదో తరగతి ఫలితాల్లో 417 మార్కులు సాధించిన సాయి చరణ్ ప్రతిభను ఈ సందర్భంగా కలెక్టర్ కొనియాడారు. ఆదిలాబాద్ పట్టణం శాంతినగర్‌కు చెందిన పొచ్చన్న కుమారుడైన సాయి చరణ్, స్థానిక సీ.బీ.ఆర్ మోడల్ స్కూల్‌లో పదో తరగతి పూర్తి చేశాడు. విధి వంచించినా, ప్రకృతి వైపరీత్యం తన చేతులను దూరం చేసినా.. ఆత్మవిశ్వాసాన్నే పెట్టుబడిగా మలచుకున్నాడు. ఎవరి సహాయం లేకుండా, తల్లిదండ్రుల ప్రోత్సాహం మరియు గురువుల సహకారంతో పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి అందరినీ ఆశ్చర్యపరిచాడు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. సాయి చరణ్ సాధించిన విజయం సామాన్యమైనది కాదని, జిల్లాలోని విద్యార్థులందరికీ



అతను ఒక గొప్ప స్ఫూర్తిప్రదాత అని అన్నారు. వైకల్యం అనేది శరీరానికే పరిమితమని, మనసులో దృఢ సంకల్పం ఉంటే ఏదైనా సాధించవచ్చని చరణ్ నిరూపించాడన్నారు. ఆయన భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షిస్తూ, జిల్లా యంత్రాంగం తరపున అతడికి పూర్తి మద్దతు ఉంటుందని కలెక్టర్ హామీ ఇచ్చారు.

# భూ రికార్డులపై సమగ్ర శిక్షణ

- భూమి చట్టాలు, రికార్డులపై పోలీస్ శాఖకు అవగాహన కల్పించిన రెవెన్యూ అధికారి నలందప్రియ
- భూమాఫియా మోసాలపై తీసుకోవాల్సిన చర్యలపై దిశానిర్దేశం
- కొనుగోలుదారులు తప్పనిసరిగా సరిచూసుకోవాల్సిన పత్రాలపై వివరాలు
- విలేజ్ మ్యాప్, టిప్పన్, సేత్వార్ వంటి ప్రాథమిక రికార్డుల వివరణ
- వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా పోలీసు అధికారులకు శిక్షణ కార్యక్రమం
- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన




ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి మే 06, (విజన్ ఆంధ్ర) జిల్లాలో భూమి కొనుగోలు, విక్రయాలకు సంబంధించిన చట్టాలు, రెవెన్యూ రికార్డులు మరియు భూమాఫియా నేరాల నివారణపై అవగాహన కల్పించేందుకు జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఆధ్వర్యంలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా శిక్షణ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో రెవెన్యూ శాఖ తరపున ఆదిలాబాద్ జిల్లా భీంపూర్ తహసీల్దార్ నలంద ప్రియ పాల్గొని పోలీసు అధికారులకు సమగ్ర శిక్షణ అందించారు. భూమి యాజమాన్య చరిత్ర, గతంలో అమల్లోకి వచ్చిన భూ చట్టాలు, వాటి పరిమితులపై వివరించారు. అదేవిధంగా పాస్‌బుక్, టైటిల్ డీడ్, పట్టాదార్ పాస్‌బుక్, పహాని (అడంగల్), ఎంకంబరెన్స్ సర్టిఫికేట్ వంటి ముఖ్య రికార్డుల ప్రాముఖ్యతను తెలియజేశారు. విలేజ్ మ్యాప్, టిప్పన్, సేత్వార్ వంటి ప్రాథమిక రికార్డులను పరిశీలించడం అవసరమని సూచించారు. భూమాఫియా నేరస్తులు చేసే మోసాలు, ముఖ్యంగా నకిలీ పత్రాలు, జిపిఎ దుర్వినియోగం వంటి అంశాలపై అవగాహన కల్పించి, వాటిని అరికట్టేందుకు తీసుకోవాల్సిన చర్యలను వివరించారు. ట్రైబల్ మరియు ఏజెన్సీ భూములు, ల్యాండ్ సీలింగ్ యాక్ట్, ఇనాం రద్దు చట్టాలు, భూధాన్ భూములు, అసైన్ చేసిన భూములపై కూడా పూర్తి అవగాహన కల్పించారు. అలాగే ఆర్. ఓ ఆర్ .ధరణి వంటి భూ రికార్డు వ్యవస్థలపై వివరించారు. ఈ సందర్భంగా భూమి సంబంధిత కేసుల్లో చట్టబద్ధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ అధికారులకు, సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. జిల్లాలోని ఎస్ఐలకు, సీఐలకు శిక్షణ అందించినందుకు గాను జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ శాలువాతో సన్మానించి, బహుమతి ప్రధానం చేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉట్నూర్ ఏఎస్పీ రుత్విక్ సాయి కొట్టే, డిఎస్పీ ఎల్. జీవన్ రెడ్డి, శిక్షణ ఐపిఎస్ రాహుల్ కాంత్, సిఐలు, ఎస్ఐలు మరియు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లా స్పోర్ట్స్ అండ్ యూత్ సర్వీసెస్ ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా

### జాబ్ మేళాలను సద్వినియోగం చేసుకుంటే ఉద్యోగావకాశాలు సులభం: ఏ.యం.సి. చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి

ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, మే 06 ఆదిలాబాద్ జిల్లా స్పోర్ట్స్ అండ్ యూత్ సర్వీసెస్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలలో బుధవారం మెగా జాబ్ మేళా నిర్వహించారు. "ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక" కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన ఈ మేళాకు యువత భారీగా హాజరై ఉద్యోగ అవకాశాలను వినియోగించుకున్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ రాజర్షి షా ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ప్రత్యేక అతిథిలుగా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి,మున్సిపల్ చైర్‌పర్సన్ బండారి అనూష హాజరయ్యారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ప్రస్తుత పోటీ ప్రపంచంలో యువత నైపుణ్యాలను పెంపొందించుకోవడం ఎంతో అవసరమని పేర్కొన్నారు. ప్రభుత్వం నిర్వహిస్తున్న జాబ్ మేళాలు యువతకు మంచి అవకాశాలను



అందిస్తున్నాయని తెలిపారు. యువత తమ ప్రతిభను గుర్తించి సరైన దిశలో కృషి చేస్తే మంచి భవిష్యత్తును సాధించవచ్చని, స్వయం ఉపాధి అవకాశాలను కూడా అన్వేషించాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల యువత కూడా ఇలాంటి కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, సిబ్బంది, యువత పాల్గొన్నారు.

## జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియలో లారీలు అందుబాటులో ఉండాలి, అలసత్వం వహిస్తే చర్యలు తప్పవు :కలెక్టర్ రాహుల్ శర్మ.




భూపాలపల్లి జిల్లా మే 06 ( విజన్ ఆంధ్ర )కలెక్టర్ కార్యాలయంలో పౌర సరఫరాల సంస్థ, రెవెన్యూ శాఖ అధికారులు, రైస్ మిల్లర్లు, ట్రాన్స్‌పోర్టర్లతో ధాన్యం కొనుగోళ్లు, రవాణా, రైస్ మిల్లర్లు, ట్రాన్స్ పోర్టర్లుతో సమీక్ష సమావేశం నిర్వహించారుఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తహసీల్దార్లు, రవాణా శాఖ అధికారులు సమన్వయంతో పనిచేసి రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా లారీలు సమయానికి అందుబాటులో ఉండేలా పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. వ్యవసాయ అధికారులు ధాన్యం కొనుగోలు ప్రక్రియ పర్యవేక్షణలో క్షేత్రస్థాయిలో కనిపించడం లేదని క్షేత్రస్థాయిలో తనిఖీలు మరింత కట్టుదిట్టంగా నిర్వహించాలని ఆదేశించారు. రైతుల సమస్యలను తక్షణమే పరిష్కరించేందుకు సంబంధిత శాఖల మధ్య సమన్వయం పెంచాలని సూచించారు. ధాన్యం కొనుగోలు వ్యవస్థను సమర్థవంతంగా నిర్వహించేందుకు పటిష్టమైన వ్యవస్థను ఏర్పాటు చేసి, సమన్వయంతో ముందుకు సాగాలని కలెక్టర్ స్పష్టం చేశారు. మిల్లులు వద్ద దిగుమతిలో జాప్యం జరుగకుండా సమృద్ధిగా హమాలీలను అందుబాటులో ఉంచాలని తెలిపారు. లారీలు ఏ ఏ ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో అందుబాటులో ఉంచుతున్నారో నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. టెండర్ లో ఇచ్చిన ప్రకారం లారీలు అందుబాటులో ఉండాలని సహకార, డిఆర్డిఓలు పరిశీలించాలని పర్యవేక్షణ చేయడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కొనుగోలుపై ప్రతి రోజు నివేదికలు ఇవ్వాలని డిఎంను ఆదేశించారు. ప్రతి మిల్లు దగ్గర దిగుమతి పర్యవేక్షణకు సిబ్బందిని నియమించాలని ఆదేశించారు. తహసీల్దార్లు తనిఖీ చేయాలని స్పష్టంచేశారు. రైతులకు ఎలాంటి సమస్య రాకుండా సమన్వయంతో కొనుగోలు చేయాలని అన్నారు. ఈ సమావేశంలో పౌర సరఫరాల అధికారి కిరణ్ కుమార్, డిఎం రాములు, రవాణా అధికారి సంధాని, సహకార అధికారి వాలియా నాయక్, డిఆర్డిఓ బాలకృష్ణ, వ్యవసాయ అధికారి బాబూరావు, ఆర్డీఓ హరికృష్ణ, అన్ని మండలాల తహసీల్దార్లు, రైస్ మిల్లర్లు, ట్రాన్స్‌పోర్ట్ కాంట్రాక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ రవాణా నిర్మూలన కోసం చెక్ పోస్ట్ లు

## సూర్యాపేట జిల్లా ఎస్పి నరసింహ

సూర్యాపేట మే 06:(విజన్ ఆంధ్ర)పశువుల అక్రమ రవాణా, ఇసుక, వరి ధాన్యం, పీడీఎస్ బియ్యం అక్రమ రవాణా జరగకుండా పోలీసు శాఖ పటిష్ట నిఘా ఉంచినదని ఎస్పి తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 7 చెక్ పోస్టులలో 24 గంటలు విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తూ ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనికిచేస్తునట్లు తెలిపారు. మోతే పోలీస్ స్టేషన్ పరిధి మామిళ్లగూడెం టోల్గేట్ వద్ద అంతర్ జిల్లా చెక్ పోస్ట్ జిల్లా ఎస్పీ నరసింహ సందర్శించి వాహనాల తనిఖీలను పరిశీలించారు. చెక్ పోస్ట్ రికార్డులను తనిఖీ చేశారు. ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని, సాధారణ ప్రయాణికులకు ఇబ్బంది కలగకుండా జాగ్రత్తలు పాటించాలని బుధవారం సిబ్బందికి సూచించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ అక్రమ రవాణా నిర్మూలన లక్ష్యంగా జిల్లా వ్యాప్తంగా ముఖ్యమైన ప్రాంతాలలో ఏడు అంతర్రాష్ట్ర, అంతర్ జిల్లా సరిహద్దు చెక్పోస్టులు ఏర్పాటు చేశామని అన్నారు. ఈ చెక్ పోస్ట్ ల ద్వారా అక్రమ రవాణా, అసాంఘిక కార్యకలాపాలు, అనుమానత వ్యక్తులకు



కదలికలపై పూర్తిస్థాయి నిగా ఉంచామని అన్నారు. వరి ధాన్యం అక్రమ రవాణా జరగకుండా, పీడీఎస్ బియం, ఇసుక, పశువుల అక్రమ రవాణా జరగకుండా పటిష్టమైన నిగా ఉంచి తనిఖీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎవరైనా అక్రమ రవాణాకు పాల్పడినట్లైతే అలాంటి వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ చెక్ పోస్ట్ నందు పోలీస్ సిబ్బంది 24 గంటలు తనిఖీలు నిర్వహిస్తున్నారని తెలిపారు. ఎస్పీ వెంట కోదాడ డివిజన్ డిఎస్పి శ్రీనివాస్ రెడ్డి, మునగాల సర్కిల్ ఇన్స్పెక్టర్ రామకృష్ణారెడ్డి, మోత ఎస్సై అజయ్ కుమార్, చెక్ పోస్ట్ విధులు నిర్వహణ సిబ్బంది ఉన్నారు

## ప్రతి ఒక్కరూ బాధ్యతగా తమ వివరాలను స్వీయ గణనలో నమోదు చేసుకోవాలి

సూర్యాపేట మే 06:(విజన్ ఆంధ్ర)స్వీయ గణన గడువు ముగియడానికి ఈ నెల 10వరకు మాత్రమే సమయం ఉన్నందున, ప్రతి ఒక్కరూ బాధ్యతగా తమ వివరాలను నమోదు చేసుకుని ఈ బృహత్ కార్య క్రమాన్ని విజయవంతం చేయాలని సూర్యాపేట మున్సిపాలిటీ చైర్ పర్సన్ మోరిశెట్టి నివేదిక కోరారు. స్వీయ గణన గడువు ఈ నెల 10వ తేదీతో ముగియనున్న నేపథ్యంలో బుధవారం జిల్లాలో అవగాహన కార్యక్రమాలను వేగవంతం చేశారు. జిల్లా కలెక్టర్ ఆదేశాలతో జన గణన 2027'లో భాగంగా ఏర్పాటు చేసిన స్వీయ గణన గడువు ఈ నెల 10వ తేదీతో ముగియనున్న నేపథ్యంలో ప్రజలందరూ స్వచ్ఛందంగా తమ వివరాలను నమోదు చేసుకోవాలని కోరుతూ జిల్లా కేంద్రంలో మారథాన్ ర్యాలీ నిర్వహించారు. మారథాన్ ర్యాలీని ప్రారంభించిన అనంతరం చైర్ పర్సన్ మీడియాతో మాట్లాడుతూ స్వీయ గణన ద్వారా ప్రజలు తమ వివరాలను స్వయంగా, ఖచ్చితత్వంతో నమోదు చేసుకునే అవకాశం ఉందని తెలిపారు. ఈ నెల 10వ తేదీ లోపు ఆన్‌లైన్ పోర్టల్ లేదా మొబైల్ యాప్ ద్వారా ప్రతి కుటుంబం తమ వివరాలను నమోదు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ



కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ షఫీ ఉల్లా ,ఆర్డీవో ఆర్. వేణు మాధవరావు, సిపివో ఎల్. కిషన్, సూర్యాపేట, సెన్సస్ జిల్లా ఇన్‌చార్జి ఇస్లావత్ హోబాలాల్, డీఎంహెచ్‌ఓ డాక్టర్ పెండెం వెంకట్ రమణ, మున్సిపల్ కమిషనర్ సిహెచ్. హనుమంత రెడ్డి, సూర్యాపేట, కలెక్టర్ కార్యాలయ సిబ్బంది, రెవిన్యూ సిబ్బంది,మున్సిపల్ కార్యాలయ సిబ్బంది, ఎన్యూమరేటర్లు, సూపర్‌వైజర్లు, తదితరులు పాల్గొన్నారు.

## హనుమకొండ రెడ్ క్రాస్ సొసైటీలో డైనింగ్ హాల్ భూమిపూజ, పరిపాలన భవనం ప్రారంభోత్సవం



హన్మకొండ జిల్లా ప్రతినిధి మే 06 (విజన్ ఆంధ్ర)హనుమకొండ, రెడ్ క్రాస్ సుబేదారి: హనుమకొండ రెడ్ క్రాస్ సొసైటీ ప్రాంగణంలో బుధవారం పలు అభివృద్ధి కార్యక్రమాలు ఘనంగా నిర్వహించబడ్డాయి. తలసీమియా బాధితుల కోసం వరంగల్ మహానగర పాలక సంస్థ ఆధ్వర్యంలో నిర్మించనున్న డైనింగ్ హాల్‌కు భూమిపూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ప్యాట్రన్ నాయిని రాజేందర్ రెడ్డి, కుడా చైర్మన్ ఇనుగాల వెంకట్రాం రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై శంకుస్థాపన చేసి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. హనుమకొండ జిల్లా కలెక్టర్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా అధ్యక్షురాలు చాహత్ బాజ్‌పాయి కార్యక్రమంలో పాల్గొన్నారు. అదేవిధంగా, రెడ్ క్రాస్ సొసైటీ ప్రాంగణంలో నూతనంగా నిర్మించిన పరిపాలన భవన శిలాఫలకాన్ని ఆవిష్కరిం, రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం హనుమకొండ రెడ్ క్రాస్ కార్యాలయం ఎదురుగా ఉన్న ప్రధాన రహదారిని "రెడ్ క్రాస్ మార్గ్ గా" నామకరణం చేసి బోర్డును ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ, రక్తదాన సేవలు మరియు సామాజిక సేవా కార్యక్రమాల్లో రాష్ట్రంలో అగ్రస్థానంలో నిలుస్తున్న రెడ్ క్రాస్ సేవలను అభినందించారు. తలసీమియా బాధితుల కోసం నిర్మించబడుతున్న డైనింగ్ హాల్ భూమిపూజలో పాల్గొనడం సంతోషంగా ఉందని తెలిపారు. డైనింగ్ హాల్‌ను నాణ్యతతో నిర్మించాలని కాంట్రాక్టర్‌కు, మున్సిపల్ అధికారులకు సూచించారు. కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ గారికి రెడ్ క్రాస్ పాలకవర్గ సభ్యులు పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికారు. అనంతరం కలెక్టర్ గారు డైనింగ్ హాల్ నిర్మాణ భూమిపూజలో పాల్గొని, టైలరింగ్ సెంటర్, జనరిక్ మెడికల్ షాప్, రెడ్ క్రాస్ పరిపాలన భవనాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ రెడ్ క్రాస్ చైర్మన్ డాక్టర్ పి. విజయచందర్ రెడ్డి, వైస్ చైర్మన్ పెద్ది వెంకట నారాయణ గౌడ్, కోశాధికారి బొమ్మినేని పాపిరెడ్డి, రాష్ట్ర పాలకవర్గ సభ్యులు ఇ.వి. శ్రీనివాస్ రావు, జిల్లా పాలకవర్గ సభ్యులు పుల్లూరు వేణుగోపాల్, పొట్లపల్లి శ్రీనివాస్ రావు, డాక్టర్ హెచ్. సంధ్యారాణి, బిళ్ళ రమణారెడ్డి, కార్పొరేటర్ గుజ్జుల వసంత మహేందర్ రెడ్డి , రెడ్ క్రాస్ సొసైటీ శాశ్వత సభ్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

## అనుమతులు లేకుండా ఇసుక తరలించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి...కలెక్టర్ కె. హరిత



ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి విజన్ ఆంధ్ర మే 6: జిల్లాలో అనుమతులు లేకుండా ఇసుకను తరలించే వారిపై చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కె. హరిత అన్నారు . బుధవారం సమీకృత కలెక్టరేట్ భవన సముదాయంలోని సమావేశ మందిరంలో మన ఇసుక వాహనం అమలు పై సంబదిత శాఖల అధికారులతో నిర్వహించిన జిల్లా స్థాయి ఇసుక కమిటి సమావేశనికి అదనపు కలెక్టర్ ఎం. డేవిడ్, అదనపు ఎస్పీ (అడ్మిన్) చిత్తరంజన్, కాగజ్‌నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధశుక్లా తో కలిసి కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లలో అనుమతి లేకుండా ఇసుక తరలించే వారి పై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అన్నారు మన ఇసుక వాహనం ఆన్ లైన్ బుకింగ్ ద్వారా ఇసుక సరపరా ఏప్రిల్ 1 నుండి జిల్లా లో పకడ్బందిగా అమలు అవుతుదని కలెక్టర్ అన్నారు ఏప్రిల్ మాసములో మన ఇసుక వాహనం ద్వారా 6852 ట్రాక్టర్ల ఇసుక తరలించడం ద్వారా ప్రభుత్వానికి 18 లక్షల 50 వేల 978 రూపాయలు మే మసమము 5వ తేది వరకు 883 ట్రాక్టర్ల ఇసుక బుకింగ్ ద్వారా 2 లక్షల 48వేల 691 రూపాయులు ప్రభుత్వానికి ఆదాయం వచ్చిందన్నారు జిల్లాల్లో 27 చోట్ల ఇసుక రిచ్ లు వున్నాయని అక్కడి నుండి ఇసుకను బుకింగ్ ద్వారా తీసుకోవచ్చున్నారు అనుమతి లేకుండా ఇసుక తరలించే వారి పై నిఘా వుంచాలన్నారు రాత్రి పుట తనిఖీలు చేపట్టాలన్నారు మన ఇసుక వాహనం విధానమును ఇంకా పటిష్టంగా అమలు చేయాలన్నారు డ్రోన్ ద్వారా వాగులలో అక్రమంగా ఇసుకను తరలించే వాహనాలను గుర్తించి చర్యలు తీసుకోవాలన్నారు ఈ కార్యక్రమములో పోలీస్, రెవెన్యు, గనుల శాఖ ,భూగర్భ నీటి వనరుల శాఖ, మిషన్ భగిరత ,నీటి పారుదల శాఖ పంచాయత్ రాజ్ శాఖల, అధికారులు ,తదితరులు పాల్గొన్నారు.

## ఏనుమాముల ఈవీఎం గోదాంను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద




వరంగల్ జిల్లా ప్రతినిధి మే06(విజన్ ఆంధ్ర);-వరంగల్ జిల్లా పరిధిలోని ఏనుమాముల ఈవీఎం గోదాంను బుధవారం జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గోదాంలో భద్రపరిచిన ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషీన్లు (జుఎవీం) భద్రతా ఏర్పాట్లు, సీసీ కెమెరాల పనితీరు, అగ్ని ప్రమాద నివారణ చర్యలు వంటి అంశాలను సమగ్రంగా పరిశీలించారు. గోదాంలో అమలు చేస్తున్న భద్రతా ప్రమాణాలు ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం ఉన్నాయా లేదా అని కలెక్టర్ సమీక్షించారు. అలాగే, గోదాంలో విధుల్లో ఉన్న సిబ్బందితో మాట్లాడి భద్రతా చర్యల అమలుపై సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఎన్నికల ప్రక్రియలో ఈవీఎంల భద్రత అత్యంత ముఖ్యమని, ఎలాంటి లోపాలు లేకుండా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు కొనసాగించాలని అధికారులకు ఆదేశించారు. ఈ తనిఖీలో అదనపు కలెక్టర్ రెవెన్యూ జి.సంధ్య రాణి , వరంగల్ తహసీల్దార్ శ్రీకాంత్, ఎలక్షన్ డి టి రంజిత్,సంబంధిత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఖమ్మంలో శ్రీవారి ఆలయానికి గ్రీన్ సిగ్నల్

### ఫలించిన మంత్రి తుమ్మల కృషి"



ఖమ్మం, మే 6( విజన్ ఆంధ్ర )ఖమ్మం నగర ఆధ్యాత్మిక చరిత్రలో కీలక మైలురాయిగా నిలిచే పరిణామం చోటుచేసుకుంది. తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) సహకారంతో శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణానికి టీటీడీ బోర్డు అధికారికంగా గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో, ఎన్నో ఏళ్లుగా భక్తులు ఎదురుచూస్తున్న కల సాకార దశలోకి అడుగుపెట్టింది. తెలంగాణ ప్రభుత్వం ధ్వంసలాపురం రెవిన్యూ పరిధిలో కేటాయించిన 20 ఎకరాల విస్తీర్ణంలో ఈ ప్రతిష్టాత్మక ఆలయ నిర్మాణం చేపట్టనున్నారు. రాష్ట్ర క్యాబినెట్ ఇప్పటికే భూమి కేటాయింపుకు ఆమోదం తెలపగా, తాజాగా టీటీడీ బోర్డు కూడా అనుమతి ఇవ్వడంతో నిర్మాణానికి అన్ని మార్గాలు సుగమమయ్యాయి. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కృషి, రెండు రాష్ట్రాల ప్రభుత్వాల సమన్వయం ఈ ప్రతిష్టాత్మక యత్నానికి బలంగా నిలిచాయి. తిరుమల తరహా దర్శనం, సదుపాయాలు ఖమ్మంలోనే అందుబాటులోకి రానుండగా, జిల్లా 'చిన్న తిరుమల'గా రూపుదిద్దుకునే దిశగా ఇది కీలక ముందడుగుగా భావిస్తున్నారు. ఖమ్మం జిల్లా కేంద్రంలో చేపట్టనున్న శ్రీవారి ఆలయ నిర్మాణంతో ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న భక్తుల కల సాకార కానుంది. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కృషి పట్టుదల దైవచింతనతో ఈ మహత్తర కార్యానికి కీలక అడుగులు పడ్డాయి. తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో శ్రీ శ్రీనివాసుని ఆలయ నిర్మాణం పనులు వేగంగా ప్రారంభం కానున్నాయి. రెండు రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో ఖమ్మం జిల్లా ఖిల్లాలో శ్రీనివాసుని నామస్మరణతో మారుమ్రోగనుంది. ఖమ్మం జిల్లాకు ఆధ్యాత్మికంగా, సాంస్కృతికంగా నూతన శోభను తీసుకువచ్చే కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ మహత్తర ప్రాజెక్టు సాధనలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కీలక పాత్ర పోషించారు. ఖమ్మం జిల్లాలో పెరుగుతున్న భక్తుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని, తిరుమల దర్శనానికి వెళ్లలేని వారికి స్థానికంగానే టీటీడీ తరహాలోనే టీటీడి వారి ఆధ్వర్యంలో శ్రీవారి ఆలయం ఏర్పాటు చేయాలని ఆయన నిరంతరం ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లారు. ఆయన ప్రత్యేకంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి వినతిపత్రం సమర్పించడం ద్వారా ఈ ప్రక్రియ వేగం పుంజుకుంది. ధ్వంసలాపురం పరిధిలో కేటాయించిన 20 ఎకరాల భూమిలో ఆలయంతో పాటు యాత్రికుల కోసం వసతి గృహాలు, కళ్యాణ మండపం, పార్కింగ్ సౌకర్యాలు, ధార్మిక కార్యకలాపాల కేంద్రాలు ఏర్పాటు చేయనున్నారు. దీంతో ఖమ్మంలో తిరుమల తరహా ఆధ్యాత్మిక వాతావరణం ఏర్పడనుంది. టీటీడీ బోర్డు ఆమోదం నేపథ్యంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్పందిస్తూ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు, బోర్డు సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఇదే సమయంలో భూమి కేటాయింపుకు ముందడుగు వేసిన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి మంత్రి తుమ్మల కృతజ్ఞతలు తెలియజేశారు. రెండు రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో ఈ మహత్తర కార్యం సాధ్యమైందని ఆయన పేర్కొన్నారు. టీటీడీ నిధులతో ఆలయ నిర్మాణం త్వరలోనే ప్రారంభం కానుండగా, ఈ ప్రాజెక్టు ఖమ్మం జిల్లాను ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేసే దిశగా కీలకంగా మారనుంది. స్థానికంగా ఉపాధి అవకాశాలు పెరగడంతో పాటు వ్యాపార రంగానికి కూడా ఊతం లభించనుంది. ఖమ్మం జిల్లాలో భక్తుల దీర్ఘకాలిక ఆశ నెరవేరనుంది. తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) ఆధ్వర్యంలో శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణానికి టీటీడీ బోర్డు ఆమోదం తెలిపింది. తెలంగాణ ప్రభుత్వ సహకారంతో భూమి కేటాయింపుతో ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టు త్వరలో ప్రారంభం కానుంది. దీంతో ఖమ్మం, పరిసర ప్రాంతాల భక్తులకు తిరుమల తరహా దర్శన సౌకర్యాలు, ఆధ్యాత్మిక అనుభూతి స్థానికంగానే అందుబాటులోకి రానుంది. సమగ్ర ఆధ్యాత్మిక కేంద్రంగా రూపుదిద్దుకోనున్న ఆలయంటీటీడీ ప్రణాళికల ప్రకారం ఆలయాన్ని సమగ్ర ఆధ్యాత్మిక కేంద్రంగా అభివృద్ధి చేయనున్నారు. నిత్య కైంకర్యాలు, అర్చనలు తిరుమల విధానంలో నిర్వహించడంతో పాటు సర్వదర్శనం, ప్రత్యేక దర్శనం వంటి సౌకర్యాలు కల్పించనున్నారు. భక్తులకు ఉచిత అన్నప్రసాదం, వసతి గృహాలు, విశాలమైన పార్కింగ్ స్థలాలు, ఆధునిక క్యూ లైన్లు, లడ్డూ ప్రసాదం పంపిణీ వంటి సదుపాయాలు అందుబాటులోకి రానున్నాయి. శుచిత్వం, భద్రతపై ప్రత్యేక దృష్టి సారించనున్నారు. ఈ ఆలయ నిర్మాణం ద్వారా ఖమ్మం ప్రాంతానికి ఆర్థిక, సామాజికంగా ఊతం లభించనుంది. పర్యాటక రద్దీ పెరగడంతో స్థానిక వ్యాపారాలు చురుకుదనాన్ని సంతరించుకోనున్నాయి. ఉపాధి అవకాశాలు విస్తరించడంతో పాటు రహదారులు, మౌలిక వసతులు మెరుగుపడే అవకాశముంది. టీటీడీ నిర్మించే ఆలయాలు సాధారణంగా తిరుమల శైలిని ప్రతిబింబిస్తాయి. ఖమ్మంలో కూడా అదే నమూనాలో ఆలయ నిర్మాణం చేపట్టే అవకాశం ఉంది. దీంతో భక్తులకు తిరుమల వాతావరణాన్ని ఇక్కడే అనుభవించే అవకాశం కలగనుంది. మొత్తంగా, టీటీడీ ఆమోదంతో ఖమ్మంలో శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణం భక్తి, అభివృద్ధి, ఆర్థిక పురోగతికి కొత్త దారులు తీసుకురానుందని ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఖమ్మం ప్రజల దీర్ఘకాలిక కోరిక నెరవేరింది...త్వరలోనే టీటీడీ అధికారులతో సమావేశమై నిర్మాణ పనులను వేగవంతం చేస్తాం" అని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెల్లడించారు. టీటీడీ బోర్డు ఆమోదంతో వెంకటేశ్వర స్వామి ఆలయం నిర్మాణానికి మార్గం సుగమమవడంతో, ఖమ్మం నగరం త్వరలోనే ఆధ్యాత్మిక కేంద్రమైన "చిన్న తిరుమల"గా రూపుదిద్దుకునే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి.

## వైద్య సిబ్బంది సమయపాలన పాటించి రోగులకు మెరుగైన సేవలు అందించాలి ..కలెక్టర్ కె. హరిత



అసిఫాబాద్ జిల్లా ప్రతినిధి విజన్ ఆంధ్ర మే 6: ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో విధులు నిర్వహించే వైద్య సిబ్బంది సమయపాలన పాటించి , వైద్యం కోసం వచ్చే ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ కె. హరిత అన్నారు . బుధవారం చింతలమానపల్లి మండలం గంగాపూర్ గ్రామంలో బాబాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ అకస్మికంగా తనిఖీ చేశారు. హాజరు రిజిస్టర్, మందుల నిలువ గది, వార్డులు, ఆసుపత్రి పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఆసుపత్రికి వచ్చే ప్రతి రోగికి సమయానికి సరైన చికిత్స అందేలా వైద్య సిబ్బంది కృషి చేయాలని అన్నారు . ఎండల తీవ్రత దృష్ట్యా ఆసుపత్రిలో సరిపడా ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని, ఎండదెబ్బ తగిలిన వారికి వెంటనే చికిత్స అందించాలని తెలిపారు. ఆరోగ్య కార్యకర్తలు, ఆశా వర్కర్లు, సూపర్వైజర్లు తమ పరిధిలోని గ్రామాలను ప్రతిరోజు సందర్శించి, గర్భిణీలు బాలింతల ఆరోగ్య పరిస్థితిని పర్యవేక్షిస్తూ, వారికి అందిస్తున్న వైద్య సేవల వివరాలను నమోదు చేయాలని అన్ని అన్నారు . ప్రజలకు ఎండల ప్రభావంపై అవగాహన కల్పించాలని సూచించారు. అలాగే, అవసరమైన మందులను నిల్వలను అందుబాటులో ఉంచాలని అన్నారు , ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. సిబ్బంది సమయపాలన పాటించాలని అన్ని అన్నారు విదులకు ఆలస్యంగా వచ్చే వారి పై చర్యలు తిసుకుంటమన్నారు ఈ కార్యక్రమంలో వైద్యులు, సిబ్బంది, పాల్గొన్నారు అనంతరం కలెక్టర్ మండలంలోని దిందా గ్రామ సమీపంలో గల ప్రాణహిత నదిని పరిశీలించారు. నదిలో నీటి ప్రవాహ వివరాలను స్థానికులను అడిగి తెలుసుకున్నారు దిందా గ్రామం వద్ద వాగుపై నిర్మాణంలో ఉన్న హై లెవెల్ వంతెన పనులను పరిశీలించారు పనులను నాణ్యతతో చేపట్టాలన్నారు పనులను శరవేగంగా పనులను చేపట్టాలన్నారు. ఇంజనీరింగ్ అధికారులు ప్రతిరోజూ పనులను పర్యవేక్షించాలని సూచించారు. ఈ వంతెన నిర్మాణం పూర్తయితే గ్రామస్తులు చాల కాలం నుండి ఎదురుకుంటున్న రవాణా సమస్య తీరిపోతుందని అన్నారు.

ఈ కార్యక్రమములో సంబందిత శాఖల అధికారులు , గ్రామస్తులు పాల్గొన్నారు.

## కెరమెరి ఉపాధి హామీ ఉద్యోగుల తాత్కాలిక తొలగింపు

### జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి దత్తారావు



అసిఫాబాద్ జిల్లా ప్రతినిధి విజన్ ఆంధ్ర మే 6, 2026: జిల్లాలోని కెరమెరి మండలం కేస్లాగూడ గ్రామంలో చేపట్టిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనుల నిర్వహణలో నిర్లక్ష్యం వహించిన ఉపాధి హామీ మండల అదనపు ప్రోగ్రాం అధికారి జి. మల్లయ్య, ఇద్దరు సాంకేతిక సహాయకులు బి. అక్కా నాయక్, ఆడే అరవింద్ లను తాత్కాలికంగా విధుల నుండి తొలగించినట్లు జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి దత్తారావు ఒక ప్రకటనలో తెలిపారు. కెరమెరి మండలంలోని కేస్లాగూడ గ్రామంలో చేపట్టిన పర్కులేషన్ ట్యాంక్ నిర్మాణంలో పలువురు కూలీలు హాజరు కాకున్నా హాజరు అయినట్లుగా నమోదు చేసిన దానిపై వచ్చిన ఫిర్యాదు మేరకు అసిస్టెంట్ విజిలెన్స్ అధికారితో గ్రామంలో విచారణ జరిపించి, సిబ్బంది నిర్లక్ష్యం వహించినట్లుగా నివేదిక సమర్పించడంతో తదుపరి ఆదేశాలు వచ్చే వరకు ఉపాధి హామీ విధుల నుండి తాత్కాలికంగా తొలగించడం జరిగిందని తెలిపారు. ఇంచార్జ్ ప్రోగ్రాం అధికారిగా వలిపిరెడ్డి నగేష్, ఇంజనీరింగ్ కన్సల్టెంట్ గా నాగోరావు వ్యవహరిస్తారని తెలిపారు.

## వ్యవసాయ రంగంలో మార్పులకు తొలిమెట్టుగా పంటల మార్పు ఉండాలి

**ప్రకృతి, సేంద్రియ విధానంలో పంటల సాగుకు రైతులు ఆలోచన చేయాలి**

**రాష్ట్ర వ్యవసాయ, రైతు సంక్షేమ కమిషన్ ఛైర్మన్ కోదండ రెడ్డి**

**హనుమకొండ ఆర్ట్స్ కళాశాలలో నిర్వహించిన రాష్ట్రస్థాయి మెగా రైతు మేళాలో పాల్గొన్న కోదండ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ ఛైర్మన్ జంగా రాఘవరెడ్డి, తెలంగాణ సీడ్స్ కార్పొరేషన్ చైర్మన్ అన్వేష్ రెడ్డి, జిల్లా అదనపు కలెక్టర్ రవి, తదితరులు**

**రెండో రోజు మెగా రైతు మేళాకు వేలాదిగా తరలివచ్చిన రైతులు**




హనుమకొండ జిల్లా ప్రతినిధి 6 మే ( విజన్ ఆంధ్ర ) వ్యవసాయ రంగంలో మార్పులకు తొలిమెట్టుగా పంటలు మార్పిడి ఉండాలని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ, రైతు సంక్షేమ కమిషన్ ఛైర్మన్ కోదండ రెడ్డి అన్నారు. బుధవారం హనుమకొండ జిల్లా సుబేదారిలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల మైదానంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం- వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణ కార్యక్రమంలో భాగంగా రెండో రోజు రాష్ట్రస్థాయి మెగా రైతు మేళా ఘనంగా జరిగింది. రైతు ఉత్సవాలలో భాగంగా నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి మెగా రైతు మేళాకు ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన రైతులు వేలాదిగా తరలివచ్చారు. మెగా రైతు మేళా సందర్భంగా రాష్ట్ర వ్యవసాయ రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతు బిడ్డగా రైతుల సంక్షేమానికి కట్టుబడి పనిచేస్తున్నారని తెలిపారు. వ్యవసాయ రంగంలో సమగ్ర మార్పులు అవసరమని, పంటల మార్పిడి ద్వారా రైతులు లాభదాయక సాగు వైపు అడుగులు వేయాలని సూచించారు. రాష్ట్రంలో వరి, పత్తి పంటలపై అధిక ఆధారపడటం వల్ల భవిష్యత్తులో సమస్యలు తలెత్తే అవకాశముందని, ఉద్యాన మరియు వాణిజ్య పంటల వైపు రైతులు మళ్లాలని అన్నారు. కోతుల బెడదతో అనేక భూములు పాడవుతున్నాయని, చిన్న రైతులకు ఫెన్సింగ్ సబ్సిడీ ప్రతిపాదనను ప్రభుత్వానికి అందజేసినట్లు తెలిపారు. రైతులు సంఘటితంగా ఉండి దళారుల దోపిడీకి గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. రసాయనిక ఎరువులు, ప్రమాదకర పురుగు మందుల వినియోగాన్ని తగ్గించి సేంద్రియ, ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించాలని, అధికారులు క్షేత్ర స్థాయిలో రైతులకు మార్గదర్శనం చేయాలని ఆయన పేర్కొన్నారు. ఫార్మర్ ప్రొడ్యూసింగ్ ఆర్గనైజేషన్లను ప్రోత్సహించడం ద్వారా రైతులకు మరింత లాభం కలుగుతుందని తెలిపారు.

తెలంగాణ రాష్ట్ర ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి మాట్లాడుతూ,లి ఆధునిక వ్యవసాయ పద్ధతులను రైతులకు పరిచయం చేయడానికి మెగా రైతు మేళా వేదికగా నిలిచిందని అన్నారు. రసాయనిక ఎరువుల వినియోగాన్ని తగ్గించి భూసారాన్ని కాపాడాలని రైతులకు సూచించారు. రాష్ట్ర సీడ్స్ కార్పొరేషన్ చైర్మన్ అన్వేష్ రెడ్డి మాట్లాడుతూలి, రైతులు వరి, పత్తి, మొక్కజొన్న పంటలపైనే ఆధారపడకుండా పప్పుధాన్యాలు, ఆయిల్ పామ్ వంటి వాణిజ్య పంటలను సాగు చేయాలని కోరారు. నాణ్యమైన విత్తనాలు, శాస్త్రవేత్తల సూచనల మేరకు సాగు చేయడం ద్వారా దిగుబడులు పెరుగుతాయని తెలిపారు. నకిలీ విత్తనాలపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

మెగా రైతు మేళాలో ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను ప్రజాప్రతినిధులు, అధికారులు సందర్శించి, రైతులతో మాట్లాడి పంటలపై అవగాహన కల్పించారు. వ్యవసాయ, ఉద్యాన శాఖ అధికారులు ఆధునిక పద్ధతులపై రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రవి, ఆర్డీవో రాథోడ్ రమేష్, జిల్లా వ్యవసాయ అధికారి రవీందర్ సింగ్, ఉద్యాన అధికారి అనసూయ తదితర అధికారులు పాల్గొన్నారు.

## పారదర్శకంగా బదిలీల ప్రక్రియ ఉద్యోగుల సంక్షేమమే ప్రధమ ప్రాధాన్యతబదిలీల పక్రియ ఆదర్శంగా నిలిచేలా చేపట్టాలి

### అధికారులను ఆదేశించిన మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

హైద్రాబాద్,వే6: ఉద్యోగుల సౌలభ్యం, సమానత్వం, పారదర్శకతకు ప్రాధాన్యతనిస్తూ సంక్షేమ శాఖ పరిధిలో బదిలీల పక్రియను ఎలాంటి వివాదాలకు తావులేకుండా నిర్వహించాలని సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల చేపట్టిన ఉద్యోగుల బదిలీల పక్రియను సంక్షేమ శాఖ పరిధిలో పూర్తిగా పారదర్శకంగా, నిష్పాక్షికంగా అమలు చేయాలని సంక్షేమ శాఖ మంత్రి ఆదేశించారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో బుధవారం నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆశ్రమ పాఠశాలలు, షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ, దివ్యాంగుల శాఖలకు చెందిన ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ దూర ప్రాంతాల్లో దీర్ఘకాలం చాలా సేవలందించిన ఉద్యోగులకు వారు కోరుకున్న ప్రాంతాల్లో పోస్టింగులు కల్పించేందుకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఆరోగ్య సమస్యలు ఉన్న ఉద్యోగులు, దంపతులు ఒకే చోట పనిచేసే 'స్పౌస్ కేసులు' వంటి అంశాలను సానుకూలంగా పరిగణించాలని ఆదేశించారు. దుర్భర పరిస్థితుల్లో విధులు నిర్వహించిన వారికి మానవీయ దృక్పథంతో న్యాయం చేయాలని పేర్కొన్నారు. బదిలీలకు స్పష్టమైన మార్గదర్శకాలు రూపొందించి వాటిని ఉద్యోగులకు అందుబాటులో ఉంచాలని సూచించారు. ప్రతి దశలో డిజిటల్ పద్ధతులను వినియోగించి మానవ జోక్యం తగ్గించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఫిర్యాదుల పరిష్కారానికి ప్రత్యేక గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు చేసి వేగంగా స్పందించాలని ఆదేశించారు. ఎలాంటి ఒత్తిడి లేదా ఇతర వ్యక్తిగత ప్రభావాలు లేకుండా నిష్పాక్షికంగా పక్రియ కొనసాగించాలని స్పష్టం చేశారు. గురుకుల సంస్థల్లో బోధన నాణ్యత దెబ్బతినకుండా అవసరమైన సిబ్బంది సమతుల్యతను కాపాడాలని చెప్పారు. మహిళా ఉద్యోగులు, దివ్యాంగులు, సీనియర్ ఉద్యోగులకు ప్రత్యేక సౌలభ్యాలు కల్పించే విధంగా చర్యలు చేపట్టాలని సూచించారు. గురుకులాల్లో అమలు చేసిన 370 జీవో కారణంగా ఉద్యోగులు ఎదుర్కొన్న ఇబ్బందులను అధికారులు మంత్రి దృష్టికి తీసుకువచ్చారు.

# కొత్తగూడెం కేంద్రంగా రైల్వే డివిజన్ పరిశీలనలో ఉంది

**- ఎంపీ వద్దిరాజు వినతికి స్పందన**

**- ప్రత్యుత్తరం రాసిన రైల్వే మంత్రి వైష్ణవ్**



ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో మే,6(విజన్ ఆంధ్ర) : భద్రాచలం రోడ్ (కొత్తగూడెం) కేంద్రంగా కొత్త రైల్వే డివిజన్ ఏర్పాటు చేసే అంశం కేంద్ర ప్రభుత్వ పరిశీలనలో ఉందని రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ తెలిపారు. ఈ మేరకు బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ ఉపనేత, రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర కు రాసిన లేఖలో రైల్వే డివిజన్ అంశాన్ని పరిశీలిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. భద్రాచలం రోడ్డు (కొత్తగూడెం) రైల్వే స్టేషన్ ఏర్పడి వందేళ్లకు చేరువవుతున్న సందర్భంగా, దాని చారిత్రక నేపథ్యాన్ని వివరిస్తూ.. కొత్తగూడెం కేంద్రంగా రైల్వే డివిజన్ ఏర్పాటు చేయాలని పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల సందర్భంగా.. రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ కు ఎంపీ రవిచంద్ర వినతిపత్రం అందజేశారు. కొత్తగూడెం నుంచి కిరండోల్, మల్కాన్ గిరి, కొవ్వూరు రైల్వే లైన్లు ఏర్పడితే తెలంగాణ, ఛత్తీస్ ఘడ్, ఒడిస్సా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు అనుసంధానంగా ఉంటుందని ఆయన మంత్రికి వివరించారు. ఈ వినతికి స్పందించిన అశ్విని వైష్ణవ్ ఈ సూచనను రైల్వే ఉన్నతాధికారుల పరిశీలనకు పంపామని, పూర్తికాగానే తదుపరి చర్యలు చేపడతామని కేంద్రమంత్రి ఎంపీ రవిచంద్ర కు రాసిన ప్రత్యుత్తరంలో బదులిచ్చారు.

## ఇందిరమ్మ ఇళ్లు నూతన గృహ ప్రవేశం కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు



వరంగల్ /పర్వతగిరి మే06(విజన్ ఆంధ్ర); వర్ధన్నపేట శాసనసభ్యులు కేఆర్ నాగరాజు ఆదేశాల మేరకు పర్వతగిరి మండలం కల్లెడ గ్రామంలో నిర్మాణం పూర్తి అయిన నూతన ఇందిరమ్మ ఇల్లును కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జాటోత్ శ్రీనివాస్ నాయక్ గ్రామ సర్పంచ్ తక్కలపల్లి శ్రీనివాస్,హౌసింగ్ డిఈ, ఏఈచేతుల మీదుగా రిబ్బన్ కట్ చేసి నూతన గృహ ప్రవేశాన్నీ ప్రారంబించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జాటోత్ శ్రీనివాస్ నాయక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో నిరుపేదలకు ఇల్లు కట్టించి వారి కళ్ళలో ఆనందం చూడాలని,స్వంత ఇంటి కళ నిజం చేయాలని ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల గృహ నిర్మాణ పథకం విజయవంతంగా ముందుకు సాగుతోందనీ,రానున్న రోజుల్లో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇల్లు మంజూరు చేస్తామని అన్నారు. నూతన గృహ ప్రవేశం చేసిన మాదారపు మంగమ్మ జంపయ్య లకు నూతన పట్టు వస్త్రాలు అందజేసి హార్థిక శుభాకాంక్షలు తెలియజేశారు. తదంతరం గ్రామపంచాయతీ కార్యాలయంలో సీఎంఆర్ఎఫ్ చెక్కులు లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి సుధాకర్, ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులు వడ్లకొండ రమేష్, మాసాడి రాజేశ్వరరావు,జిల్లా కుమారస్వామి,కాంగ్రెస్ పార్టీ నాయకులు నీలం శ్రీనివాస్, వడ్లకొండ ప్రసాద్,ముదురకోళ్ల ప్రసాద్,నక్క వెంకటేష్,దాసరి సురేష్,దాసరి శ్రీను,జిల్లా ప్రవీణ్, కారోబార్ మధు లతోపాటు తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు నిర్భయంగా ఫిర్యాదు చేయాలి

**- పని ప్రదేశాల్లో మహిళ భద్రతపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు**

**- వేధింపులకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు: షీ టీమ్ హెచ్చరిక**




రాజన్న సిరిసిల్ల జిల్లా,మే 6,(విజన్ ఆంధ్ర) : జిల్లాలో మహిళల భద్రతను బలోపేతం చేయడం లక్ష్యంగా జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే ఆదేశాల మేరకు జిల్లా షీ టీమ్ ఆధ్వర్యంలో మహిళలు పని చేసే ప్రదేశాల్లో ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమాల్లో మహిళలపై లైంగిక వేధింపుల నివారణ, పని ప్రదేశాల్లో భద్రతా చర్యలు, మహిళా చట్టాలపై సమగ్ర అవగాహన కల్పిస్తున్నారు. ఈ సందర్భంగా తంగలపల్లి మండలంలోని తడూర్, గోపాల్రావుపల్లి, లక్ష్మీపూర్ గ్రామాల్లో ఉపాధి హామీ పనులకు వెళ్లే మహిళలకు అవగాహన కల్పించారు. వేధింపులకు గురైతే నిర్భయంగా షీ టీమ్ నెంబర్ 87126 56425 కు ఫిర్యాదు చేయాలని సూచించారు. ఫిర్యాదుదారుల వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు. సోషల్ మీడియాలో అపరిచిత వ్యక్తులతో మాట్లాడకూడదని, వ్యక్తిగత సమాచారాన్ని పంచుకోవద్దని హెచ్చరించారు. ఏప్రిల్ నెలలో జిల్లాలో వేధింపులకు పాల్పడిన వారిపై 4 ఎఫ్ఐఆర్‌లు, 2 పెట్టి కేసులు నమోదు చేసి, వారి తల్లిదండ్రుల సమక్షంలో కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో షీ టీమ్ ఏఎస్ఐలు ప్రమీల, రవి, సిబ్బంది శ్రీలత, శ్రీనివాస్‌తో పాటు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## గోవింద క్షేత్రానికి ఏ.సీ. బహుకరణ

**- దాతృత్వం చాటుకున్న విద్యుత్‌ఉద్యోగి బి.దశరథం ...**



నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (విజన్ ఆంధ్ర): మే06 జిల్లా కేంద్రంలోని హౌసింగ్ బోర్డ్ కాలనీలో గల(గోవింద క్షేత్రం) శ్రీలక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయానికి హౌసింగ్ బోర్డ్ లోని వెంకటేశ్వర కాలనీ కమిటీ కార్యదర్శి విద్యుత్ శాఖఉద్యోగిబి.దశరథం,వరలక్ష్మి దంపతులు1.5 టన్నుల ఎల్.జీ.ఏసీని దేవాలయానికి బుధవారంనాడుబహుకరించారు. 50 వేల రూపాయల విలువగల ఏసీని దేవాలయ కమిటీ కార్యదర్శి ఎం.నాగరాజు కోశాధికారి బాలరాజు,కమిటీ సభ్యులు లక్ష్మీ నరసింహ గౌడ్,రమేష్, చారి, లక్ష్మా రెడ్డి,చిగుళ్ళపల్లి రమణకుమార్ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఆలయ పూజారికి దేవాలయంలో అందజేశారు. స్వామి వారికి ప్రత్యేకపూజలుచేసి,శాలువలు తీర్థ ప్రసాదం అందజేశారు. ఆలయ అభివృద్ధికి తోడ్పడుతున్న వారి కుటుంబానికి స్వామివారి కృపా కటాక్షాలు ఎల్లవేళలా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర కాలనీ సభ్యులు,గోవింద క్షేత్ర కమిటీ సభ్యులు,భజన మండలి సభ్యులు,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## మెగా జాబ్ మేళా పోస్టర్‌ను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ సత్యశారద దేవి



వరంగల్ జిల్లా ప్రతినిధి మే06(విజన్ ఆంధ్ర); ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా యూత్ అండ్ స్పోర్ట్స్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో ఈ నెల 8వ తేదీ శుక్రవారం కాళోజి కళా క్షేత్రంలో నిర్వహించనున్న మెగా జాబ్ మేళా పోస్టర్‌ను వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి దాదాపు 60 కంపెనీలు ఉద్యోగ అవకాశాల కల్పనకు ముందుకు వచ్చాయని తెలిపారు. ఈ జాబ్ మేళా ద్వారా యువతకు ఉపాధి అవకాశాలు లభించే అవకాశం ఉందన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ అర్హతలకు అనుగుణంగా ఉద్యోగాలు పొందాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో డీఎఫ్ఓ నిఖిత బోగా, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) జి సంధ్యారాణి, అదనపు కలెక్టర్ (లోకల్ బాడీ) వై వి గణేష్, వరంగల్ ఆర్డీవో సుమ, యూత్ అండ్ స్పోర్ట్స్ అధికారి రమేష్, జిఎం ఇండస్ట్రియల్ నరసింహమూర్తి సంబంధిత అధికారులు, యూత్ అండ్ స్పోర్ట్స్ డిపార్ట్మెంట్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం

**- రైతులకు ఇబ్బందులు లేకుండా కొనుగోలు ప్రక్రియ నిర్వహించాలి,**

**- రైతుల ఖాతాల్లో చెల్లింపులు త్వరితగతిన జమ చేయాలి,**

**- ఎంపీ డాక్టర్ మల్లు రవి**



నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (విజన్ ఆంధ్ర): మే 06 జిల్లా కేంద్రంలోని నెల్లికొండి మార్కెట్ యార్డ్‌లో వరి, మొక్కజొన్న కొనుగోలు ప్రక్రియను బుధవారం సాయంత్రం నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి, జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్, నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి లు కొనుగోలు ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మార్కెట్ యార్డ్‌లో కొనసాగుతున్న మొక్కజొన్న కొనుగోలు ప్రక్రియను దగ్గరగా పరిశీలించి, రైతులతో ప్రత్యక్షంగా మాట్లాడి వారి సమస్యలు, గన్ని బ్యాగుల సేకరణ, తూకం తదితర అంశాలపై రైతులు, అధికారులతో ఆరా తీశారు. తిమ్మసానిపల్లి గ్రామానికి చెందిన రైతులు రాముతో ఎంపీ ప్రత్యక్షంగా ఫోన్లో మాట్లాడి రైతు తన పొలంలో ఇంత మొక్కజొన్న పంట పండించారు ఎంత దిగుబడి వచ్చింది కొనుగోలు ప్రక్రియ ఎలా జరిగింది అనే అంశంపై రైతుతో ప్రత్యక్షంగా ఆరా తీశారు. ధాన్యం తూకం, తేమ శాతం కొలతలు, రికార్డు నమోదు విధానం వంటి అంశాలను సవివరంగా పరిశీలించారు. కొనుగోలు కేంద్రాల్లో ఎటువంటి అవకతవకలు చోటుచేసుకోకుండా పర్యవేక్షణను మరింత కట్టుదిట్టం చేయాలని మార్క్ ఫైడ్ అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ మల్లు రవి మాట్లాడుతూ..., రైతులకు రైతు ప్రజా ప్రభుత్వం నిర్ణయించిన కనీస మద్దతు ధర (మీస్రా) పూర్తి స్థాయిలో అందేలా చర్యలు తీసుకోవడం అత్యంత ముఖ్యమని ఆయన తెలిపారు. రైతులు తమ పంటను మార్కెట్ యార్డ్‌కు తీసుకువచ్చిన వెంటనే టోకెన్ల ఆధారంగా నమోదు చేసి, ఆలస్యం లేకుండా కొనుగోలు ప్రక్రియ పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. రైతులకు అనవసరమైన వేచిచూపులు లేకుండా పారదర్శకంగా వ్యవహరించాలని ఎంపీ స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం రైతుల నుండి ప్రతి గింజ కొనుగోలు చేస్తుందని రైతులు ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఎంపీ సందర్భంగా కోరారు. అదేవిధంగా, కొనుగోలు అనంతరం రైతుల బ్యాంక్ ఖాతాల్లో చెల్లింపులు త్వరితగతిన జమ అయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ మాట్లాడుతూ. మొక్కజొన్న కొనుగోలు ప్రక్రియను వేగవంతంగా చేసేందుకు జిల్లా యంత్రాంగం పటిష్ట చర్యలు తీసుకుంటుందని కలెక్టర్ వెల్లడించారు. గన్ని సంచుల కొరతను తీర్చే విధంగా నేరుగా రైతుల నుండే గన్ని సంచులు తీసుకొని గని సంచులకు అవసరమైన రేటు నేరుగా రైతుల ఖాతాల్లో జమ చేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. మార్కెట్ యార్డ్ పరిధిలో త్రాగునీరు, నీడ, విశ్రాంతి కోసం షెడ్లు, నిల్వ గోదాములు, రవాణా సౌకర్యాలు వంటి మౌలిక వసతులను మరింత మెరుగుపరచాలని అధికారులను ఆదేశించారు. కొనుగోలు ప్రక్రియలు చేపట్టాల్సిన అంశాలను కలెక్టర్ అధికారులను స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. కొనుగోలు కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు పూర్తిగా సిద్ధంగా ఉన్నాయని, రైతులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. తేమ శాతం, నాణ్యత ప్రమాణాలను కచ్చితంగా పాటిస్తూ కొనుగోళ్లు నిర్వహిస్తున్నామని చెప్పారు. ఈ సందర్శనలో రైతులు తమ సమస్యలను తెలియజేస్తూ తక్షణ పరిష్కారం కోరగా, సంబంధిత అధికారులు వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తామని కలెక్టర్ రైతులకు హామీ ఇచ్చారు. రైతులకు ఎలాంటి సమస్యలు వచ్చినా తన దృష్టికి నేరుగా తీసుకురావాలని ఎల్లవేళలా అందుబాటులో ఉంటాను కలెక్టర్ ఈ సందర్భంగా రైతులకు తెలిపారు. నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి మాట్లాడుతూ. కొనుగోలు ప్రక్రియలో మధ్యవర్తుల జోక్యం లేకుండా పూర్తిగా పారదర్శక విధానంలో వ్యవహరించాలని అధికారులకు ఆయన స్పష్టం చేశారు. రైతులకు అనుకూల వాతావరణంలో, వేగవంతమైన, నిష్పాక్షికమైన కొనుగోలు ప్రక్రియను అమలు చేయడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ఆ విధంగానే క్షేత్రస్థాయి లో అధికారులు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే కోరారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో ప్రజా ప్రభుత్వం రైతు సంక్షేమానికి పెద్ద పీట వేస్తుందని, రైతులకు నష్టం కలిగించే ఏ విషయంపై ఉపేక్షించమని అధికారులకు ఎమ్మెల్యే స్పష్టం చేశారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా కొనుగోలు ప్రక్రియలు నిర్వహించాలని ఆయన కోరారు. రైతులు పలు సమస్యలను తీసుకురాగా వాటిని వెంటనే పరిష్కరించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అవసరమైతే సిబ్బందిని పెంచుకొని రైతుల సమస్యలనుపరిష్కరించాలని వారు అధికారులకు ఆదేశించారు. వారి వెంట మార్క్ ఫైడ్, పౌరసరఫరాలు, మార్కెటింగ్ శాఖల అధికారులు, రైతులు, తదితరులు ఉన్నారు.

## కెటిఆర్... నోరు జాగ్రత్త..



వరంగల్ జిల్లా ప్రతినిధి మే06(విజన్ ఆంధ్ర); పచ్చకామర్లోనికి లోకమంతా పచ్చగా కనిపించినట్లు..పది సంవత్సరాలు రాష్ట్రాన్ని నిలువు దోపిడీ చేసిన కేసిఆర్ కేటీఆర్ కుటుంబ సభ్యులు దోచుకున్నట్లు రాష్ట్రని అప్పుల పాలు చేసి మీరు దోచుకున్నట్లు అందరూ దోచుకుంటారనుకోవడం భ్రమ అని వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు పిన్నింటి అనిల్ రావు అన్నారు. రైతులపై కపట ప్రేమ వలకబోస్తు పది సంవత్సరాలు పబ్బం గడుపుకున్న బిఆర్ యస్ పార్టీ కెటిఆర్ కుటుంబం వరంగల్ లో రైతు సంగ్రామ సదస్సు ఏర్పాటు చేసి కాంగ్రెస్ పార్టీ సియం రేవంత్ రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేయడం దెయ్యాలు వేదాలు వల్లించిన విధంగా ఉన్నాయని అన్నారు. యూరియా కోరత కరెంటు కోతలు అని పచ్చి అబద్ధాలు చెబుతున్న కేటిఆర్ ప్రస్తుతం కల్లాల్లో ఉన్న మొక్కజొన్నలు వడ్లు రాశులు కనబడటం లేదా...? లేక నీ ఫాం హౌస్ లో పండించి పంపించావా..? అని ఎద్దేవా చేశారు. దరిద్రపు గొట్టు బిఆర్ యస్ పార్టీ అధికారంలో నుండి పొయినాకే దేశంలో అన్ని రాష్ట్రాల కంటే తెలంగాణా రాష్ట్రంలో రైతులు ఎక్కువ పంట పండిస్తున్నారని అన్నారు. ఇటీవల సొంత చెల్లిని కుటుంబం నుండి వెళివేస్తే తానే సొంతంగా పార్టీ పెట్టి ప్రత్యక్షంగానే తెలంగాణ రాష్ట్రాన్ని తండ్రి, కొడుకు,బావే..ముంచారని బఆరోపిస్తుంటే సరైన సమాధానం చెప్పలేక దిక్కుతోచక మతి భ్రమించి వరంగల్ కు వచ్చి రైతులపై సవతి తల్లి ప్రేమ చూపెట్టడం దారుణం అని అన్నారు. కాంగ్రెస్ పార్టీని కానీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కానీ వరంగల్ జిల్లా మంత్రులను పై కాని అనుచిత వ్యాఖ్యలు చేస్తే కాంగ్రెస్ కార్యకర్తలు అభిమానులు చూస్తూ ఊరుకోరని కేటీఆర్ నాలుక చిరుతారని అన్నారు. ఇప్పటికైనా కేటీఆర్ నోరు అదుపులో పెట్టుకోవాలి అబద్ధాలు పుండాకోరు ముచట్లు మానుకోవాలని లేదంటే ప్రజలు కూడా గట్టి సమాధానం చెబుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి

**- కలెక్టర్ గరిమ అగ్రవాల్**



బోయినపల్లి/వేములవాడ, మే 06 (విజన్ ఆంధ్ర): జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ అధికారులకు ఆదేశించారు. కొనుగోలు కేంద్రాలకు లారీల సంఖ్యను పెంచాలని కాంట్రాక్టర్లకు సూచించారు. బోయినపల్లి మండలం కొదురుపాక గ్రామం, వేములవాడ అర్బన్ మండలం అనుపురంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కొనుగోలు కేంద్రాలను బుధవారం కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఇప్పటివరకు వచ్చిన ధాన్యం, కొనుగోలు వివరాలు, రైస్ మిల్లులకు తరలింపు అంశాలపై ఆరా తీశారు. కలెక్టర్ మాట్లాడుతూ, తూకానికి అనుగుణంగా లారీలను సమకూర్చాలని, రైతులకు అవసరమైన వసతులు కల్పించాలని సూచించారు. అకాల వర్షాల నేపథ్యంలో ధాన్యం తడవకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. నిబంధనల ప్రకారం ధాన్యం కొనుగోలు జరగాలని తెలిపారు. హమాలీల సంఖ్య పెంచాలి బోయినపల్లి మండలం జెగ్గారావుపల్లి గ్రామంలోని సుహాస్ రైస్ మిల్లును కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ధాన్యం నిల్వలు, అన్‌లోడింగ్ ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా రైస్ మిల్లర్లకు హమాలీల సంఖ్య వెంటనే పెంచాలని, కొనుగోలు కేంద్రాల నుంచి వచ్చే ధాన్యాన్ని వేగంగా అన్‌లోడింగ్ చేయాలని ఆదేశించారు. ఆన్లైన్ ఎంట్రీలు పూర్తి చేయాలని సూచించారు. రైతుల ఖాతాల్లో డబ్బులు వేగంగా జమ అయ్యేలా చర్యలు తీసుకోవాలని పౌర సరఫరాల శాఖ అధికారులను ఆదేశించారు. లారీల సమీకరణలో ఇబ్బందులు లేకుండా ట్రాన్స్‌పోర్ట్ ఏర్పాట్లు చేయాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాలను నిరంతరం పరిశీలిస్తూ సమన్వయంతో పని చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి ఎల్. బుచ్చిబాబు, మేనేజర్ నరసింహ, జిల్లా సహకార అధికారి రామకృష్ణ, జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, తహసీల్దార్ షరీఫుద్దిన్ తదితరులు పాల్గొన్నారు.

## అంతరాలు లేని సమాజ నిర్మాణమే సీపీఐ ధ్యేయం

**- సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాస రావు**

**- హనుమకొండలో సిపిఐ శిక్షణా శిబిరం**

హనుమకొండ జిల్లా ప్రతినిధి మే 06 ( విజన్ ఆంధ్ర ) అంతరాలు లేని సమ సమాజ నిర్మాణమే సీపీఐ ధ్యేయం అని సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాస రావు అన్నారు. హనుమకొండలో సిపిఐ కార్యకర్తల శిక్షణా శిబిరం బుధవారం బాలసముద్రంలోని సిపిఐ జిల్లా కార్యాలయంలో జరిగింది. ఈ శిబిరం ప్రారంభోత్సవ కార్యక్రమంలో తక్కళ్లపల్లి శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రస్తుత పెట్టుబడిదారీ దోపిడీ వ్యవస్థలో పేదలు, ధనికుల మధ్య తారతమ్యం పెరుగుతూ పోతున్నదని, అయినా పాలకులు పేదల అభివృద్ధిని విస్మరించి కార్పొరేట్, పెట్టుబడిదారీ శక్తుల కోసమే పని చేస్తున్నారని అన్నారు. ఒకే దేశంలో ఒకేసారి స్వాతంత్ర్యం వచ్చిన ప్రజల మధ్య రోజూవారి ఆదాయం వ్యత్యాసం వేల రెట్లు ఎక్కువగా ఉందని, ఇది ప్రజాస్వామ్య వ్యవస్థకు మంచిది కాదన్నారు. ఈ క్రమంలో దేశంలోని భూర్జువా రాజకీయ పార్టీలు కులం, మతం పేరుతో ప్రజలను విభజించి పాలిస్తూ దోపిడీ పై తిరుగుబాటు చేయకుండా అడ్డుకుంటున్నాయన్నారు. ఈ తరుణంలో ప్రస్తుత రాజకీయ పరిస్థితుల్లో వామపక్షాలు బలోపేతం కావాల్సిన అవసరం ఉందన్నారు. కులం, మతం పేరుతో రాజకీయ లబ్ధి పొందాలని చూసే పార్టీలకు కాలం చెల్లిందన్నారు. లౌకిక దేశమైన భారత దేశంలో మత రాజకీయాలు, మతోన్మాద శక్తులు అంతరించిపోక తప్పదని అన్నారు. కేంద్రంలో గత పదేళ్ల పాటు అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు మేలు చేకూర్చేందుకే పని చేసిందని, తిరిగి మరోసారి వారి అండతోనే అధికారంలోకి వచ్చి వారి మేలుకోసమే పనిచేస్తున్నదని విమర్శించారు. పేదలు, మధ్య తరగతి వర్గాల ప్రజల సమస్యలను పట్టించుకోవడం లేదని అన్నారు. దళితుల, గిరిజనుల, మైనారిటీలపై బీజేపీ పాలిత రాష్ట్రాలలో దాడులు పెరిగాయని, చివరకు రాజ్యాంగం,




ప్రజాస్వామ్య వ్యవస్థలను కూడా ధ్వంసం చేసే ప్రయత్నం చేశారన్నారు. కమ్యూనిస్టులు, లౌకిక శక్తులతోనే ప్రజాస్వామ్య, రాజ్యాంగ రక్షణ సాధ్యమని, గడిచిన లోక్ సభ ఎన్నికలలో దేశ ప్రజలు మోడీ కి గుణపాఠం చెప్పినా ఆయన వైఖరిలో ఎలాంటి మార్పు రాలేదని అన్నారు. తెలంగాణ విభజన హామీలు నెరవేర్చకున్నా కేంద్ర ప్రభుత్వానికి భజన చేస్తున్న బీజేపీ నాయకులు తెలంగాణ ప్రజలు గుణపాఠం చెప్పక తప్పదని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా ఉమ్మడి వరంగల్ జిల్లా అభివృద్ధి కి ప్రత్యేక నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ శిక్షణా శిబిర కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి జిల్లా సహాయ కార్యదర్శులు తోట బిక్షపతి, నాయకులు ఏదునూరి వెంకట్రాజం , కర్రె లక్ష్మణ్, కొట్టెపాక రవి, బత్తిని సదానందం, యాకూబ్,తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కోర్టు ను సందర్శించిన ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి



ఖమ్మం, మే 6( విజన్ ఆంధ్ర ) : జిల్లా ప్రధాన న్యాయస్థానాన్ని ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామ సహాయం రఘురాం రెడ్డి జిల్లా బార్ అసోసియేషన్ ఆహ్వానం మేరకు బుధవారం సందర్శించారు. జిల్లా ప్రధాన న్యాయమూర్తి రాజగోపాల్ ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎంపీని జిల్లా జడ్జి సత్కరించారు. వేసవికాలం తీవ్రమైన ఎండల దృష్ట్యా... జిల్లా ప్రధాన కోర్టుకు వివిధ ప్రాంతాల నుంచి వచ్చే కక్షిదారుల కోసం రామసహాయం కల్పనా రెడ్డి జ్ఞాపకార్థం ఏప్రిల్ 28న ప్రారంభమైన దద్దోజనం, పెరుగన్నం పంపిణీ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. స్వయంగా పలువురు కక్షిదారులకు వడ్డించారు. జూన్ ఒకటో తేదీ వరకు నిరంతరం ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా న్యాయవాదులు, కక్షిదారులు ఎంపీకి కృతజ్ఞతలు తెలిపారు. సొసైటీ ప్రెసిడెంట్ రాజశేఖర్ రెడ్డి ఆహ్వానం మేరకు సొసైటీ రూమ్ ను ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి సందర్శించారు ఈ కార్యక్రమంలో..: సీనియర్ న్యాయవాదులు స్వామి రమేష్ కుమార్, నిరంజన్ రెడ్డి, జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులు యడ్లపల్లి రమేష్, సెక్రటరీ కొప్పుల రవి, దండ సుధాకర్, జిపి రవీందర్, పి పి శరత్ కుమార్ రెడ్డి, ఏజిపి రత్నాకర్, తాళ్లూరి దిలీప్, మహిళా న్యాయవాదులు ఊటుకూరి విజయలక్ష్మి, రాధమ్మ, దేవరకొండ కళ్యాణి, తస్నీరు లలిత, ప్రీతి, కాంగ్రెస్ నాయకులు కొప్పుల చంద్రశేఖర్, పలువురు సీనియర్, జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

## రైతు సంక్షేమంలో భాగంగా కొనుగోలు కేంద్రాల ద్వారా వరిధాన్యం నుగోలు

**- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



మంచిర్యాల జిల్లా ప్రతినిధి మే 06,(విజన్ ఆంధ్ర ) : రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల ద్వారా నిబంధనల ప్రకారం రైతుల వద్ద నుండి వరి ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని జైపూర్ మండలం టేకుమట్ల, ఇందారం, షెట్ పల్లి, నర్సింగాపూర్ గ్రామాలలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి ధాన్యం కొనుగోలు ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి మద్దతు ధర చెల్లించి రైతుల వద్ద నుండి వరి ధాన్యం కొనుగోలు చేస్తుందని తెలిపారు. అకాల వర్షాల నేపథ్యంలో తడిసిన ధాన్యాన్ని త్వరగా ఆరబెట్టి రైస్ మిల్లులకు తరలించాలని, రైతులు ధాన్యాన్ని నిబంధనల ప్రకారం కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని, రైతుల సౌకర్యార్థం కొనుగోలు కేంద్రాలలో త్రాగునీరు, నీడ సౌకర్యాలు కల్పించడంతో పాటు తూకం యంత్రాలు, ప్యాడి క్లీనర్లు ఇతర సదుపాయాలు కల్పించాలని తెలిపారు. రైతు వివరాలను సిస్టం లో నమోదు చేసి ఆధార్ కార్డు ద్వారా వారి గుర్తింపును ధృవీకరించాలని, రైతు భూమి విస్తీర్ణం, పండించిన ధాన్యం వివరాలను సరి చూడాలని, ధాన్యం నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా ఉండే విధంగా పరిశీలించాలని తెలిపారు. కొనుగోలు చేసిన ధాన్యానికి సంబంధించి రైతుల బ్యాంకు ఖాతాలలో నగదు జమ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# "రైతు వారోత్సవాలలో పాల్గొన్న జిల్లా కలెక్టర్



వరంగల్ జిల్లా ప్రతినిధి మే06(విజన్ ఆంధ్ర); 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా వ్యవసాయ శాఖ మరియు అనుబంధ శాఖల ఆధ్వర్యంలో బుధవారం ఇనుమాముల మార్కెట్ యార్డులో రైతు వారోత్సవాలను నిర్వహించారు.ఈ కార్యక్రమం బుధవారం రోజు "రైతు వారోత్సవాలలో భాగంగా వరంగల్ (ఏనుమాముల) వ్యవసాయ మార్కెట్‌లో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పాల్గొని రైతులకు సంబంధించిన పలు అంశాలపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో రైతులు పండించిన పంటలు ముఖ్యంగా కాటన్ మేజ్, చిల్లి, ప్యాడి ఈ నాలుగు పంటలు తెలంగాణలో విరివిగా పడుతుందని, అట్టి పంటలను మనము మార్కెటింగ్ ద్వారా ఎక్స్పోర్ట్ చేసే అవకాశాలు చాలా ఉన్నాయని ముఖ్యంగా కాటన్ చూసినట్లయితే కాటన్ కి విదేశాల్లో విపరీతమైన ధర పలుకుతుందని, ఈ పంటను నాణ్యతగా మనం ప్యాక్ చేసేందుకు అన్ని బ్యాగులు కాకుండా ప్రత్యేక ప్యాకింగ్ లో చేసినట్లయితే మరింతగా నాణ్యత పెరుగుతుందని ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. రైతులకు మార్కెటింగ్, నిల్వ, ధరల సమాచారం, రవాణా సదుపాయాలు వంటి అంశాలపై అధికారులు వివరించారు.ఈ కార్యక్రమంలో రైతులు తమ పంటలకు సరైన ధరలు పొందేందుకు మార్కెట్ యార్డ్‌లో అందుబాటులో ఉన్న సౌకర్యాలను ఉపయోగించుకోవాలని సూచించారు. అలాగే రైతు ఉత్పత్తిదారుల సంఘాలు (FPO) ద్వారా రైతులు మరింత లాభాలు పొందవచ్చని తెలియజేశారు. మార్కెట్‌లో ఉన్న గిడ్డంగులు, తూకం సదుపాయాలు, బ్యాంకింగ్ సేవలు, ఎఫ్‌పీవోలు, రవాణా సదుపాయాలు వంటి అంశాలపై అధికారులు వివరించారు. రైతులు తమ పంటలను నేరుగా మార్కెట్‌కు తీసుకువచ్చి విక్రయించాలని సూచించారు. ఈ కార్యక్రమానికి మార్కెటింగ్ శాఖ అదరపు సంచాలకులు ఆర్ లక్ష్మణుడు హైదరాబాదు నుంచి ఈ కార్యక్రమానికి హాజరయ్యారు ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ జి సంధ్యారాణి, అదనపు కలెక్టర్ లోకల్ బాడీ వైవి గణేష్, అదనపు సంచాలకులు మార్కెటింగ్ హైదరాబాదు ఆర్ లక్ష్మణుడు, వ్యవసాయ శాఖ అధికారి అనురాధ, జడ్పీ సీఈఓ రామ్ రెడ్డి, జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి సురేఖ, లీడర్ బ్యాంక్ అధికారులు రాజు,ఉన్నత శ్రేణి కార్యదర్శి ఆర్.మల్లేశం,గ్రేట్. 2 కార్యదర్శి ఎస్.రాము, అధ్యక్షులు బొమ్మినేని రవీందర్ రెడ్డి, చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రియల్ వరంగల్ గారు మాడూరి వేద ప్రకాష్, సంబంధిత అధికారులు మరియు వ్యాపారులు రైతులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి

- నాలా కన్వెన్షన్ లేకుండా వ్యవసాయ భూముల్లో భవన నిర్మాణాలు...
- బహుళ అంతస్తుల నిర్మాణాలకు అనుమతులు శూన్యం...
- భారీగా కొనసాగుతున్న నిర్మాణాలు...
- పట్టించుకోని అధికార యంత్రాంగం....
- పైరవీ కారణ జోరు







భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో, మే 6(విజన్ ఆంధ్ర) : - ఇల్లందు మండల పట్టణ పరిధిలోని వ్యవసాయ భూముల్లో ప్రభుత్వ నియమ నిబంధనలకు విరుద్ధంగా భవన నిర్మాణాలు కొనసాగడం వలన ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి పడుతుంది. వ్యవసాయ భూముల్లో నిర్మాణాలు కొనసాగించాలంటే సంబంధిత పలు ప్రభుత్వ శాఖల అనుమతులు తప్పనిసరి. వ్యవసాయ భూములను వ్యవసాయేతర భూములుగా మార్చడానికి రెవిన్యూ శాఖ పరిధిలో యజమానులు లేదా కొనుగోలుదారులు ముందస్తు దరఖాస్తు చేసుకొని వ్యవసాయేతర భూమిగా మార్చుకొనడానికి రెవెన్యూ శాఖకు చెల్లించవలసిన రుసుమును చెల్లించి ప్రభుత్వ అనుమతి పొందవలసి ఉంటుంది. అనంతరం రిజిస్ట్రేషన్ కార్యాలయం నందు కొనుగోలు చేసిన వ్యక్తులు రిజిస్ట్రేషన్ చేయించుకున్న తదుపరి ఆయా భూ పరిధిలోని మున్సిపల్ శాఖ కార్యాలయం లేదా గ్రామ పంచాయతీ కార్యాలయాలలో భవన నిర్మాణాలకు దరఖాస్తు చేసుకొని ఆయా కార్యాలయాలకు చెల్లించవలసిన ఫీజులు చెల్లించిన తదుపరి ఆయా కార్యాలయాల నుండి నిర్మాణ అనుమతులు పొందిన తదుపరి భవన నిర్మాణాలు చేపట్టవలసి ఉంటుంది . పట్టణ పరిధిలోని 537 / 2 / 4 వ్యవసాయ భూమిలో కొనసాగుతున్న ఏ విధమైన ప్రభుత్వా అనుమతులు లేకున్నప్పటికీ అధికారులు పట్టించుకున్న పాపాన పోలేదు. గ్రామ పంచాయతీల పరిధిలో నిర్మాణాలు కొనసాగుతున్నప్పటికీ ప్రభుత్వ కార్యదర్శులు గాని గ్రామపంచాయతీ సిబ్బంది గాని తమకు సంబంధం లేని వ్యవహారాలుగా వ్యవహరిస్తున్నారు. గ్రామ పంచాయతీల పరిధిలో బహుళ అంటతస్తులకు అనుమతులు లేకున్నప్పటికీ మూడు అంతస్తుల భవనాలను విచ్చలవిడిగా నిర్మిస్తున్నారు. వివిధ శాఖల ద్వారా ప్రభుత్వానికి రావలసిన ఆదాయానికి భారీగా గండి పడుతుంది . గ్రామ పంచాయతీల పరిధిలో 1 / 70 అమలులో ఉండడం వలన వ్యవసాయ భూములను కొనుగోలు చేసిన లబ్ధిదారులు గిరిజనేతర్లు కావడం వలన నాలా కన్వెన్షన్ లేకుండా, రిజిస్ట్రేషన్ లేకుండా నిర్మాణాలు చేపట్టడం వెనుక పైరవీ కారుల అండదండలు పుష్కలంగా ఉన్నాయనే విమర్శలు వినవస్తున్నాయి. పైరవీ కారులు నాయాన భయానా ప్రభుత్వ అధికారులను శాసిస్తూ నిర్మాణదారులకు సహకరిస్తున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ప్రభుత్వ ఆదాయాలకు చట్టాలు ఒక అడ్డంకి అయితే, రాజకీయ నాయకుల పైరవీలు వలన ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి పడుతుంది. పట్టణ పరిధిలో1 / 70 యాక్టు వర్తించనప్పటికీ నాలా కన్వెన్షన్ లేకుండా ప్రభుత్వ అధికారులకు కనుసన్నల్లోనే నిర్మాణాలు కొనసాగడం గమనార్హం .

# రైతు సంక్షేమంలో భాగంగా కొనుగోలు కేంద్రాల ద్వారా వరిధాన్యం నుగోలు

**- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



మంచిర్యాల జిల్లా ప్రతినిధి మే 06,(విజన్ ఆంధ్ర ) : రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల ద్వారా నిబంధనల ప్రకారం రైతుల వద్ద నుండి వరి ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని జైపూర్ మండలం టేకుమట్ల, ఇందారం, షెట్ పల్లి, నర్సింగాపూర్ గ్రామాలలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి ధాన్యం కొనుగోలు ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి మద్దతు ధర చెల్లించి రైతుల వద్ద నుండి వరి ధాన్యం కొనుగోలు చేస్తుందని తెలిపారు. అకాల వర్షాల నేపథ్యంలో తడిసిన ధాన్యాన్ని త్వరగా ఆరబెట్టి రైస్ మిల్లులకు తరలించాలని, రైతులు ధాన్యాన్ని నిబంధనల ప్రకారం కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని, రైతుల సౌకర్యార్థం కొనుగోలు కేంద్రాలలో త్రాగునీరు, నీడ సౌకర్యాలు కల్పించడంతో పాటు తూకం యంత్రాలు, ప్యాడి క్లీనర్లు ఇతర సదుపాయాలు కల్పించాలని తెలిపారు. రైతు వివరాలను సిస్టం లో నమోదు చేసి ఆధార్ కార్డు ద్వారా వారి గుర్తింపును ధృవీకరించాలని, రైతు భూమి విస్తీర్ణం, పండించిన ధాన్యం వివరాలను సరి చూడాలని, ధాన్యం నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా ఉండే విధంగా పరిశీలించాలని తెలిపారు. కొనుగోలు చేసిన ధాన్యానికి సంబంధించి రైతుల బ్యాంకు ఖాతాలలో నగదు జమ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పేదల సంక్షేమం, రైతు అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం...

**- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**



ఖమ్మం/ నేలకొండపల్లి, మే 06( విజన్ ఆంధ్ర ) : పేదల సంక్షేమం, రైతుల అభివృద్ధే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి బుధవారం నేలకొండపల్లి మండలం గువ్వల గూడెం గ్రామంలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన ప్రజాదర్బార్‌లో ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాంరెడ్డి, జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, అదనపు కలెక్టర్ పి.శ్రీనివాస్ రెడ్డిలతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూలి ప్రజల దీవెనలతో ఏర్పడిన ప్రజాప్రభుత్వం గడచిన రెండు సంవత్సరాల నాలుగు నెలల కాలంలో పేద ప్రజలకు అండగా ఉంటూ, పేదల అభివృద్ధి సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తుందని అన్నారు. రైతు సంక్షేమంలో ఎక్కడ తగ్గకుండా, నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పన చేయడంలో దేశంలోనే అన్ని రాష్ట్రాల కంటే అధికంగా చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయాలని లక్ష్యంగా ఉన్నట్లు తెలిపారు. ప్రజలు తమ పనుల కోసం ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగే పరిస్థితి రాకుండా, ప్రభుత్వం ఏర్పడిన తొలి నాళ్లలోనే ప్రభుత్వ యంత్రాంగాన్ని ప్రజల వద్దకు పంపి ప్రజా పాలన దరఖాస్తులు స్వీకరించామని అన్నారు. దొరల పాలనలో లక్ష రూపాయల రుణమాఫీ చేయకుండా రైతులను మోసం చేస్తే, తమ ప్రభుత్వం ఏర్పడిన తొలి ఏడాదిలో 25 లక్షల మంది రైతులకు 21 వేల కోట్ల రూపాయల రెండు లక్షల వరకు రుణమాఫీ చేశామని, గత పాలకులు వరి వేస్తే ఉరి వేసినట్లే అని బెదిరిస్తే, తమ ప్రభుత్వం పూర్తి పంటను మద్దతు ధరతో కొనుగోలు చేయడంతో పాటు సన్న వడ్లకు క్వింటాల్‌కు 500 రూపాయలు చెల్లించామని అన్నారు. రైతు భరోసా క్రింద ఎకరానికి 12 వేలు పంట సహాయం అందిస్తున్నామని అన్నారు. ప్రస్తుత సంవత్సరం భారీ ఎత్తున వడ్లు, మొక్కజొన్న పంట పండినప్పటికీ ప్రతి గింజను మద్దతు ధరకు కొనుగోలు చేస్తామని మంత్రి స్పష్టం చేశారు.ఇందిరమ్మ ఇండ్ల పథకం క్రింద ఇప్పటికే పెద్ద ఎత్తున ఇండ్లు మంజూరు చేశామని, అర్హులైన ప్రతి లబ్ధిదారునికి ఇండ్లు అందించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. మే నెలాఖరికి రెండవ విడత ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ప్రతి మండలాన్ని క్లస్టర్లుగా విభజించి ప్రజాదర్బార్ నిర్వహిస్తున్నామని, వేల సంఖ్యలో దరఖాస్తులు అందాయని తెలిపారు. ముఖ్యంగా ఇందిరమ్మ ఇండ్ల కోసం అధిక దరఖాస్తులు వచ్చినట్లు చెప్పారు. ధరణి కారణంగా వచ్చిన భూ సమస్యలను భూ భారతి ద్వారా పరిష్కరిస్తున్నామని, పెండింగ్‌లో ఉన్న సాదా బైనామా దరఖాస్తులను అర్హత మేరకు త్వరలో పరిష్కరిస్తామని అన్నారు. రాబోయే 35 రోజులలో సాదా బైనమా దరఖాస్తులు అర్హత మేరకు పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రజా దర్బార్ లో వచ్చిన న్యాయబద్ధమైన ప్రతి దరఖాస్తుకు గరిష్టంగా మూడు నెలలలో పరిష్కారం చూపుతామని మంత్రి హామీ ఇచ్చారు. జిల్లాకలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూలి ప్రజాదర్బార్ ద్వారా వచ్చిన దరఖాస్తులను సంబంధిత శాఖల ద్వారా పరిశీలించి త్వరితగతిన పరిష్కారం కోసం చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

## టెక్నికల్, బ్యాంకింగ్ కోర్సుల్లో ఉచిత శిక్షణ

**- జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**



రాజన్న సిరిసిల్ల, మే 06,(విజన్ ఆంధ్ర): సిరిసిల్ల టాస్క్(తెలంగాణ అకాడమీ ఆఫ్ స్కిల్ అండ్ నాలెడ్జ్) రీజనల్ సెంటర్లో టెక్నికల్ కోర్సులు, బ్యాంకింగ్ నందు ఉచిత శిక్షణ అందిస్తున్నామని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. డిగ్రీ/బీటెక్ అభ్యర్థులకు ఈ నెల 8వ తేదీన రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని జిల్లా కేంద్ర గ్రంథాలయంలో ఓరియెంటషన్ కు హాజరు కావాలని సూచించారు. అర్హత, ఆసక్తి ఉన్న అభ్యర్థులకు 11 వ తేదీ నుంచి బ్యాచ్ ప్రారంభం అవుతుందని తెలిపారు. టాస్క్ నందు శిక్షణ పొందిన అభ్యర్థులకు మంచి ప్యాకేజీలతో ఉపాధి అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు. నిరుద్యోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మిగతా వివరాలకు 9573420718, 7075522671 నంబర్లలో సంప్రదించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు.

# "బెస్ట్ ఎన్జీవో అవార్డ్ 2026" స్కోప్ ఎన్జీవోకు జనగామ జిల్లా గౌరవం









జనగామ మే 06,(విజన్ ఆంధ్ర): మే డే సందర్భంగా జనగామ జిల్లాలో సామాజిక బాధ్యతతో, మానవతా దృక్పథంతో సేవలందిస్తున్న స్పందన కల్చరల్ ఆర్గనైజేషన్ ఫర్ ప్రోగ్రెసివ్ ఎడ్యుకేషన్ (స్కోప్) ఎన్జీవోకు విశిష్ట గౌరవం లభించింది. బాలల భవిష్యత్ కోసం సమగ్రంగా పనిచేస్తూ, బాలల హక్కుల పరిరక్షణలో చూపిన కృషికి గుర్తింపుగా లిలి"జనగామ జిల్లా బెస్ట్ ఎన్జీవో అవార్డ్ 2026"లిలిను అందజేశారు. ఈ అవార్డును జనగామ జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో, కార్మిక, ఉపాధి, శిక్షణ & కర్మాగారాల శాఖల సౌజన్యంతో స్కోప్ ఎన్జీవో ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ శ్రీ జి. మనోజ్ కుమార్ స్వీకరించారు. గత రెండు సంవత్సరాలుగా అమలు చేస్తున్న "యాక్సిస్ టు జస్టిస్ ఫర్ చిల్డ్రన్" ప్రాజెక్ట్ ద్వారా స్కోప్ ఎన్జీవో బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన, బాల్య వివాహాల నివారణ, బాలల హక్కుల పరిరక్షణలో విశేష సేవలందిస్తోంది. చదువుకోవాల్సిన వయసులో పనుల్లో నలిగిపోతున్న చిన్నారులను గుర్తించి, వారిని విద్యా ప్రవాహంలోకి తీసుకురావడంలో సంస్థ నిరంతరం కృషి చేస్తోంది. సుప్రీమ్ కోర్టు అడ్వకేట్ మరియు బాలల హక్కుల కార్యకర్త శ్రీ భువన్ రిభు గారి స్ఫూర్తితో, స్కోప్ టీమ్ సభ్యులు తరుణ్, అజిత్, లావణ్య, అశోక్ గ్రామాలు, బస్తీలు, పాఠశాలలు, కార్మిక ప్రాంతాల్లో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. "బాల్యం పనికోసం కాదుడ భవిష్యత్తు నిర్మాణం కోసం" అనే సందేశాన్ని సమాజంలో విస్తృతంగా ప్రచారం చేశారు. అలాగే బాల్య వివాహాల నిరోధంలో కీలక పాత్ర పోషిస్తూ, గ్రామ స్థాయిలో అవగాహన సమావేశాలు, యువతతో చర్చలు, మహిళా సంఘాలతో కార్యక్రమాలు నిర్వహించి అనేక బాల్య వివాహాలను అడ్డుకున్నారు. సమాచారం అందిన వెంటనే సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకుని పలువురు బాలికల జీవితాల్లో కొత్త ఆశలు నింపారు. జనగామ జిల్లా ఏర్పడినప్పటి నుండి బాల కార్మిక నిర్మూలనలో నమోదైన మొత్తం 63 ఎఫ్ఐఆర్లలో, స్కోప్ ప్రాజెక్ట్ ద్వారా మాత్రమే 53 కేసులు నమోదు కావడం విశేషం. ఇది వరంగల్ కమిషనర్ పరిధిలో అత్యధికంగా నమోదైన కేసులుగా నిలిచింది. ఈ విజయ ప్రయాణంలో పోలీస్ శాఖ, మహిళా & శిశు సంక్షేమ శాఖ, కార్మిక శాఖ, విద్యాశాఖ అధికారులు, గ్రామస్థాయి ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు, స్వచ్ఛంద కార్యకర్తలు మరియు స్కోప్ సంస్థ ఛైర్మన్ డాక్టర్ బండి సాయన్న గారి ప్రోత్సాహం కీలకంగా నిలిచింది. ఈ సందర్భంగా ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ మనోజ్ కుమార్ మాట్లాడుతూ, "ఈ అవార్డు మా బాధ్యతను మరింత పెంచింది. రాబోయే రోజుల్లో జనగామ జిల్లాను బాల్య వివాహ రహిత మరియు బాల కార్మిక రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు మరింత అంకితభావంతో పనిచేస్తాం. 'ప్రతి చిన్నారి నవ్వు వెనుక మన బాధ్యత ఉండాలి' అనే సంకల్పంతో ముందుకు సాగుతాం" అని తెలిపారు.

## కాంగ్రెస్ యువ నేత దూడం వెంకట రమణకు అరుదైన గౌరవం

- **తెలంగాణ హండ్లూమ్స్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గా నియామకం**
- **ఉత్తర్వులు విడుదల చేసిన రాష్ట్ర సీఎస్ రామకృష్ణరావు**



హైదరాబాద్ మే 06,(విజన్ ఆంధ్ర): తెలంగాణ కాంగ్రెస్ యువ నేత, టీపీసీసీ అధికార ప్రతినిధి దూడం వెంకట రమణకు అరుదైన గౌరవం లభించింది. సుదీర్ఘ కాలం పార్టీలో వివిధ విభాగాల్లో సేవలు అందించిన ఆయనకు... తెలంగాణ రాష్ట్ర హండ్లూమ్స్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గా బుధవారం నియామకం అయ్యారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణరావు ఉత్తర్వులు విడుదల చేశారు. కాంగ్రెస్ పార్టీ కార్యకలాపాల్లో ఆయన చురుకుగా పాల్గొంటూ, ప్రజా సమస్యలపై స్పందించినందుకు ఈ గుర్తింపు లభించిందని కాంగ్రెస్ శ్రేణులు అభిప్రాయం వ్యక్తం చేశాయి. అయితే, ఈ సందర్భంగా దూడం వెంకట రమణ మాట్లాడుతూ... ఇంతటి గొప్ప అవకాశం కల్పించిన కాంగ్రెస్ పార్టీ అధిష్టానం, సీఎం రేవంత్ రెడ్డి, పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ తదితర పార్టీ పెద్దలకు ఆయన ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రజా ఆరోగ్య వైద్య ఆరోగ్యశాఖి బాధ్యత



హన్మకొండ జిల్లా ప్రతినిధి మే 06 ( విజన్ ఆంధ్ర ) : జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు గారి ఆదేశాలతో జిల్లా డిప్యూటీ మాస్ మీడియా అధికారి ఈదురు అనిల్ కుమార్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భానోజీపేట పరిధిలోని ఆయుష్మాన్ ఆరోగ్యం మందిర్ ముత్తోజిపేట లో నిర్వహిస్తున్న వ్యాధి నిరోధక టీకాలు కార్యక్రమమును పర్యవేక్షించి అవగాహన కల్పించినారు. ఇమినైజేషన్ వ్యాక్సిన్లు తీసుకోవడం వలన క్షయ, పోలియో,కామెర్లు, కంఠ సర్పి, కోరింత దగ్గు, ధనుర్వాతము మెదడువాపు,న్యుమోనియా ,మీజిల్స్,రూబెల్లా ,జ్వరము, శ్వాసకోశ సంబంధిత వ్యాధులు, తీవ్ర నీళ్ల విరోచనాలు, కడుపునొప్పి, అందత్వ నివారణ మొదలగు వ్యాధులు రాకుండా ఉంటాయని వివరించడం జరుగుతుంది .అప్పుడే పుట్టిన బిడ్డ నుండి 16 సంవత్సరాల వయసు వచ్చువరకు, వయసుకు తగ్గట్టుగా వ్యాధి నిరోధక టీకాలు ఇప్పించి బిడ్డలకు ఎలాంటి వ్యాధులకు గురి కాకుండా చేయాలని కోరినారు. ప్రజలు కూడా ఈ వ్యాధి నిరోధక టీకాల పై అవగాహన కలిగి తమ బిడ్డల ఆరోగ్యం కొరకు వైద్య ఆరోగ్యశాఖ అందించే వ్యాధి నిరోధక టీకాల పట్టిక రూపంలో ఉన్న ప్రతి వ్యాక్సిన్ తమ పిల్లలకు ఇప్పించాలని తెలిపినారు . ఐదు సంవత్సరాల లోపు పిల్లలలో ఎండాకాలంలో సాధారణంగా వచ్చే వ్యాధులు తీవ్రమైన నీళ్ల విరేచనాలు, బంక విరోచనాలు, రక్త విరోచనాలు , వామిటింగ్స్ జ్వరము వ్యాప్తి చెందుతాయి వీటిని అరికట్టాలంటే వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత పాటించాలని, కలుషితం కాని ఆహారము, నీరు తీసుకోవాలని తెలిపినారు. ఎవరికైనా పై వ్యాధి లక్షణాలు ఉన్నట్లయితే వెంటనే వైద్య ఆరోగ్యశాఖ సిబ్బందినీ సంప్రదించి వారి సలహా ప్రకారం తగిన పరీక్షలు, చికిత్సలు చేయించుకోవాలని కోరినారు. హెల్త్ ఎడ్యుకేటర్ వసంత మాట్లాడుతూ ఎండల తీవ్రత వలన వడదెబ్బ తగిలే అవకాశం ఎక్కువగా ఉంటుంది. వడదెబ్బ బాధపడే వారు వెంటనే ఇంటి వద్ద అందుబాటులో ఉన్న ఓఆర్ఎస్ ద్రావణం, కొబ్బరి నీళ్లు, మజ్జిగ, నిమ్మరసం ద్రావణాలు తీసుకోవాలని కోరినారు. ప్రజలు ఎవరు కూడా ఎండాకాలం లో ప్రయాణం చేయరాదు ఉదయము 10 గంటల లోపు సాయంత్రం ఐదు గంటల తర్వాత మాత్రమే బయటికి వెళ్లాలని కోరినారు. అత్యవసరమైన పని ఉన్నవారు తలకు రుమాలు, టోపీ, గొడుగులు ధరించాలని తెలిపినారు.స్త్రీలకు ప్రతి మంగళవారం ఆరోగ్య మహిళ క్లినిక్ లో నిర్వహిస్తున్నారు కాబట్టి ప్రతి స్త్రీ తన ఆరోగ్య స్థితి పైన అవగాహన కలిగి ఉండాలంటే ఆరోగ్యం మహిళ క్లినిక్ లో ఉచితంగా పరీక్షలు చికిత్సలు తగు పౌష్టిక ఆహారము తీసుకొని రక్తహీనత లేకుండా వ్యాధులు రాకుండా ఉండాలని కోరినారు. సంక్రమిత వ్యాధులకు అసంక్రమిత వ్యాధులకు ప్రత్యేకంగా పరీక్షలు చికిత్సలు చేయించుకోవాలని కోరినారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య కార్యకర్తలు పద్మ, రజిత ఆశ కార్యకర్త ఈశ్వరి మొదలగువారు పాల్గొన్నారు.

## దేశంలో మన రాష్ట్రానికి మంచి పేరు ప్రఖ్యాతలు తేవాలి

**- వంటేరు ప్రతాప్ రెడ్డి....**



సిద్దిపేట అర్బన్ మే 6 (విజన్ ఆంధ్ర) : సిద్దిపేట జిల్లా గజ్వేల్ నియోజకవర్గం, కొండపాక మండల పరిధిలోని సిరసనగాండ్ల గ్రామానికి చెందిన మహమ్మద్ అజీమ్ కూతురు మహమ్మద్ సుహానా పదవ తరగతిలో అత్యధిక మార్కులు సాధించి మండలంలో ఉత్తమ విద్యార్థిగా నిలిచిన మహమ్మద్ సుహానాను బుధవారం, బీ ఆర్ ఎస్ పార్టీ గజ్వేల్ నియోజకవర్గం ఇంచార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డి, మరియు కొండపాక మండల బీ ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు నూనె కుమార్ యాదవ్ లు ఆమెను అభినందిస్తూ శాల్వతో సత్కరించి ప్రశంసలు కురిపించారు. ఈ సందర్భంగా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ భవిష్యత్తులో ఉన్నతమైన చదువులు చదివి దేశంలో మన రాష్ట్రానికి మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని ఆకాంక్షించారు. భవిష్యత్తులో సుహానాకు మేమంతా అండగా ఉంటామని తెలిపారు. వారి వెంట బీ ఆర్ ఎస్ పార్టీ నాయకులు రాముల భాను, ఆర్ఎంపీ డాక్టర్ రహీముద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

EDITED,PRINTED, PUBLISHED AND OWNED BY J.NARENDER PRINTED AT SREE DATTA SAI GRAPHICS,# H.NO.1-1-651/8. GANDHINAGAR.HYDERABAD-500020.TELANGANA STATE,PUBLISHED AT J.N.PUBLICATIONS,H.NO.2-1-340/A/4,G.H.M.C NO 12, NEAR FEVER HOSPITAL, BESIDE SBI ATM CENTRE, O.U.ROAD, NALLAKUNTTA MAIN ROAD, HYDERABAD-500044, TELANGANA STATE. RNI.NO.70731/1999 EDITOR : J.NARENDER, CELL:9440897445, Mail visionandhra1999@gmail.com.